REGISTERED No. 1118.

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 21-2-40 బుధవారము MADRAS, WEDNESDAY FEBRUARY 21, 1940 { No. 283

314567

1939 లో
రు. 8,68,000
భీమా వ్యాపారమును చేసి
హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సుకంపెనీ,లిమిటెడ్.
మచిలీపట్టణము.
వారు మరొక అడుగు ముందంజ పైచిరి!!

నాజూకైన 4-వ వారము
దుర్గాకళామందిరము,
17 2-40 శనివారముల్
మొదలు
కుబేరాపిక్చర్సువారిబ్రహ్మాండమైన ఫిల్ము
మైరావణి
MAHI RAVANA
(తెలుగు టాకీ)
నటీనటులు: గగ్గయ్య, రామిరెడ్డి, ఆర్. సుబ్రహ్మణ్యం, టి. రామకృష్ణశాస్త్రి, కాంచనమాల, సుబ్రహ్మణ్యకుమారి, సై. రాజు, జయగౌరి, వగైరా.

WANTED

Wanted Representative on Rs. 100/- P. M. Plus T. A. Etc. to push our business in prominent business centre.
Post Box 2392, Calcutta.

కావలెను.

పట్టు, నూలు, ఉన్నిగుడ్డలకు ఏజంట్లు కావలెను. సరసమైన ధరలు జీతము 100/- ప్రయాణపు బత్తాలేగు. వివరములకు శాంపిల్సుకు.
GIRSON KNITTING WORKS,
Dept. 82, LUDHIANA.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్.
సీజన్ డిపాజిటులు
రు. 10,000 అంతకుమించినవి
ప్రస్తుతము సం॥ నకు 2¾%
వడ్డీ వంతున 3, 4 నెలలకు
సం॥ నకు 3% వడ్డీ వంతున
5, 6 నెలలకు తీసుకొన
బడుచున్నవి.

చెవుడు

అద్భుతమైన క్రొత్త శాస్త్రపరిశోధన
చెవులో చీముకారుట, పోటు, మంట, గ్వని, దురద, పురుపిటికాయలు, చెవులో గుంయి మను ధ్వనివినబడుట, చెవిలోనిధ్వనిపోరలు సక్రమముగా లేక మాట పరిగావినబడకుండుట జ్వరమువలనగాని, క్వినైను సరిగా వాడకపోవుటచేత గాని, కలిగిన కొంచెముగాని లేనిపూర్తిగాని చెవుడు మున్నగునవి మా బధిర్యహరణి నూనెవలన పూర్తిగ నివారణ కాగలవు. ఈ అమోఘమైన చికిత్సవలన వందలకొలది ప్రజలకు చెవుడు పూర్తిగ నెమ్మళించి, శబ్దము బాగుగ విన వచ్చుచున్నది. గుణము కన్పించనిచో, సొమ్ము వాపసు చేయబడును. ఖరీదు రు 2.
AROGYA SADAN, Durgadevi St., BOMBAY 4.

వసంతకుసుమాకరము
ఆయుర్వేదపద్ధతిలో తయారుచేయబడినది
రు 1-8-0 వి.
ఆర్థరసాయన సంయుక్తాల

అమృతాంజనం ట్రేడుమార్కు ఉల్లంఘనము

నాగపూరు అడిషనలు సెషన్సు జడ్జికోర్టులో

1939 సం॥ నెం. 102 క్రిమినలు అప్పీలుకేసు.

1940 సం॥ జనవరి 29-వ తేదిన సెషన్సు జడ్జిగారొసగిన తీర్పునుండి ఈ క్రింది భాగములు గ్రహింపబడినవి:—

అమృతాంజనము తయారుచేయు నిందితుడగు పండిత రామబహాదరుగారు, సివిలు కేసు విచారణ సమయమునందే, కొద్ది మార్పులను (అనగా ట్రేడుమార్కు పైభాగమున క్రింది భాగమున సింహపు తలను చిత్రించుటను) గావించి, మందును తయారుచేయుటను బట్టి, వారి దురుద్దేశము స్పష్టమగుచున్నది. ఫిర్యాది తయారుచేయుచున్న మందు అని పామరులను నమ్మించి, వారిని మోసపుచ్చవలయునను ఉద్దేశముతో, నిందితుడు ఫిర్యాది మందుబుడ్లను పోలియుండునట్లు తన మందుబుడ్లను కూడ తయారుచేసెను. చట్టముల వల్ల తనకు ముప్పువాటిల్లకుండునట్లు నిందితుడు అప్రాముఖ్యమగు మార్పులను గావించెనుగాని అమృతాంజనమునకు యున్న పేరు వ్యాప్తివల్ల లాభము పొందుటకు అనుకూలమగు విధమున పోలిక యుండునట్లు తనజాగ్రత వహించెను.

ఈ విషయములవల్ల నిందితుని దురుద్దేశము స్పష్టమగుచున్నది. ఇండియను పీనలుకోడు 482 సెక్షను క్రింద పీరికి విధింపబడిన శిక్ష యుక్తమైనదే. అంతేకాక అమృతాంజనము లేబిలుగల బుడ్లు నిందితునివద్ద నుండెననియు, అవి విక్రయమునకై యుంచబడెననియు సాక్ష్యము వల్ల తేలుటచే ఐ. పి. సి. 186 సెక్షను క్రింద నిందితుని నేరము రుజువైనది. ఈ రెండు సెక్షనుల క్రింద విధింపబడిన శిక్ష యుక్తమైనదని నిర్ణయించుచు ఈ శిక్షలను ఖాయపెనర్చుచున్నాను.

క్రింది కోర్టువారు విధించిన జరిమాన కఠినముగ నున్నదని అప్పీలుకు ఒక కారణముగ సూచింపబడెను. ఒక్కొక్క నేరమునకు 250 రూప్యముల చొప్పున నిందితునకు జరిమాన విధింపబడెను. ఎంతోకాలము నిందితుడు ఫిర్యాది ట్రేడుమార్కుతో తన సరకును విక్రయించుచు ఫిర్యాదికి ఎంతో నష్టము కలుగజేసిన కారణమువల్లను, ట్రేడ్ మార్కు నందు స్వల్పమగు మార్పులు గావించి చట్టము బారినుండి తప్పించుకొనుటకై ప్రయత్నించినందువల్లను, తన వ్యాపారస్థలమును నాగపూరుకు మార్చి ఆ కోర్టులో మరల పిటిషను పెట్టుకొనవలసిన శ్రమను ఫిర్యాదికి కలుగచేసినందువల్లను, ఈ విధింపబడిన జరిమాన కఠినమైనది కాదని నేను అభిప్రాయపడుచున్నాను. పై పెద్ద విచారణ జరిపిన మాజిస్ట్రేటుగారు నిందితుని విషయమై కొంత దయచూపెదరని తలచుచున్నను. కావున ఈ జరిమాన మొత్తమును తగ్గించుటకు ఎట్టి కారణము కనుబడుట లేదు.

అప్పీలు త్రోసివేయబడినది. ఐ. పి. సి. 482, 486 సెక్షనుల క్రింద నిందితునకు విధింపబడిన శిక్ష జరిమానాలు ఖాయపరుపబడినవి.
29-1-40. జడ్జి.

మా ఇంటిలో అందరు ఎల్లప్పుడు ఘనమైన సబ్బు హామామునే ఉపయోగించెదము

బుద్ధివంతులైన స్త్రీలకు తెలిసినవిషయమే
మీకుటుంబమునందందరు హామామునే ఉపయోగించుడు. ప్రతియొకరు ఇష్టపడు టాయిలెట్ సబ్బు. ఒక్కొక్క సబ్బుబిళ్ల సరిగా ¾ పౌండు తూనము. అంటే అందరికి మితవ్యయమైనది. దీని స్నానముతో ఆరోగ్యము, సంతోషము కలుగును. హామాము ఖండితముగా స్వదేశీ సబ్బు. ప్రతి ఇంటియందును ఉపయోగించవలెను.

మీ స్నానమునకు యోగ్యమైన సబ్బు
దీనియందు పశుక్రొవ్వు లేదు.
టాంకో సేల్సు డిపార్టుమెంటు.
19 ఏ వానియర్ వీధి, మద్రాసు.
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెని లిమిటెడ్ వారిచే తయారుచేయబడినది.
తాతాపురం అండ్ బొంబాయి.

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెని, లిమిటెడ్,
బాంబేహౌస్ - బాంబే
దయచేసి మీ మాదిరిసబ్బులను నాకు ఉచితముగా పంపుడు. తపాలాఖర్చుకుగాను ఒక అణాబిళ్లను పంపియున్నాను.
పేరు.....
విలాసము.....
No. (A. P. 34.)
తాతావారి ఉత్పత్తి



చెన్నపట్టణమునందు స్థాపింపబడిన మ్యూచుయల్ సంస్థలలో మొదటిదగు
ఇండియన్ మ్యూచుయల్ లైఫ్ అసోసియేషన్
లిమిటెడ్, మద్రాస్.
జీవిత భీమావిషయములో అన్నివిధముల అభివృద్ధిపొందుచున్నది. నూతన వ్యాపారం క్రమాభివృద్ధిని పొందుచున్నది. ఏజంట్లు, సరసమైన షరతులమీద పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలలో కావలయును.
వివరములకు:— వై. యస్. రామశర్మ,
బ్రాంచి ఆఫీసు, ఇండియన్ మ్యూచుయల్ లైఫ్ అసోసియేషన్ లిమిటెడ్,
గాంధీనగర్, బెజవాడ.

జీవిత భీమాకు
సాటిలేదు

కుటుంబము, ఆశ్రితులు గలవారందరు వారి పోషణకు తమ శక్త్యానుసారము జీవితభీమా ఏర్పాటుచేసి, ఉత్తమమైన ఈ రక్షణ సౌకర్యమును చేకూర్చవలెను. మానవులకు తెలిసినంతలో దీనికి సాటిలేదు.

అందుబాటులో నుండు రేట్లతోను, సరసమైన షరతులతోను, వివిధరకముల అవసరములకు అనుకూలించునట్టియు, వివిధ తరగతులవారికి తగినట్టియు పాలసీలను 'నేషనల్' ఏర్పాటుచేయును పాలసీదారుడుగా చేరినను, ప్రతినిధిగా పనిచేసినను చాల లాభించును.

పూర్తి వివరములకు ఈ దినపత్రికకు వ్రాయుడు:—
నేషనల్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్.,
(హెడ్ ఆఫీసు: కలకత్తా : : స్థాపితము 1906)
నేషనల్ ఇన్సురెన్సు బిల్డింగు,
362, చైనా బజారు రోడ్డు, మద్రాసు.

సబ్ ఆఫీసు: 171, న్యూ స్ట్రీటు, మధుర.
సబ్ ఆఫీసు: దేవాంగ బ్యాంకు బిల్డింగు, కంపగొడ రోడ్, బెంగుళూరు సిటీ.

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన గ్లేజుకాగితములమీద ముచ్చటగా ముద్రింపబడియున్నది. 550పుటల గ్రంథము. బద్దరుగుడ్డబైండు గీతాధ్యయనము చేయు వారికి మహోపకరమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
వలయువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

టెండరులు.

1940-41-వ సంవత్సరమునకు స్టేషనరీ, ప్రింటింగుకు సీల్డు టెండర్లు అచ్చు ఫారములలో ఒంగోలుమునిసిపాలిటీ కమీషనరుచే 20-3-1940 తేది సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. కోరినవారికి అచ్చుఫారములు పంపబడును.

ఒంగోలు. 20-2-1940 } (సం) జె. సాంబయ్య చౌదరి, కమీషనరు, ఒంగోలు మునిసిపాలిటీ.

గులాబీపూవుల
కోల్డు క్రీం

అందమునకు, లావణ్యమునకు ముఖ్యసాధనము
ట్యూబులలో గూడ దొరకును.
BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజంట్లు:
ఎన్. జేశాయి గౌండర్ & కంపెనీ,
41, బంటకుస్ట్రీటు, మద్రాసు.

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి శూలు, సవాయి గలవి. 1-2 మాత్రలు [illegible] కొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వాటికి అద్భుతముగా ఖండించును.
300 మాత్రల సీసా రు 1-8-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము.
(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేవి - [illegible]

విజయసిందూరము
స్త్రీలహిస్టీరియావ్యాధిని, తెల్లబట్టనడుము నొప్పి, ఋతుసంబంధవ్యాధులనుతప్పక పోగొట్టునుమంచిబలముకలుగజేయును
శ్రీకృష్ణఆయుర్వేదఫార్మసీ,ఏలూరు

గొప్ప సంచలనము పుట్టించెడి ప్రారంభదినమును నిరీక్షించుడు
పారిస్ స్టాట్ పార్కు
(అద్భుత వినోదములతో కూడిన పార్కు)
భారతదేశమున తొలిసారి ప్రదర్శింపబడు
మిక్కిలి చిన్నదైన (మినియేచర్) రైల్వే
ఉత్సాహమును కలిగించునట్టియు, పులకరింపజేయునట్టియు, హాస్యరసముతో కూడినట్టియు దృశ్యములు

ఆంధ్రదేశవార్తలు

చింతలపూడి

వైశ్యబాలవితంతూద్వాహము

చింతలపూడి, ఫిబ్రవరి 17:—

చింతలపూడికి ఒక మైలుదూరములో వున్న భోలవారిగూడెం గ్రామమునందు 17-2-40 వ తేదీ రాత్రి చింతలపూడి గ్రామ కాపురస్తులు కుండా నర్సయ్యగారి కుమారుడు వెంకటరామయ్యకును, కొవ్వలిగ్రామ కాపురస్తులు అత్యం నుంగయ్యగారి కూతురు గంగారత్నంను యిచ్చి భోలవారిగూడెం గ్రామములో బాలవితంతూద్వాహము జరుపుదుగా జరిగెను. చింతలపూడి వైశ్యబృందమువారు తత్సమయమునకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిరి. (స్వ వి)

శ్రేష్ఠమైన ఈ కాల్ కెమికో వస్తువులను వాడి చూడుడు

మార్గో సోపు

పరిమళము మందు ప్రభావము

ముఖము, శరీరమును పరిశుభ్రపరచుటకు ఎక్కువ శ్రేష్ఠమైనది. విషమవారకమైన దీని నురుగు శరీరము పై భాగమునే కాకుండా శరీరములోని సూక్ష్మ రంధ్రములను గూడ పరిశుభ్రపరచును. ఈ సూక్ష్మ రంధ్రములలోనే వణ్ణురికి చేరుచుండును. ఆ మురికిని తొలగింపనిచో మొటిమలు, కురుపులు మున్నగునవి ఏర్పడి అందవికారమగును.

"నీం టూత్ పేస్టు" దంతములను పరిశుభ్రముగాను, గట్టిగాను నుంచును. చిగుళ్ల ఆరోగ్యమును కాపాడును. చిగుళ్ల నెంటవచ్చుచుండు నెత్తురు రాకుండునటుల ఈ పేస్టు తోడ్పడును. 30 దినములు దీనిని వాడి, దీనివలన కలుగు ఫలితమును గమనింపుడు. రెమ్మలను చేర్చి తయారుచేసిన పేస్టు "నీం టూత్ పేస్టు" ఒక్కటే.

లా ఐ. జు లో మార్గోసాను చేర్చినందున దీని గుణమునకు ఆటంక మేమియు కలుగదు. ఇందులో చేర్చబడిన ప్రత్యేక వస్తువులు నిరపాయకరమైనవి. స్వచ్ఛమైనవి. వెంద్రుకలకు చెందిన బాధల నన్నిటిని తొలగించును. నేడే ఒక సీసాను కొనుడు.

కలకత్తా కెమికల్

తిరుపతి

పండిత మాళవ్యాగారికి సన్మానమిచ్చుటకు తీర్మానము

తిరుపతి, ఫిబ్రవరి 17:—

తిరుపతిలో మార్చినెల 21 తేదీ మొదలు 24 వరకు జరుగనున్న అఖిలభారత దళమప్రాచ్య మహాసభకు అధ్యక్షులుగా యెన్నకొనబడినట్టి శ్రీ పండిత మదనమోహన మాళవ్యాగారికిన్నీ, సదరు సభలకు రానున్న తదితర ప్రముఖులకు శ్రీ ఎస్. సి. కెల్కార్ గారు, శ్రీనివాస్, విశ్వవిద్యాలయ వైస్‌చేన్సెలర్ శ్రీ సర్ యస్. రాధాకృష్ణన్ గారు, డెక్కా యూనివర్సిటీ వైస్‌చేన్సెలర్ శ్రీ ముజమ్‌దార్ గార్లకు సన్మాన పత్రములను తిరుపతి మునిసిపల్ ఆఫీసులో సమర్పించవలసినదిగా నేటిదినం సాయంకాలం వైస్ చేర్మన్ శ్రీ యం. శ్రీనివాసాచార్లు అధ్యక్షతక్రింద జరిగిన తిరుపతి పురపాలక సంఘమున తీర్మానింపబడినది. ఖర్చులకుగాను రు. 25-0-0 లున్నూ సాంక్షన్ చేయబడినది. (స్వ. వి.)

ధర్మవరము

తాలూకా విద్యా సలహాసంఘ సమావేశము

ధర్మవరం, ఫిబ్రవరి 18:—

1940 సంవత్సరము ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలకు వలసిన గ్రాంట్లనుగూర్చి త్వరలో నర్పించి పంపవలెనని డైరెక్టరునుండి వచ్చిన యంశమునుగూర్చి ఆలోచించుటకై నిన్నటి దినము శ్రీ. కె. సి. శేషనుగారి (బి. ఏ. ఎల్. టి. హైస్కూల్) యధ్యక్షతక్రిందపై సంఘ సమావేశము జరిగినది. డిప్యూటి ఇన్స్పెక్టరు తహసీల్దారు శ్రీ. పి. వెంకటేశులు గారలు హాజరైయుండిరి. ఇందు విద్యాశాఖాధికారులు పాధ్యాయుల కిచ్చు గ్రాంటులలో నుంచిన కోతలు ఎక్కువగానున్నవని చర్చింపబడి మొత్తముపై నధికారులుంచిన కోతలలో 10/ వంతులు తగ్గించునట్లును, హరిజన పాఠశాలాపాధ్యాయుల కిచ్చు గ్రాంటులోని కోతలలో నింకను హెచ్చు భాగము తీసి వేయునట్లును తీర్మానింపబడెను. (స్వ. వి)

నర్సాపురం

స్వదేశీ వస్తుప్రదర్శనం ప్రారంభోత్సవము

నర్సాపురం, ఫిబ్రవరి 18:—

నిన్న ఉదయం 10 గంటలకు అఖిలభారత ఖాదీ స్వదేశీవస్తుప్రదర్శన ప్రారంభోత్సవము జరుపుటకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యిక్కడకు విచ్చేసిరి.

సాయంకాలము 5-30 గంటలకు శ్రీ గోపాలరెడ్డిగారిని ఊరేగించుచూ, స్వదేశీవస్తుప్రదర్శనం వద్దకు తీసుకువెళ్లిరి. అక్కడ గొప్ప బహిరంగ సభ ఏర్పాటుచేయబడెను. ఆ సభకు శ్రీ గోపాలరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. శ్రీ చెరుకువాడ వెంకటనరసింహంపంతులుగారు జాతీయ త్రివర్ణ పతాక ప్రతిష్ఠాపన చేసిరి. శ్రీ పంతులుగారు త్రివర్ణపతాకమును గురించియూ, ప్రస్తుత రాజకీయములను గురించియు సుమారు ఒక గంట ఉపన్యసించిరి.

అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు సుమారు ½ గంటసేపు ప్రదర్శనములయొక్క ముఖ్యాశయములను గురించియు, స్వదేశీవస్తుప్రోత్సాహమును గురించియూ ఉపన్యసించి, సుమారు 7 గంటలకు ప్రదర్శనమును తెరచిరి. (స్వ. వి.)

తెనాలి

రైతు రక్షణ యాత్ర

తెనాలి, ఫిబ్రవరి 17:—

ప్రస్తుతం తెనాలి ధాన్యపు మార్కెట్టులో తూకములవిషయంలో జరిగే అన్యాయములను గురించి తెనాలి డిప్యూటీ కలెక్టరుగారికి తెలియజేసే నిమిత్తమై ఆచార్య రంగాగారి నాయకత్వమున రైతురక్షణయాత్ర సాగింపబడెను. తెనాలి తాలూకానుండి షుమారు 40 గ్రామముల నుండి రైతులువచ్చి యాత్రలో పాల్గొనారి. తాలూకా రయితు సంఘం, తాలూకా కాంగ్రెసు సంఘముల యాజమాన్యమున జాతీయ పతాకములతో రయితు రక్షణ గీతములతో షుమారు 10 వందల మంది రయితులు రావుబహదూరు జి. సుబ్బారెడ్డి, (డిప్యూటీ కలెక్టరు) గారి వద్దకు వెళ్లిరి ఘంటాపాళ్ల కోటయ్యచౌదరి, కన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరి ఆచార్యరంగా, కె. సుబ్బారావు గార్లు ప్రస్తుతము తెనాలి ధాన్యపు మార్కెట్టులో రైతులకు జరిగే అన్యాయములను గురించియూ, జాయింటుపట్టా లూనం గవలెననియు, యూనియన్ గ్రామములలోనున్న నిషేధస్థలములన్ను రద్దుచేయవలెననియు మొదలగు విషయములను కలెక్టరుగారి కెరింగించిరి. కలెక్టరుగారు ధాన్యపుతూకముల విషయములోను, తదితర విషయములలోను ఆచార్యరంగా, సర్దార్ గొల్లపూడి సీతారామ శాస్త్రిగార్ల సలహాలప్రకారం ప్రభుత్వంవారికి వ్రాసెదననియు యిందరు రైతులువచ్చి వారికున్న కష్టములు తెలియజేసినందులకు శక్తివంచనలేకుండా సహాయము గావించెదనని నుడివిరి. (స్వ వి.)

కర్నూలు

స్త్రీకి ముక్కు కోయుట

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 18:—

కర్నూలు తాలూకాకు చెందిన బర్వకల్లు గ్రామస్థుడొకడు సదరుగ్రామమునకు చెందినఒక 20 ఏండ్ల స్త్రీని దుర్వ్యాపారమునకై పిలువగా ఆమెదానికిరాకరించినందునఆమెముక్కును, పెంట్రుకలను కత్తితో కోసివేసెను. ఆమె యిప్పుడు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నది. పోలీసువారు దర్యాప్తుచేయుచున్నారు.

సారాదుకాణములపాటలు

యీ తాలూకాలోనున్న 18 సారాయి, 2 నల్లమందు, 2 గంజాయి అంగళ్లకు ఏలము జరిగెను. యిందువల్ల సారాయిదుకాణములనుండి రూ 1710-0-0 నల్లమందు దుకాణములను ండి రూ 164-0-0 గంజాయినుండి రూ 195-0-0 ప్రతి నెల ప్రభుత్వమునకు లభించు చుండెను. యీ సంవత్సరము ఏలములో 14 సారాయి దుకాణములకే రూ 1798-0-0 లును, నల్లమందుదుకాణములనుండి 168-0-0 గంజాయి అంగళ్లనుండి 192-0-0 ప్రభుత్వమునకు రాగలదు. మిగత 4 సారాయి అంగళ్లకు ఏలము యీనెల 21వ తేదీని జరుగగలదు.

బరంపురం

ఒరిస్సాలో కలుపబడని భాగముల కమిటీ

బరంపురం, ఫిబ్రవరి 16:—

కాంగ్రెసువారిచే నియమింపబడిన యీకమిటీ మిస్టరు ఎ. వి. లక్కర్‌గారి అధ్యక్షతక్రింద కోరాపుట్టి, గంజాంజిల్లాలు పర్యటనగావించి తమ అభిప్రాయములను నివేదించిరి. ఇటీవలనే యీ కమిటీవారు సంబల్‌పూర్, అంగూల్ జిల్లాలుకూడా సంచారముచేసి తగిన భోగట్టా సమగ్రముగా సంపాదించిరి. ఈ సందర్భములో తీవ్రమగు చర్చలు జరిగినట్లును, కాని కమిటీ వారింకను ఏ పర్యవసానమునకునే రానట్లును తెలియుచున్నది.

వెనుకబడియున్న జాతులు గల యీప్రాంతములగూర్చి అభివృద్ధిమార్గముల నరయుటకును, కొత్తపద్ధతుల నన్వేషించుటకును కమిటీవారు పూనుకొని యున్నారు, వారు అనుకొన్న పద్ధతులప్రకారము నడుస్తే ఆ ప్రాంతములు అభివృద్ధిచెందుటేగాక ఆర్థికముగా శక్తిమంతమై యుంటాయని వారిఅభిప్రాయము. మార్చి మొదటివారములో పై కమిటీవారు తిరిగి సమావేశమై బాగుగచర్చించి ఒకనిశ్చితాభిప్రాయమునకు వత్తురని రూఢిగా తెలియుచున్నది. (స్వ. వి)

అనంతపురము

దయాల్ బాగ్ స్వదేశీ వస్తుప్రదర్శనము

అనంతపురము, ఫిబ్రవరి 18:—

శ్రీ రాధాస్వామి దయాల్ మహారాజువారి చేఆగ్రాలో స్థాపించబడియుండు మాడల్ ఇండస్ట్రీస్‌లో తయారయినవివిధములగుస్వదేశీవస్తువులప్రదర్శనము నిన్న సాయంకాలము అనంతపురం టవున్ బ్యాంకుహాలులో జిల్లాకలెక్టరు డబ్ల్యు. ఆర్. యస్ సత్యనాథన్ ఐ. సి. యస్. గారు ప్రారంభించిరి.

రిటయార్డుజిల్లా విద్యాధికారి రావ్‌బహదూర్ శ్రీ యం. లక్ష్మీనారాయణరావుగారు అధ్యక్షతవహించి స్వదేశీ చేతిపనుల ఉద్యమము మతాభిమానముతో కలిపి పనిచేయుచుండుటవలన పరిశ్రమ కొంతకాలమునకే మిక్కిలిఅభివృద్ధిగాంచగలదనియు వారివస్తువులనందరు ఆదరించవలెననియు కోరిరి.

నరిసినే కుంటలో హత్య

ఇచ్చటికి నాల్గయిదు మైళ్లలోనున్న నరిసినే కుంట అనుగ్రామములో చితంబరప్ప అనునతడు 16 వ తేదిన రాత్రుతీసుకొనివచ్చుటకై సుట్టకు పోవుచుండగా కె. సుబ్బన్న, నాగమ్మ, మొదలగువారు అతనిని రాళ్లతోకొట్టి చంపినట్లు తెలియుటవల్ల పోలీసు ఇన్‌స్పెక్టరుగారు అచటికివెళ్లి వారిని అరెస్టుచేసికొనివచ్చి నిన్నటి దినం జిల్లాజైలులో నుంచిరి. చితంబరప్పకును సుబ్బన్నకును శత్రుత్వ ముండినట్లు తెలియుచున్నది.

బుక్కచర్లలో దొమ్మి

బుక్కచర్ల గ్రామములో నల్లపరెడ్డి యనునతడు పెద్దిరెడ్డి యనునతనికి భూములు సాగునకిచ్చియుండగా దానిలో నల్లపరెడ్డికి రావలసిన భాగము నీయకనే పెద్దిరెడ్డి ఫలములు తీసికొని వెళ్ల బ్రయత్నించెననియు అందువల్ల నల్లపరెడ్డి కుటుంబమువారు అడ్డముచేసిరనియు దానిపై ఇరువురి కుటుంబములకును 15 వ తేదీనాడు సంఘర్షణ జరిగి లక్ష్మమ్మ, పెద్దిరెడ్డి, నారాయణరెడ్డి అనువారికి ఎక్కువగా గాయములు తగిలినట్లు తెలిసినది. పోలీసువారు విచారించుచున్నారు. (స్వ. వి)

శ్రీ కృష్ణా పశుచికిత్సాలయ ప్రారంభోత్సవము

మండపేట, ఫిబ్రవరి 18:—

తూ. గో. జిల్లా రామచంద్రపురం తాలూకా మండపేటలో నేటి సాయంకాలము 4 గంటలకు కాంగ్రెసునాయకులగు శ్రీ మెల్ల కొండల రాయుడుగారి అధ్యక్షతను సభజరుపబడెను. శ్రీ అభినవ సహదేవ యేజెట్ల శ్రీరాములుగారు శ్రీ కృష్ణా పశుచికిత్సాలయ ప్రారంభోత్సవము జరిపిరి. (జి. వి.)

చోడవరం

ఏజెన్సీ కాంగ్రెసువారిపై కేసు

చోడవరం, ఫిబ్రవరి 17:—

గూడెం ఏజెన్సీ కాంగ్రెసువాదులగు శ్రీ మర్రి కామయ్యగారు వగైరాలు ఫారెస్టు ఉద్యోగియులను టలాయించిరని పెట్టిన కేసు శ్రీ నర్సీపట్నం సబుకలక్టరువారిచే చోడవరమునందు 12 తేదీని 13 తేదిని మేడివాడ క్యాంపునందు విచారణ జరిగెను. డిఫెన్సు సాక్ష్యము పూర్తిచేయబడి కేసు 14-3-40 మేడివాడకు వాయిదా చేయబడినది. శ్రీ రెబ్బాప్రగడ మంతేశ్వరశర్మగారు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరగుచున్నారు.

క॥ శే॥ భూపతిదేవు శర్మగారి స్మారకోత్సవము.

మాడుగుల, ఫిబ్రవరి 17:—

జీవితమంతయు దేశసేవకై అర్పించిన త్యాగధనులగు శ్రీ॥ శే॥ వడ్డాది బలరామ భూపతిదేవు వర్మ (జదన్నాథ భూపతిదేవుగారి కనిష్ఠసోదరులు) గారి మృతతిథియగు ఈ నెల 16 దిన శ్రీవారి బంధుమిత్రులును గ్రామస్థులు రైతులు, శ్రీవారిపటమును ఊరేగింపుజరిపి వారిఉత్కృష్ట జీవితమునుగూర్చి పుట్టా అనురయ్యశ్రేష్ఠి, వడ్డాది గోపాలభూపతిదేవువర్మగార్లు ఉపన్యసించిరి. (స్వ. వి.)

బెజవాడ

మునిసిపాలిటీలో తగాదాలు

బెజవాడ, ఫిబ్రవరి 17:—

బెజవాడ మునిసిపల్ కౌన్సిలువారు ఈ మధ్యను మునిసిపల్ ఎడ్డులకు సప్లయిచేయు ఆహారపదార్థములు తనిఖీచేయుటకు ఒక మునిసిపల్ కౌన్సిలరును అప్పాయింటుచేయుచు, కంట్రాక్టరుకి డబ్బు యివ్వకముందు ఆ కౌన్సిలరుచే వారి బిల్లులమీద కొంటరు సంతకము చేయవలెనని తీర్మానించిరి. దానిమీద కమీషనరుగారు తన అధికారమునకు భంగకరమని గవర్నమెంటుకు వ్రాసిరి. మరియొక తీర్మానమునందు, బెజవాడలో గల ఆహారపదార్థముల కల్తీలనుగురించి శాంపిల్సుతీయుటకున్ను, తనిఖీలు చేయుటకున్ను అందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారి వారి వార్డులందు అధికారమిచ్చుచూ వుత్తర్వులుచేసిరి. దానిమీద ఆహారపదార్థముల సంఘమువారు ఒక్క శానిటరీ యిన్‌స్పెక్టరుగారికే ఈ అధికారమివ్వవలసినదిగా కోరిరి. అందుమీద బెజవాడ హెల్తుఆఫీసరుగారు యీ తీర్మానమువల్ల ప్రజలకుకలుగులాభం లేదని వ్రాసిరి. అందుమీదట కమీషనర్‌గారు ఈతీర్మానం అధికారులపాక్షికులకు భంగకర మని గవర్నమెంటుకు వ్రాసిరి. అందుమీద గవర్నమెంటువారు ఈతీర్మానములు ఎందుకు రద్దుచేయరాదో తెలుపవలసినదిగా వుత్తర్వులు యిచ్చిరని తెలియుచున్నది.

క్రొత్త సినిమాహాలు

బెజవాడలో ఇరువరకు మూకు పర్మెంటు సినిమాహాలులు గలవు. ఇక నాల్గవది, మాడపాటి వెంకటేశ్వరరావుగారిసత్రము వున్న బజారులో శ్రీ సరస్వతిపిక్చర్సు పాలెస్‌వారు హోలుకట్టుచున్నారు. దానికి మునిసిపల్‌వారు లైసెన్సు ఇచ్చినారు. డా॥ జంధ్యాల దక్షిణామూర్తి గారిచే దానికి శంకుస్థాపన చేయబడెను. (స్వ. వి.)

పంచాయతీబోర్డు ఎన్నికల ఫలితములు

ఇటీవల జరిగిన పంచాయతీబోర్డు ఎన్నికల ఫలితములు క్రిందివ ప్రకటింపబడినవి:—

కోడితాడిపర్రు పంచాయతీబోర్డు

తెనాలి తాలూకా కోడితాడిపర్రు అగ్రహారం పంచాయతీబోర్డు అధ్యక్షులుగా శ్రీ యెలమంచిపటంబరావు శ్రీ కోగంటి అంజయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడిరి.

కోలవెన్ను పంచాయతీబోర్డు

ఈ దిగువవారు పైబోర్డు సభ్యులుగ ఎన్నుకోబడిరి.

1. చోడవరపు మధుసూదనరావు బి. ఎ. బి. ఎల్. (పూర్వ ప్రసిడెంటు), 2. కొకుమాను పరంధామయ్యగారు, 3. మిక్కిలినేని పరంధామయ్యగారు, 4. తుమ్మల సీతారామకృష్ణయ్యగారు, 5. పర్వతనేని వెంకట బసవరావుగారు, 6. కంచర్ల చంద్రశేఖరరావుగారు, 7. పండలనేని కోటయ్యగారు, 8. తుమ్మల పుల్లయ్యగారు, 9. పెరవలి పరశురామయ్యగారు, 10. తోకల యోసేపుగారు, 11. మంగళగిరి చలమయిదాసుగారు, 12. మహ్మదు ఖాసీమ్ సాహెబుగారు, 13. కోటెలమూడి మాధవరావుగారు.

వణుదుర్రుబోర్డు

కైకలూరు, ఫిబ్రవరి 18:—

కైకలూరు తాలూకా వణుదుర్రుగ్రామపంచాయతీ బోర్డునకు 16-2-40 తేదీని జరిగినపోటీలో యీదిగువ పేర్కొనబడినవారుసభ్యులుగాయెన్నుకొనబడిరి.

1. వాడవల్లి లక్ష్మణరావుపంతులుగారు, 2. గొర్తి రామబ్రహ్మంగారు, 3. చిత్తజల్లు సుబ్బారావుగారు (తండ్రి వీరన్న) 4. చిత్తజల్లు లక్ష్మయ్యగారు, 5. చిత్తజల్లు కృష్ణమూర్తిగారు, 6. పోలగాని మహాలక్ష్మడుగారు, 7. బోయిన రాయలు గారు, 8. చిన్నం రామస్వామిగారు, (తండ్రి బ్రహ్మయ్య) 9. దాకరపు వీరాయగారు (తండ్రి పురుషోత్తం)

గన్నవరంబోర్డు

కైకలూరు తాలూకా గన్నవరం, పంచాయతీ బోర్డు ఎలక్షన్ జరుపబడి యీ దిగువ మెంబర్లను నామినేషన్‌మీద ఎన్నుకోబడుటమైనది.

1. సుబిలి దశరథరామయ్య, 2. పులి తిరుపతి రాయుడు, 3. గుడివాడ వెంకన్న, 4. ద్వాదశి వెంకట సుబ్బయ్య, 5. పెడవలి దానయ్య, 6. కూనపరెడ్డి రామయ్య, 7. వెంకటా పురపు వీరభద్రుడు, 8. కంచర్ల హరిచంద్రుడు.

కాంగ్రెసు సభ్యులను అధికముగ చేర్చినందుకు బహుమతులు

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము పొందుట

తెనాలి, ఫిబ్రవరి 17:—

ఆంధ్రరాష్ట్రములో హెచ్చుమంది ప్రాథమిక కాంగ్రెసు సభ్యులను తీర్చిన తెనాలిపట్టణ వాస్తవ్యులు శ్రీ కంచెర్ల మంగపతిరావుగారికి 1 లోలింగు బెండిగెన్నె శ్రీ పసుమర్తి వీరభద్రస్వామివారి స్వర్గీయ ధర్మపత్ని వెంకటరత్నమ్మ జ్ఞాపకార్థముగా నొసంగబడినది. ఆంధ్రరాష్ట్రములో హెచ్చుమంది ప్రాథమిక కాంగ్రెసు సభ్యులను జేర్చిన గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘమునకు శ్రీమతి చుండూరు రత్నమ్మ (జమీందారిణి) గారిచే ఒక ప్రత్యేక బెండి షీల్డు యివ్వబడినది. శ్రీ పసుమర్తి వీరభద్రస్వామిగారిచే నొసంగబడిన లోలింగు బెండిషీల్డు గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘమునకు లభించినది. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుని రాజీనామా

నందిగామ, ఫిబ్రవరి 18:—

నందిగామ తాలూకా నియోజకవర్గ సభ్యుడగు శ్రీయుత గరికిపాటి కృష్ణమూర్తిగారు తమ రాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యత్వమునకు రాజీనామా యిచ్చినారు. రాజీనామా అంగీకరింపబడినది. కొత్త నామినేషను దాఖలుచేయబడినది. డిక్లేరు చేయబడినది. ఈ లోగానే కృష్ణమూర్తిగారు అజ్ఞప్తిని దాఖలుచేసినారు. అజ్ఞప్తిని అంగీకరింపబడుటచే ఆ స్థానమునకు సభ్యత్వమును ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘపుటెన్నికలవాటికి ఖాళీగానే యున్నది. (స్వ. వి.)

$2\frac{3}{4}$ గజముల పామును బాలురు చంపుట

తేలప్రోలు, ఫిబ్రవరి 19:—

ఈరోజు ఉదయం, ఉదయభారతి గురుకులంలో $2\frac{3}{4}$ గజముల పొడువు 12 అం. లావుగల పెద్దపాము విద్యార్థులు పాలు త్రాగి వచ్చుచుండగా కనిపించింది. పిల్లలు దానివెంట పడేటప్పటికే కంచెలో వున్న పెద్దపుట్టలో దూరినది. దానిని పుట్టకు నిప్పంటించి కాలినతర్వాత నీళ్ళు పోసి, పుట్టత్రవ్వి దానిని బాలురే తుదముట్టించినారు. అంతపెద్దపామును చూచి అందరూ ఆశ్చర్యపడిరి. చర్మమును ఒలిపించుటకు పంపినారు. (ఓ. వి.)

రాత్రులు, పసిపిల్లలు యెందు చేత యెక్కువగా దగ్గుచే బాధ పడెదరు?

యీ రాత్రికే, దగ్గు ప్రారంభించుటతోనే ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని వాడుము. అది వాడినంతనే శ్వాసకోశములు శుభ్రపడి, కఫము తెగి, పూర్తి ధారాళముగా పీల్చుటకు వీలుకలుగును.

ఆ దగ్గు యీ రాత్రికే ఆపుము. ఛేంబర్లేన్సు దగ్గు నివారిణిని వాడిన త్వరలో గుణము కనుపించును.

మామూలు ధరలకే దొరకును.

ఛేంబర్లేన్సు దగ్గు నివారిణి.



Kolynos కొలినాస్ వాడి మీ చిరునవ్వును ప్రకాశింపజేయుడు

సినిమాలో మాదిరి చిరునవ్వు అభ్యాసము చేయు టెట్లు

తళతళ ప్రకాశించునట్టి దంతములను కనబరచు చిరునవ్వును మించిన ఆకర్షణీయమైనది, మోహపరచునది వేరే లేదు.

నవ్వునప్పుడు పరిశుభ్రమైనట్టియు, ప్రకాశించునట్టియు దంతములు మీరు కోరుదురు. అందుచే Kolynos కొలినాస్ "డ్రయిబ్రష్" పద్ధతి అవలంబింపుడు. బ్రష్‌పై అర అంగుళము పేస్టుమాత్రమే తీసుకొనుడు. బ్రష్‌ను తడుపవద్దు. అద్భుతగుణము కన్పించును. వెంటనే కొలినాస్ అనుకూలమైన రుచి బైటపడును. ఎక్కువ నురుగువచ్చును. ఈనురుగు దంతుల లోని సందులన్నిటిలోనికి వ్యాపించును. మరకలు, రంగు వెంటనే మాయమగును.

నేటినుండియే అద్భుతమైన ఈ Kolynos కొలినాస్ "డ్రయిబ్రష్" పద్ధతి ప్రారంభింపుడు. మరుసటిదిన మీ దంతముల అందము ఈ పద్ధతివలన వెల్లడియగు విధమును చూచి మీరు ఆనందించెదరు.

పోడిమికి పెద్దట్యూబు కొనుడు

కొలినాస్ Kolynos లో జంతువుల క్రొవ్వులేదు. మానవహస్తముతో స్పృశింపబడదు. (327)

KOLYNOS
the economical
DENTAL CREAM

నూతన ప్రసూతిభవన ప్రారంభోత్సవము

నాయుడుపేటలో
సి. రాజగోపాలాచారిగారు జరుపుట

(స్వకీయవిలేఖరి)

కాళహస్తి, ఫిబ్రవరి 18:— నాయుడుపేట యిలాఖా పురూరు గ్రామపురస్తులును మద్రాసు హైకోర్టు అడ్వొకేటు జడీరలు గారును అగు శ్రీ అల్లాడి కృష్ణస్వామయ్యర్ గారి అన్నగారగు అల్లాడి సీతారామయ్యగారు నాయుడుపేటలోని లోకల్ ఫండు ఆసుపత్రికి నూతన ప్రసూతి భవనమొకదానిని కట్టించియిచ్చిరి. ఆ భవనము శ్రీ సీతారామయ్యగారి సహోదరి సౌ. సీతమ్మగారి జ్ఞాపకార్థము కట్టించబడినది. పై భవనప్రారంభోత్సవమును మద్రాసు, కాంగ్రెసు మాజీ ప్రధానమంత్రి శ్రీ సి. రాజగోపాలాచార్యులవారు జరిపిరి. సభకు మద్రాసునుండి ఆంధ్ర తమిళ ప్రముఖులు చాలమంది విచ్చేసిరి. విచ్చేసినవారిలో ముఖ్యులు.

(1) సి. రాజగోపాలాచారిగారు, (2) సర్ అల్లాడి కృష్ణస్వామయ్యర్ గారు. (3) మద్రాసు హైకోర్టు జడ్జీ శ్రీ బి. సోమయ్యగారు, (4) రావు బహదూర్ డాక్టర్ యస్. రామకృష్ణగారు, (5) రావు బహదూర్ సి. రామానుజాచారియార్ 6. డాక్టర్ యస్. వెంకన్న దేవ్ 7. కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్ 8. కె. నరసింహ అయ్యర్ 9. యం. సుబ్బరాయ అయ్యర్, 14. డా॥ గణపతి అయ్యర్ (డి. యం. ఓ. నెల్లూరు) 11. కె. చంద్రశేఖరం 12. నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు వి. కోదండరామరెడ్డిగారు 13. పి. యస్. రాఘవరామశాస్త్రిగారు 14. అల్లాడి సుబ్రహ్మణ్యంగారు 15. టి. వి. విశ్వనాథ అయ్యర్ 16. డి. సి. రాఘవయ్యగారు 17. రెవరెండ్ ఎ. డబ్ల్యు. రిచ్చీగారు జమీందారైతు పతికోసంపాదకులు నెల్లూరు వెంకట్రామానాయుడుగారు హాజరయిరి. వీరుగాక యింకను చాలమంది ప్రముఖులు సభకు హాజరయిరి.

శ్రీ కృష్ణస్వామయ్యర్ గారు

భవన ప్రారంభోత్సవము ఆసుపత్రి ఆవరణములో జరుపబడెను. భవననిర్మాతలు అల్లాడి సీతారామయ్యగారి పరమున వారి సహోదరులు అల్లాడి కృష్ణస్వామయ్యర్ గారు ఆంధ్రమున మాట్లాడుచు, సమాజపు ఆవశ్యకతను తెలుపుచు, రాజగోపాలాచారిగారు యీ భవన ప్రారంభోత్సవము జరుపుటకువచ్చుటలో కొంత ప్రాముఖ్యము కలిగినదనియు, అటువంటి ప్రముఖులు ఇటువంటి కార్యములకు వచ్చుట అరుదనియు, వారికి ఉండునట్టి కార్యముల నన్నిటిని వదలి పెట్టి వారు వచ్చినందులకును, శ్రమ కోర్చి అక్కడికి వచ్చిన త్యాగయ్యగారి సోమయ్యగారు మొదలగు నారితమ వందనములను తెలిపిరి. అది యునుగాక వారి అన్నగారు ప్రస్తుము కట్టించి యిచ్చిన యీ భవనానకు బదులుగా 1000 వెయ్యిరూపాయలు మూడవము యిచ్చుచున్నామనియు ఇదివెంటనే ఆసుపత్రికును, తమకును మేలాటి సంబంధము లేకయు, ఆ భవనమును జిల్లాబోర్డువారికి అప్పగింతున్నామనియు బహిరంగముగా చెప్పిరి. రాజగోపాలాచారిగారిని భవనప్రారంభోత్సవము జరుపుటకు వేడిరి.

జిల్లాబోర్డు అధ్యక్షుడు

తదనంతరం జిల్లాబోర్డు అధ్యక్షులు, శ్రీ. వి. కోదండరామరెడ్డిగారు బోర్డుమున మాట్లాడుచు, నాయుడుపేటలో గ్రామతిరనము లేక జనులు చాల కష్టపడుచుండుటయు ఆకొరతను సీతారామయ్యగారు ఎవగుపరచి తీర్చిరనియు జిల్లాబోర్డుపరమున, భవన పరిపాలనము తాను అంగీకరించుచున్నాననియు, యిచ్చిన గూడ గాక, కృష్ణస్వామయ్యర్ గారు నాయుడుపేట వాస్తవ్యులు అయినందున వారు ఇంకొన్ని ముఖ్యమైన పనులు నాయుడుపేటకు యివలసియున్నదనియు, అటువంటి పనులయందు త్వరలో చేయులాగున వారు సెలవివ్వవలెనని కోరిరి.

శ్రీ రాజగోపాలాచారిగారు

శ్రీ రాజగోపాలాచారిగారు ఆంగ్లమున మాట్లాడుచు ఇటువంటి ధర్మకార్యములు చేయు సమయమున తనకు శ్రమయగు పని గూడ లేదనీ తనకు అవకాశము కలిగినందులకు, భవనపరిపాలనము తాను అంగీకరించుచున్నాననియు, యిచ్చిన గూడ గాక, కృష్ణస్వామయ్యర్ గారు నాయుడుపేట వాస్తవ్యులగుటచే వారు ఇంకొన్ని ముఖ్యమైన పనులు నాయుడుపేటకు యివలసియున్నదనియు, అటువంటి పనులయందు త్వరలో చేయులాగున వారు సెలవివ్వవలెనని కోరిరి. ఈ విద్యార్థులకు, ప్రదేశములలోని ఆసుపత్రులను భరించుచున్నారనియు సుమారుగా ధనవంతులని చెప్పదగినవారందరు యిటువంటిపనులు చేయుచుండరనియు అట్టి చి, యిండియాలో చాల అరుదనియు, యిటువంటిపనులు ప్రారంభించుటవల్ల, యితరులకు దారిచూపిన వారగుదురనియు, యిటువంటిపనులు చాలసులభముగాన సూక్ష్మముగా బోధపడగలవనియు చెప్పిరి. ధనవంతులనవారు పాఠశాలలు ఆసుపత్రులు, వాపి, కూప, తటాకాదులు కట్టించుట కష్టమైనపని కాదనియు, అట్లు కట్టించవలయునని అభిలాషకలగుట చాలకష్టమనియు, చెప్పి, యీ ప్రసూతిభవనమున కొన్నులకు ప్రవేశించు స్త్రీలు, శీఘ్రకాలములో సుఖప్రసవము గావించి, ఆరోగ్య వంతులు కాగలరనియు యిటువంటి భవనములు కట్టుటలో వుద్దేశమే ముఖ్యమనియు, మానవులు భగవంతుని ఆజ్ఞలను వ్యతిరేకించరాదనియు, అట్లు వ్యతిరేకించినందులకు ప్రతిఫలముగా భగవంతుడు రోగముల మూలముగా శిక్షించుచున్నాడనియు, ప్రతి మానవుడు తన స్థితి విషయమై కొద్దిపాటి జాగ్రత వహించిన యెడల ఆరోగ్యవంతుడు కాగలడనియు, అందువల్ల వైద్యులపనులో అవసరమనియు చెప్పిరి.

తమ ఉపన్యాసము ముగియగా నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు చాల చేరువులు, తెలివిగలవారనియు, యితర జిల్లాబోర్డుల అధ్యక్షులగూడ వీరివలెనే వుండవలసినదనియు, వీరు కృష్ణస్వామయ్యర్ గారివద్దనుండి కూడ కొంతనిగాళము కొనవలయుననియు ఒకటేడాక్టరుగూడ కొనవలయున్నదనియు యీ పనులన్నియు కృష్ణస్వామయ్యర్ గారు చేయవలసియున్నదనియు కోరవలయునని చెప్పి భవన ప్రారంభోత్సవము జరిపిరి.

నాయుడుపేట వాస్తవ్యులు, మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగారును వర్తకప్రముఖులును అగు శ్రీ దేవంగా వెంకటరాఘవయ్యగారు రాజగోపాలాచారిగారి ఉపన్యాసమును ఆంగ్రమునకు తెర్గుమా చేసిరి.

శ్రీ సి. సి. రాఘవయ్యగారు నాయుడుపేట పురవాసుల పరమున వందనములు తెల్పుచు అల్లాడి కృష్ణస్వామయ్యర్ గారు తమ గ్రామమునకు సంబంధించిన వాడయినందున, గ్రామ అభివృద్ధికరములగు కార్యములు వారు చేయవలసినవి చాలకలవనియు, అవసరమన్నియు, వారు చేయవలసినదిగా వారిని వేడుచున్నామనియు చెప్పి, భారతీకల గానముతో సభ విరమింపబడినది.

కాకినాడ బ్యాంకుగుమాస్తా ఖూనీ కేసు

సెమన్సు విచారణ ప్రారంభ మగుట

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 20:— నేడు కాకినాడ బ్యాంకుగుమాస్తా ఖూనీకేసులో తూర్పుగోదావరిజిల్లా సెషన్సు జడ్జీగారగు ఖాన్ బహద్దరు మామామలీసా హేబుగారు విచారణ ప్రారంభించిరి.

విచారణ ప్రారంభమునకు కాక మునుపు రామాయణం సత్యనారాయణ, ఆర్. మునికృష్ణరాజు పై సాక్ష్యము లేదనియు, వీరిద్దరిపై కేసు తీసివేయుటకు జిల్లా మేజస్ట్రేటుగారి ఉత్తరవును పొందితిమనియు, వీరిని విడుదలచేయవచ్చుననియు పబ్లికుప్రాసిక్యూటరు చావలి సూర్యనారాయణగారు నుడివిరి. సెమన్సుజడ్జీగారంతట వీరిని విడుదలచేయుచు ఆర్డరునువేసిరి.

మిలిక ముద్దాయిలలో కె. సుందరరాజు బెజవాడ సబుజయిలులో ఆత్మహత్య చేసికొనెను. ఇప్పుడు తోట రామారావు అనే అప్పారావుపైనను, కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తి అనే రాజారావుపైనను కేసు ప్రారంభమయ్యెను. సెషన్సు జడ్జీగారు ముద్దాయిలపై మోపబడిన చార్జీలను చదివి వినిపించిరి. ఏమి చెప్పుదురని అడుగగా నిర్దోషులని తెలిపిరి.

పిమ్మట పబ్లికుప్రాసిక్యూటరుగారు అసెస్సరులకు కేసు వృత్తాంతమును వినిపించిరి. 10-6-39 తేదిని యీ ముద్దాయిలిద్దరును, చనిపోయిన సుందరరాజుతో కలిసి ముప్తీ నారాయణమూర్తి గారింట్లో చోరకిమిత్తము ప్రవేశించిరనియు, ఇంటిలోనివారందరు సినీమాలకు వెళ్లిరనియు, కొంత రాత్రి అగుపరకు నారాయణమూర్తిగారి కుమారుడు సుబ్బారావుగారు యింటికి వచ్చిరనియు, ముద్దాయిలకు సుబ్బారావుగారికి తీవ్ర పోరాటము జరిగెననియు, అందు సుబ్బారావుగారు చనిపోయెననియు, తోట అప్పారావుని, కె. సుందరరాజుని ప్రజలు పట్టుకొనిరనియు తెలిపెను.

ప్రాసిక్యూషను పక్షమున పబ్లికుప్రాసిక్యూటరుగారగు శ్రీ చావలి సూర్యనారాయణగారును, రెండవ ముద్దాయి కొమ్మిరెడ్డి సత్యనారాయణమూర్తిగారి పక్షమున శ్రీ పి. చక్రపాణినాయుడుగారును పని చేయుచున్నారు. మొదటి ముద్దాయిపక్షమున శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారి దొరతనమువారు ఏర్పాటు చేసినారు. (స్వ. వి.)

శ్రీ భాగ్యరెడ్డి స్మరణసభలు

ఏలూరు, ఫిబ్రవరి 18 — పశ్చిమ గోదావరిజిల్లాలో పెక్కు గ్రామములందు 17 వ తేదిన అఖిలభారత నిమ్నజాతీయ నాయకుడును ఆది ఆంధ్ర నాయకశిఖామణియు అగు కీ. శే. మా. వెం. భాగ్యరెడ్డి వర్మగారిస్మరణ దిన సభలు జయప్రదముగ జరుపబడెనని వార్తలు వచ్చినవి.

మంత్రిపదవులను ఇతరులు చేయలేరు

ఇతరపార్టీలకు సవాలు

నాయుడుపేటలో
రాజగోపాలాచారి ఉపన్యాసము

నాయుడుపేట, ఫిబ్రవరి 18:— ఈ దినం సా॥ 5 ఘంటలకు శ్రీ సి. ఆర్. గారు 5 తేది 6 వందలుచేరిన బహిరంగసభలో రాజకీయములగూర్చి ఉపన్యసించిరి.

సి. ఆర్. గారు ప్రైవేటుగ యిచ్చటికి రావడంవల్ల స్థానికకాంగ్రెసువారున్నూ జమీందారైతులున్నూ తియారుచేసుకొనివచ్చిన సన్మానపత్రాలను స్వీకరించనని ముట్టమొదట చెప్పియుండిరి. గాన తర్వాత రాఘవయ్య రామానాయుడు కన్నెరాలందరు ప్రార్థించగ వొప్పుకొనిరి.

సన్మానపత్రములు

తొలుత కాంగ్రెసు సంఘమునరపున శ్రీ శె॥ కోటయ్య, జ. రైతుసంఘంతరపున శ్రీ బి. వెం. సుబ్బానాయుడుగార్లు సన్మానపత్రములను చదివిరి.

సి. ఆర్. ఉపన్యాసము

పిమ్మట సి. రాజగోపాలాచారిగారిట్లుపన్యసించి మీసాంప్రదాయపైన తెలుగుభాషలో మాట్లాడదలేదందుకున్నూ, నా తమిళభాషలో మాట్లాడిన మీకు అర్థంకానందుకున్నూ విచారించుచున్నాను. కాంగ్రెసువేదికమీద ఉపన్యసించబోతానని, సేనకులోలేదు. ఆసుపత్రివిషయంలో ఆగంతుకంగవచ్చినాను. ముందుగ మీకు తెలుపకపోయినందుగా మీరు యిచ్చిన సన్మానపత్రములకు వందనాలు.

ఇంతజాగ్రత్తవహించి సకాలంలో యింత ప్రయత్నించినందుకు సంతోషము. ఈ Vigilence జాగ్రత్త అడ్రసులిచ్చుటలోనే గాక అన్నింటిలోమీకు వున్నచో మీహక్కులు మీరు పొందగలరు.

జమీందారైతుచట్టాన్ని వేగిరంచేసేదానికి వీలులేకపోయింది!

రెండున్నర సంవత్సరాల మంత్రులపనిని కాంగ్రెసుసంఘం శ్లాఘించి ఆమోదించింది. అయితే కొద్దిగ జమీందారైతుసంఘం ఆమోదించలేదు. జ. రై. చట్టం ఎప్పుడో చేసివుండవలెనని తలుస్తున్నది. ఏదిగాని లోకంలో కొన్ని త్వరగానూ, మఱికొన్ని ఆలస్యంగానూ జరుగుచుంటవి! అన్నింటిని త్వరగ చేయుమంటే వీలుకాదు.

ఉదా:- వెంనుహారు చిక్కుళ్లు 40 దినాల్లో పంటచేయవచ్చును? వరిపంట చేయవలెనంటే కొంతకాలం (6 నెలలు) పట్టును. ఆ విధంగానే 150 సం॥ల నుండి అనుభవిస్తూవుండే దత్తులను తీసివేసి, క్రొత్తపని చేయవలెనంటే కొంతసమయము, కాలముపట్టుతుంది. త్వరలో చేసివేసేదానికి వీలుంటే, చేసివేసి వుండేవారము! లేనందువల్లనే చేయలేదు. మా అజాగ్రత్తకాదు!

ఎవరైనా జ. రై. చట్టంవేస్తే! సవాల్!!

"ఎవరైనా సభ్యులువచ్చి, యీ జ. రై. చట్టాన్ని వేగిరంచేసేదానికి వీలుగవుండి, చేయగల వారమని ముందుకువస్తే వారిని నే నాహ్వానించుచున్నాను! చేయుమనండి!" అని సవాల్ చేస్తున్నాను.

సవరణబిల్లు విషయమై కొన్ని చెప్పేవిగద్దు. కొన్ని అసలే చెప్పగూడదు. దానిరహస్యం చాలావుంది. రైతులు కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్నారని", అంటాడు. మీ రైతులమీద దృష్టి లేదని అనుకోవద్దు!

దేశంకొరకు రాజీనామా యిచ్చాం!

మేము ప్రస్తుతం ఉద్యోగంలో లేము. ఉన్నచో చేయవచ్చును. దేశంలో వేరే ప్రశ్నవచ్చినందున, చేయవలసిన పనులెన్నో నిలిచిపోయినవి. జమీందారైతు చట్టం కొరకు పదవీ స్వీకరణం కొప్పుకొంటే భారతదేశం మొత్తానికి గొప్పనష్టం ఏర్పడుతుంది స్వరాజ్యం యేర్పడదు.

ఉదా:— మంచి నిమ్మకాయలు తీసుకొనేదానికి ముందుగా మంచివిగా వున్నవాలేనా? అని పరిశీలించి కొనవలెను. పెద్దగా ఆటచే అబద్ధములు, మాటలు జూచి, నమ్మకొనగూడదు. ఆపండ్లు విషయమై ప్రచారము జాస్తిగ వుండవచ్చును. గాని కొనేదానికిముందు పండ్లు బాగున్నవా? లేవా? అని యోచించి కొనవలెను. ఎవరేమి చెప్పినను వ్రాసినను గమనించి నిర్ణయించుకోవాలి!

మనలో ఐకమత్యం వుండాలి

ఏదిగాని కలహంలేకుండా నిర్ణయించుకోవాలి. ఇప్పటిప్రశ్న ఏమిటి? గాంధిమహాత్ముడు స్వతంత్రం కావాలంటుంటే ఇంగ్లీషు రాజ్యమే ఇక్కడ వుండవలెనని ముస్లీములు అంటున్నారు. అందువల్లనే కలహంవుంటుంది. మనం సత్యాగ్రహము చేయవలసివచ్చిన కలహంలేకుండా చేయవలెను. మనలో కలహం వుండకూడదు. నిదానంగ సావధానంగ ఒకే ఐక్యంగావుండి అవసరపడక, యోచనతో పనిచేయవలెను.

ఇతరులు పదవులకు రాజాలరు

మేము బయటికి వచ్చేస్థితి. తిరుగ కాంగ్రెస్‌వారే వస్తారు. కాంగ్రెస్‌వారు తప్పితే ఇతరులు గవర్నమెంటు చేయలేరు. ఒక్కగాంధీగారు, అందరుకలసి పనిచేయాలి.

జాతీయ జెండా

ఇది ఐకమత్యానికి చిహ్నం. అందులో 3 రంగులుకలవు. పరమతస్థులు ఈదేశంలో వున్నా ఒకటిగా వున్నామనిన్నీ, జనులు వేరువేరుగా వున్నను మనకు అది అయికమత్య చిహ్నమని చెపుతుంది. అజెండావల్ల ఏజాతి ఏమతం గలవారుగా వున్నను అయికమత్యం వస్తుంది.

గ్రహణంతీరిన చంద్రునివలె మంత్రులున్నారు

గ్రహణంతీరిన చంద్రునివలె మంత్రులున్నారని సంపత్రంలో అన్నారు. నిజమే! చంద్రుని సౌందర్యమును ఎవ్వరు తీసేయలేరు! యీ పదవి ఎక్కడికిపోదు. పదవి మనకొరకు కాచుకొని వుంది. ఉదా:—ఊరగాయ 2 నెలలేగాదు. రెండు సంవత్సరములైనా జాడీలో వూరుతు వుంటుంది. అలాగే యెన్ని సంవత్సరములకైనా మేమే ఆ స్థానాలకు రావలెను.

N B:— నా మాటల్లో అర్థాలు గ్రహించాలి!

క్రొత్తభూమి సాగువంటిదే కొత్తచట్టం!

నాగలిని సేనుగపోనిస్తూ దున్నాలి. కొత్తభూమి గనుక సాటంతప్పిపోతుంది. చట్టం చేసేటప్పుడు అన్నింటికి చేయాలి. కొత్తభూమిని (దీకు) సాగుకుతీసుకొని రావాలంటే యెంతో కౌలం పట్టుతుంది.

ఇప్పుడు నాగలి ఒకవైపు, ఎద్దులను మరొకవైపు వదలిపెట్టాం! తిరుగవచ్చినప్పుడే! చట్టం చేయలేదేమయ్యా అని అంటారు!

150 సం॥ల క్రిందట పుట్టిన ఇండియన్ సివిల్ కోడ్డును యిప్పటికి సవరణలు చేస్తూవుంటారు. (నవ్వు) మా వెంనున్నర సంవత్సరముల కాలంలో, జమీందారైతుచట్టం చేయుసమయంలో చాలావరకు అయింది.

మీరు గాంధీగారు చెప్పినదంతా చేయవలెనని కోరుచున్నారు.

అదే మిమ్ముల నే కోరేది!

శ్రీ నెల్లూరు వెం. రామానాయుడు (జ. రై. ఎడిటర్) గారి వందనసమర్పణ? గాంధికి జై! తో సభ ముగిసింది.

మద్రాసునందలి ఆంధ్రుల అవస్థ

జనాభాలెక్కతీయుట అవసరము

మద్రాసు ఆంధ్రకాంగ్రెసునాయకుల బందరు ఉపన్యాసములు

(స్వకీయవిలేఖరి)

బందరు, ఫిబ్రవరి 17:— నిన్నసాయంకాలము శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయము ఎదుట మద్రాసు నగర ఆంధ్ర జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులగు శ్రీ సామి వెంకటాచలం చెట్టి, యం. యల్. ఏ. గారి అధ్యక్షతను ఒకసభ జరిగెను.

మద్రాసుజిల్లా ఆంధ్రకాంగ్రెసుకమిటీ ప్రధాన కార్యదర్శిగారైన శ్రీ తట్టా వెంకటరాఘవాచార్యులుగారు సుమారు ఒకగంటకాలము మద్రాసులోని తెలుగువారి విషమస్థితి గురించి ఉపన్యసించిరి.

మద్రాసు నగరములోని ఆంధ్రులక్షల జనసంఖ్యలో సగముకన్న ఎక్కువగా తెలుగువారలున్నారు. తెలుగువారికి తెలుగువిద్య నేర్పుటకు సరిపడు వసతులు అసలేలేవు. మద్రాసు నగరములోని 163 పాఠశాలలలో ఆంధ్రులు చదువుచుండగా, 52 పాఠశాలలలోనే ఆంధ్రము నేర్పబడుచున్నది. మిగతా పాఠశాలలలో అరవము ఆంధ్రులకు బోధ చేయబడుచున్నది. ఆంధ్రులకు వసతిగృహములే లేదు. మద్రాసులోని ప్రభుత్వ ఉద్యోగములలో నూటికి 70 మంది తమిళులే వున్నారు. నగరములో తెలుగు, అరవలే మెజారిటీ పార్టీలవారు.

1931 సంవత్సరములో జరిగిన జనాభాలెక్కలప్పుడు మద్రాసు నగరములో నివసించు వట్టియు, తెలుగువారిని తమిళులక్రింద లెక్కవేయించిరనియు, యీ తాంత్రికము మద్రాసు కార్పొరేషన్‌లోయున్న ఉద్యోగులందరు తమిళులగుటచే, జరిగెను. కావున 1931 సం॥పు జనాభాలెక్క మద్రాసు నగరమునకు సంబంధించినంతవరకు వట్టి తప్పులతడికె.

మద్రాసు నగరములో 1941 సం॥ములో జరుగనున్న జనాభాలెక్కలలో ఆంధ్రులకు అపకారము జరుగకుండుటకును, మద్రాసు నగరములో తమిళులకన్న ఆంధ్రజనాభాయే ఎక్కువయని స్థిరపరచుటకుగాను 1940 సంవత్సరానంతరమునకే మద్రాసు నగరములోయున్న ఆంధ్రజనాభాలెక్కవేసి జనాభా ఎన్యూమరేటింగు ఆఫీసరుకు పంపిన ఎన్యూమరేటరులుగా వుండే తమిళులు ఆంధ్రులకు అన్యాయము చేయుటకు వీలుండదు. అని ఉపన్యాసములు చెప్పిరి.

అధ్యక్షుని ఉపన్యాసము

అధ్యక్షులగు శ్రీ వెంకటాచలంచెట్టిగారు ఉపన్యసించిరి. విద్యార్థులను హెచ్చరించుచూ విద్యార్థుల దశ, ఉత్సాహము పొంగే పాలవంటివనియు, మద్రాసునగరములోని ఆంధ్ర సమస్య తెలుపుటకు ఆంధ్రవిద్యార్థులే తగిన యోధులని చెప్పుచూ ఆంధ్ర విద్యార్థులు తమ పౌరుషమును జూపి రానున్న వేసంగి సెలవులలో మద్రాసునగరమునకువచ్చి, ఆంధ్ర జనాభాలెక్కలు తయారుచేయుటకును, ఆంధ్ర వయోజన వ్యాప్తికి సహాయపడవలెనని కోరిరి. ఈ విద్యార్థులకు, యువకులకు వలయు ఖర్చులు విద్యార్థులు భరించవలసరము లేదు.

రాజకీయ పరిస్థితులు

రాజకీయ స్థితిని గురించి, ఫార్వర్డు బ్లాకు గురించి మాట్లాడుచూ మనలో విచక్షణ శక్తిని, వ్యక్తిస్వాతంత్ర్యమును విమర్శనాశక్తి లేకుండ ప్రస్తుత విద్య చేసినది. అట్టి స్థితిలో నాయకుడగు మహాత్మాగాంధిగారు మెట్టుమెట్టుగా దేశమునకు స్వాతంత్ర్యము దెచ్చుచుండగా అభ్యంతరముగా జాతీయసమరంబు బయలుదేరతియ్యాలని చెప్పుట సమంజసముగా లేదు. ఈ తొందరతో జరపాలనే జాతీయసమరము ఎంతవరకు నష్టనా యని విచారించవలసి యున్నది. ఫార్వర్డు బ్లాకు కూడా సమరమునకు దిగాలంటారే గాని, నిజముగా దిగుటకు ధైర్యము లేక సాహసించుటలేదు. కాంగ్రెసులో కుడి, ఎడమ పార్శ్వము లనే శాఖలు భేదాభిప్రాయములను కల్గించుటకు తమిళ రాష్ట్రనాయకులే ముఖ్య కారణము. గాంధి మహాత్ముడు వైస్రాయిగారితో రాజీ సంభాషణలు జరుపుటచే కాంగ్రెసుకు మర్యాద తగ్గుచున్నదని ప్రజలలో అభిప్రాయమున్నది. ఇది శుద్ధ పొరబాటు. రాజీకిగాను ఎంత కాలము వైస్రాయికి గాంధికి సంభాషణలు జరిగిన, కాంగ్రెసు మర్యాద ప్రతిష్ట అంత వృద్ధి యగునని చెప్పి సభ ముగింపుజేసిరి.

అత్యుత్తమమైన
వజ్రములకు,
నవనాగరిక ఆభరణములకు
నమ్మకమైన స్థలము.
"బాపలాల్"
"రామకోటి" బిల్డింగ్
రత్తన్ బజారు
పార్కు టౌన్, మదరాసు.
★
మా కంపెనీ 216, చైనాబజారునుండి పైన అడ్రెసునకు మార్చబడినది.
మా షాపు, ఆదివారములలోగూడ తెరచియుండును.

తలనొప్పి

తలనొప్పి, నాడీవ్యాధి మరియు తదితర నొప్పులు బాధలన్నియు, ఉపశమనము కలుగజేయు లిటిల్స్ ఓరియంటల్ బామునకు త్వరగా లొంగిపోవును. అద్భుత గుణమొసంగు ఈ మందు తేలికగా రాచిన వెంటనే బాధ తగ్గిపోవును. కీళ్లనొప్పులు, తుంటిలోని నొప్పి, నడుము నొప్పి, తలనొప్పి, కండరముల నొప్పులు అన్నిటికి చేయి తగిలిన మందికి అద్భుత గుణమొసంగినది. మీపనూడ ఇదేమాదిరి గుణమొసంగును.

మిస్టరు సి. ఎరల్, బారేలి, ఇల్లు వ్రాసిరి: "నేను మీ బామును తలనొప్పులకు, కీళ్లనొప్పులకు, వివిధ రకము తదితర నొప్పులకు వాడుచుంటిని. నాకు వెంటనే ఉపశమనము కలుగుచున్నది."

లిటిల్స్
ఓరియంటల్ బాం

ఎట్టి శీతోష్ణస్థితి యందైనను ఈ టైరులుండిన మీరు పదిలముగా ప్రయాణము సాగింపగలరు.



సేవకు చిహ్నము.

ఇండియా సూపర్ టైరులు
చాల శ్రేష్ఠమైనవి.

INDIA
SUPER TYRES
ది ఇండియా టైర్ అండ్ రబ్బరు కంపెనీ,
(ఇండియా) లిమిటెడ్.

I. T. 2

న్యూస్-వెండర్లు కావలెను

బాబ్బిలి,- కొల్లూరురోడ్డు పట్టణములకు, మా పత్రికలకు న్యూస్-వెండర్లు కావలెను. మంచిపలుకుబడి అనుభవము కలిగి నగదు ధరావతు రు 100/- లను చెల్లింప గలవారు మాత్రమే దరఖాస్తులను పంపుకొనవలెను.

మే నే జ రు.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ ఫిబ్రవరి నెల 21-వ తేదీ

బుధవారము

ఆంధ్ర మెడికలు కాలేజి

విశాఖపట్నం మెడికల్ కాలేజి వార్షికోత్సవ సందర్భమున క్రిందటి ఆదివారం ఆంధ్రవిశ్వవిద్యాలయము వైసుఛాన్సలరు డా॥ సి. ఆర్. రెడ్డిగారుపన్యసించుచు ఆ కాలేజీని ఆంధ్ర మెడికలు కాలేజి అనవలసిన అవసరమును స్పష్టముచేసిరి. అట్లనుటవలన ప్రత్యేకముగా దాని రాష్ట్రీయ వ్యక్తిత్వమును నిరూపించినట్లగుననుటకు సందేహము లేదు. విశాఖపట్నములో ఆంధ్రవిశ్వవిద్యాలయమును స్థాపించుటకు అదివరకు అక్కడ మెడికలు కాలేజి ఉండుట నొక కారణముగ డా॥ రెడ్డిగారు దెలుపుచున్నారు. అది అప్పట్లో కారణమైనను కాకపోయినను యిప్పుడుమాత్రము అదియు విశ్వవిద్యాలయ కళాశాలలును కలసి ఒకటిగా పనిచేయుటకును, ఆంధ్రవ్యక్తిత్వమును స్థాపించుటకును దానిని ఆంధ్రమెడికలు కాలేజి యనుటమాత్రము సబబుగ నుండుననుటకు సందేహములేదు. అంతేకాక, విశాఖపట్నం కాలేజికి ప్రత్యేకముగా తెలుగు విద్యార్థులే పంపబడుటచేత అది ఒక రాష్ట్రీయసంస్థగా ఆంధ్రమెడికలుకాలేజిగా ఆచరణలో నున్నందుకు వైసుఛాన్సలరుగారితో బాటు మేమును సంతసించెదము. దాని పేరునుగూడ ఆవిధముగా మార్చుటకు ప్రభుత్వమువారికిని యెట్టి సందేహము ఉండనక్కరలేదు. అందుకు ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణ మగువరకును వేచియుండ నక్కరలేదనియు దలంచెదము.

డా॥ రెడ్డిగారు యీ వైద్యకళాశాల అభివృద్ధిని గూర్చియు నీ యుపన్యాస సందర్భమున గొన్ని సూచనల జేసిరి. ఇదియు విశ్వవిద్యాలయ శాస్త్రకళాశాలలును యే విధముగా కలసి పని చేయవచ్చునో, అచట శాస్త్రశాఖల నభివృద్ధి చేయవలసిన అవసర మెట్టిదో సూచించిరి. ఈ వైద్యకళాశాలయందు పరిశోధనశాఖ నభివృద్ధిచేయుట ముఖ్యమనియు, చదువు చెప్పువారికిని నేర్చుకొనువారికినిగూడ పరిశోధన మవసరమనియు దెల్పిరి. ఇందుకు ముఖ్యముగా ధనసహాయము గావలెను. ఈ సభ కధ్యక్షత వహించిన సర్జను- జెనరలు మేజరు విల్సనుగారు పరిశోధనావశ్యకత నంగీకరించుచు ప్రభుత్వమువారు లక్షిన్నరరూపాయలిచ్చి నూత్నభవనముల నిర్మించుటకు దోడ్పడుట అందుకు ప్రారంభముగ నెంచవచ్చుననియు, ఆ భవననిర్మాణము కాగానే పరిశోధనకు వలయు సౌకర్యముల నన్నింటిని జేసుకొనుటకై ప్రభుత్వము నింకను సహాయము కోరవచ్చుననియు, అయితే ఇపుడు యుద్ధము రావడమువల్ల కొంత ఆలస్యము జరుగవచ్చుననిరి. కాని ప్రభుత్వమువారు యీ అభివృద్ధి అవసరమును గనుగొని యుద్ధమైనను ఇందుకు వలయు ధనమును యిచ్చెదరని తలంచుచున్నాము.

ఈ ఉపన్యాస సందర్భమున డా॥ రెడ్డిగారు విశ్వవిద్యాలయ కళాశాలలును, మెడికలు కాలేజియున్ను కలసి యేవిధముగా విద్యావిధానమున దోడ్పడ వచ్చునో, దానిమూలముగా ఖర్చు యెటుల కలసివచ్చునో కొన్నిసూచనలజేసిరి. ఫార్మకాలజీ, బయోకెమిస్ట్రీ విషయములలో విశ్వవిద్యాలయము నందు బోధనమున కేర్పాటున్నను కొన్నివిషయముల మెడికలు కాలేజికి వచ్చి విద్యార్థులు నేర్చుకొనుచున్నట్లును, ఆ శాస్త్రముల పరిశోధనలు జరిపి నూత్నమార్గముల నభివృద్ధి జేయుట కవకాశము లున్నట్లును అందుకు ప్రభుత్వమువారును విశ్వవిద్యాలయాధికారులును గలసి పునర్నిర్మాణ మార్గముల నాలోచింపవచ్చు ననియు సూచించిరి. ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు నాచురలు సైన్సు కాలేజీని స్థాపించినపుడు యిట్టి సహకారము యెక్కువ కావలసి యుండుననియు, అందుచేత ప్రభుత్వమువారు యీవిషయమై ఆలోచించుట కొక కమిటీని నియమింప దగునని హెచ్చరించిరి. ఈ సూచననుగూడ సర్జను జెనరలుగారు ప్రస్తుతించిరి. ప్రభుత్వమువారి కీ విషయమును దెలియజేసినయెడల కమిటీ నిర్మాణమునకు ఒప్పుకొనుట కభ్యంతరముండదనిరి. నాచురలుసైన్సు కాలేజి పూర్తి యయ్యేలోగా సర్జను జెనరలుగారుకోరినటుల ఆంధ్ర విశ్వవిద్యాలయము సిండికేటు తమ సమావేశమున ఈ విషయమై ఒక తీర్మానము జేసి ప్రభుత్వమునకుబంపుట కెట్టియాక్షేపణయు నుండనక్కరలేదు. ప్రభుత్వమువారును యీ సూచనను అనుకూలముగ వీక్షించెదరనియు నమ్మెదము.

విశాఖపట్నము మెడికలు కాలేజీలో తయారగు ఆంధ్రవైద్య పట్టభద్రులకు ప్రోత్సాహముకొరకుచు మేజరు విల్సనుగారు చెప్పినమాటలు ఆచరణయందు కార్యరూపము దాల్చునని మాత్రము ఆశించుచున్నాము. మెడికలు కౌన్సిలువారు ఆంధ్రవైద్య పట్టములను తాత్కాలికముగ నంగీకరించుటయేగాక శాశ్వతముగ నట్టి యేర్పాటుండుననియు, యీ మెడికలుకాలేజీ స్థాపించినప్పటినుండియు పొందబడిన వైద్యపట్టము లంగీకరింపబడు ననియు దలంచెదము. మద్రాసు ప్రభుత్వమువారీ కళాశాలాభివృద్ధికి మెడికలు కౌన్సిలు కోరినటుల మార్పులను జేయుటలో దోడ్పడుచుండుట నిజముగా ప్రస్తుతింపదగి యున్నది. అంతేగాక, వారు పరిశోధనశాఖాభివృద్ధికిని, విశ్వవిద్యాలయ కళాశాలలతో సహకారమునకునుఅనుకూలముగనుండి, ఆంధ్ర మెడికలు కాలేజి యనుపేరుతో నీకళాశాల విరాజిల్లునటుల జేయుటకును దోడ్పడెదరని నమ్ముచున్నాము.

మొహరం

మొహరం శాంతంగా గడచిపోయినదన్న తప్పేమో అన్నట్లు ఉత్తర దేశంనుంచి యితరప్రాంతాల నుంచి అల్లరులు, బాంబులువేయుటం, పోలీసులు తుపాకులు ప్రేల్చడం వార్తలు రానే వచ్చినవి. మొహరం పండుగ యింకా పది పదిహేనురోజులున్నదనగానే పోలీసువారు మేజస్ట్రేటులు నిషేధపుటుత్తరువు లిచ్చినను, ఊరేగింపుల సమయమున పోలీసు బందోబస్తున్నప్పటికిని యిట్టివి జరుగుట విపరీతముగ నున్నది. ఈ పండుగయొక్క మహత్తైట్టిదో, దానిప్రాముఖ్య మెట్టిదో మా కొక మహమ్మదీయ వ్యాసకర్త వ్రాసినవ్యాసము నీ మధ్య ప్రచురించియుంటిమి. ఉభయ మతస్థులును మత విషయములను ఆ పండుగవిశేషమును గ్రహించి శాంతముగ దానిని ఆచరించిన యెడల ఇట్టి అల్లరుల కవకాశమే యుండదు. వీనితో మతమునకును పేరు పోవుచున్నది.

సింధురాష్ట్రమున సుక్కూరులో మొహరం ఊరేగింపు జరుగుచుండగా బాంబు నెవరో వేసినట్లును, ఒకరు చనిపోయినట్లును, 17 మందికి గాయములు తగిలినట్లును తరువాత 144 సెక్షను, కర్ఫ్యూఉత్తరువు అమలుపరచినట్లును, పోలీసుదళము సిద్ధముగా వచ్చినట్లును వార్తలు వచ్చినవి. మంత్రులు గూడ మంత్రివర్గనిర్మాణపు ఆందోళన నటుంచి విమానములో నక్కడకు పోయిరి. దురదృష్టవశాత్తు యిట్టిసంఘటనము లీ సమయమున జరుగుట, హిందూ మహమ్మదీయసమస్య పరిష్కారము కానిదే స్వరాజ్యము సాధ్యమా అనుటకు సాకుగా నేర్పడగలదు. కాని కాళీగంజిలో మొహరం ఊరేగింపులో కొట్లదోపిడి జరుగుటయు పోలీసువారు తుపాకుల పేల్చుటయు నల్గురు చనిపోవుటయు 12 మంది గాయపడుటయు సంభవించినది. ఇక్కడ హిందూమహమ్మదీయసమస్య ఏమియున్నదో తెలియదు. గోండావద్ద శిశ్వారియా గ్రామములో షియ్యాలు సున్నీలు పోట్లాడుకోగా ఒక షియ్యా చనిపోయెను. ముగ్గురను గాయములతో ఆసుపత్రిలో జేర్చిరి. మహమ్మదీయులలోనే యీ రెండు శాఖలవారికిని తగాదా లీ విధముగ నున్నవి. దీనికంతకును కారణము మతమననేమో, మతమునకు సంబంధించిన ఉత్సవముల అర్థమేమో తెలియకపోవుటయే గాని యింకొకటి యేమియునుగాదని స్పష్టముగా జెప్పవచ్చును. ఈ తగాదాలకును అల్లరులకును దుండగీండ్రే కారకులగుచున్నారు. అందుచేత ముఖ్యముగా పోలీసువారు ప్రతిగ్రామంలోను పట్టణంలోను అల్లరిమూకను కట్టివేయుటనే ముఖ్య కర్తవ్యముగ నెంచి పనిచేసినయెడల ఇట్టివి జరుగవు. ఇకను మతమునకు సంబంధించిన ఉత్సవముల ప్రాముఖ్యమును నాయకులు ప్రబోధము జేయుచు అవి మరియొక మత ధర్మముల నేమాత్రమును తృణీకరించవని బోధించినను యిట్టి సంఘటనములు జరుగవు. వీని మూలముగా భారత రాజ్యాంగాభివృద్ధి యేమాత్రమును ఆగ నక్కర లేదనియు వాని పూర్వోత్తరముల విచారించిన దెలియగలదు. అయినప్పటికిని ఇట్టివి జరుగకుండ దేశము శాంతముగ మతస్వాతంత్ర్యము ననుభవించుచుండునటుల జూచుట నాయకులవిధి యనియు జెప్పవలసియున్నది. ప్రభుత్వమువారును వారి సహాయముతో నందుకు దగిన యేర్పాటులను జేయవలెను.

సైనికశాఖల బడ్జెటు

వివరములను బహిరంగ పరుపకూడదని ప్రభుత్వనిర్ణయము

యుద్ధము ముగియువరకు ఈపద్ధతి అనుసరింపబడును

లండను, ఫిబ్రవరి 20:—

యుద్ధము జరుగుచున్నంతకాలము సైనిక వైమానిక నావికాశాఖలకు సప్లయి లాఖ కు అవసరమగు వ్యయ మొత్తముల వివరములను ప్రకటింపకూడదని బ్రిటిష్‌ప్రభుత్వమువారుతీర్మానించుకొనినట్లు ప్రకటింపబడినది. ఒక్కొక్క శాఖ వ్యయమునకు నామకః 100 పౌనులు కోరబడును. యుద్ధము జరుగుచున్న సమయమున నావికవైమానికసైనికసప్లయి శాఖలకు అగు ఖర్చు విషయమై బడ్జెటు వివరములను ప్రకటించుట ఒక విధముగ యుద్ధరహస్యములను వెలువరచుట యగును. యుద్ధమువల్ల ఎట్టిదన్నాహములు జరుగుచున్నవి. బహిరంగపరచుట క్షేమముకాదు. కావున ఈశాఖల బడ్జెటు వివరములను తెలుపకూడదని ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి.

నావికాశాఖవారి 1940 సంవత్సరపు బడ్జెటు నేటిదినము ప్రకటింపబడినది. కొత్తగ ఎన్నినావలు నిర్మింపబడునదియు, ఇందులకు యెంత వ్యయమగునదియు తెలుపబడలేదు. 18బటములు ఖర్చులుమాత్రము సూచింపబడినవి. ఒక్కొక్క బటముకు నామకః నూరుపౌనులు ఖర్చుసూచింపబడినది. నావికాశాఖవారు నిర్ణయించు విధమున నావికులసంఖ్యను అధికముగ చేయుటకై నామకః నూరుపౌనులు ప్రత్యేకింపబడినవి.

ఝాన్సీజిల్లా రయితుసభ

సుభాష్‌బోసు అధ్యక్షత

ఝాన్సీ, ఫిబ్రవరి 20:—

మార్చి 2, 3 తారీఖులలో జరుగు ఝాన్సీ జిల్లా రయితుసభకు శ్రీ సుభాష్‌బోసుగారు అధ్యక్షత వహింతురు. (అ. ప్రె.)

నెమియర్ నిర్ణయం రద్దు

రాష్ట్రదాయమునకు నష్టము

ప్రజాప్రముఖుల తీవ్రవిమర్శ

మద్రాసుప్రభుత్వ సమాధానం

క్రొత్తఢిల్లీ, ఫిబ్రవరి 20:—

నెమియర్ నిర్ణయమును అంగీకరించి అమలుపరుచు చుండిన ఆర్డర్-ఇన్-కౌన్సిలు ఉత్తర్వునకు సవరణ ప్రతిపాదింపబడినది. ఆ సవరణ ఇప్పుడు పార్లమెంటులో చర్చకున్నది.

ప్రభుత్వ రైల్వేలు, ఇండియా ప్రభుత్వంవారి ఇతర ఆయవ్యయములకు గానూ, జెనరల్ రెవిన్యూకు చెల్లించు కప్పమును, ఆదాయపుపన్ను మొత్తం వసూళ్లను, రెంటిని కలిపినచో 13 కోట్ల రూపాయలకన్న ఎక్కువ గానుండునో ఆ ఎక్కువను రాష్ట్రప్రభుత్వములకు పంచిపెట్టవలెనని నెమియర్ నిర్ణయము యొక్క సారాంశం. ఆదాయపుపన్నువల్ల చేకూరిన మొత్తము నికరాదాయములో సగము అచ్చగా ఇండియా ప్రభుత్వంవారిది. మిగత సగమును పూర్తిగానైనను కొంతభాగమయినను ఇండియా ప్రభుత్వంవారుంచుకొనవచ్చును. కొంతభాగమువగా ఆకొంతభాగమును రాష్ట్రప్రభుత్వములకు పంచుభాగమును, ప్రభుత్వరైల్వేలు చెల్లించు కప్పమును కలిసి 13 కోట్ల రూపాయలై యుండవలెను. లేక నికరాదాయములో సగమును పూర్తిగా ఉంచుకొనవచ్చును. కొంతభాగముంచుకొనవలెనా, సగము పూర్తిగానుంచుకొనవలెనా అన్నచో రెంటిలో ఏది తక్కువైనదానినే ఉంచుకొనవలెను, అని నెమియరు నిర్ణయము తెలుపుచున్నది. ఆదాయపుపన్నులో రాష్ట్రములకు పాలుపంచుటకు 1938-40 ఆర్థిక సంవత్సరమువరకు నెమియర్ గారు సూచించిన ఈపద్ధతినే అనుసరించిరి.

ఈపద్ధతిని అమలుపరుచుచున్న ఆర్డర్ ఇన్ కౌన్సిలు ఉత్తర్వునకి ప్పుడు తెచ్చిన సవరణ 1939-40 ఆర్థిక సంవత్సరమునకు గూడ వర్తించుచున్నది. ఈ సవరణ 1939-40, 1940-41, 1941-42, ఆర్థిక సంవత్సరములకు వర్తించును. అనగా ఆ సంవత్సరముల పర్యంతము అమలులో నుండును. ఆదాయపుపన్నులో రాష్ట్ర ప్రభుత్వముల కియ్యవలసిన పాలును నిర్ణయించుటకు ప్రభుత్వ రైల్వేలు చెల్లించు కప్పమును ఈసవరణ సూచించు పద్ధతి లెక్కలోనికి తీసికొనుటలేదు. రాజ్యాంగ చట్టములో 138 వ సెక్షనుప్రకారమును, అమలులో నుండిన ఆర్డర్ - ఇన్ కౌన్సిలు ఉత్తర్వు ప్రకారమును, ఆదాయపు పన్ను మూలకమగు నికరాదాయములో సగపాలు ఇండియా ప్రభుత్వంవారచ్చగా ఉంచుకొనవచ్చును. మిగత సగములో ప్రతి ఆర్థిక సంవత్సరము, $4\frac{1}{2}$ కోట్లు ఇండియా ప్రభుత్వంవారట్టే పెట్టుకొని, మిగత ఉన్నచో రాష్ట్రములకు పంచవలెనని ఈ క్రొత్త పద్ధతి శాసించుచున్నది.

1937-38, 1938-39 ఆర్థిక సంవత్సరములలో సవరించబడని ప్రాత ఆర్డర్ - ఇన్ - కౌన్సిలు ఉత్తర్వు ప్రకారము అట్టే పెట్టుకొన్నట్టియు, 1939-40 ఆర్థిక వత్సరమునకు అట్టే పెట్టుకొనదలచినట్టియు మొత్తములబట్టి సగటున లెక్కవేసి చూడగా ప్రతి ఆర్థిక వత్సరమునకు $4\frac{1}{2}$ కోట్లు అని తేలుచున్నది గనుక ఆమొత్తము నికరముగా ఇండియా ప్రభుత్వంవారట్టే పెట్టుకొనవచ్చునను టలో తప్పేమియులేదని ఇప్పటి సవరణ - ఉత్తర్వుయొక్క అభిప్రాయము.

మద్రాసుప్రభుత్వ సమర్థనం

మద్రాసు, ఫిబ్రవరి 20:—

ఈ సవరణ - ఉత్తర్వును తీవ్రముగ విమర్శించుచు హిందూ పత్రిక, రాష్ట్రప్రభుత్వములకు న్యాయముగ రావలసిన ఆదాయమును కడ్డుపడి, రాష్ట్రములను పస్తుపడుకొన లెట్టుచున్నదని వ్రాసెను. ఇచ్చట నున్న రాష్ట్రప్రభుత్వములు ప్రజలెన్నుకొని ప్రజలకు బాధ్యతవహించు ప్రభుత్వములు గావు. కనుక, అభిప్రాయమడిగినపుడు సమ్మతి తెలియజేయుండవచ్చుననియు, రాష్ట్రప్రభుత్వముల అభిప్రాయము నైకొనబడనని తెలుపుటవలన సంతృప్తి కలుగజాలదనియు విమర్శించెను. ఇందుకు ప్రత్యుత్తరముగా మద్రాసు ప్రభుత్వంవారు ఈక్రింది ప్రకటన చేయుచున్నారు:—

"సవరణ-ఉత్తర్వుయొక్క ప్రతిని మద్రాసు ప్రభుత్వంవారికి అభిప్రాయ ప్రకటనార్థము పంపిరిగాని ఆ ప్రతికిని పార్లమెంటులో ప్రతిపాదించిన స్వరూపమునకు కొన్నితేడా లున్నవి.

కాని ఈసవరణ ఉత్తర్వు మద్రాసుప్రభుత్వంవారికి సంతృప్తికరముగా నున్నది. రైల్వేఛాన్జీల హెచ్చింపుమూలముగాను, యుద్ధముమూలంగా రైల్వేలపై రవాణాలు హెచ్చుటవల్లను ప్రభుత్వ రైల్వేలకు లభించగల అధికాదాయమును గమనించుచో, అవి తమ హెచ్చులాభములను బట్టి, హెచ్చుకప్పములను చెల్లించును గనుక, ఆ కప్పమును లెక్కలోనికి తీసికొను ప్రాత పద్ధతి మూలంగానే రాష్ట్రప్రభుత్వములకు ఆదాయపు పన్నులో హెచ్చు పంపకము వచ్చునని ఊహించుటకు వీలున్నది. కాని యుద్ధము మూలంగాను, ప్రభుత్వ రైల్వేల ఆదాయము హెచ్చుట అత్యావసర మను ఉద్దేశ్యముతో చేయుచున్న బాజీల హెచ్చింపుల మూలంగాను లభించు అధికాదాయముపై రాష్ట్రప్రభుత్వములు కన్నుంచుట తగదు. ప్రాతపద్ధతి ప్రకారం ఇండియా ప్రభుత్వంవారు నికరాదాయంలోని సగములో ఉంచుకొన గల్గిన మొత్తము సగటున ప్రతి ఆర్థిక వత్సరం $4\frac{1}{2}$ కోట్లే. క్రొత్తపద్ధతి ప్రకారం అంతే ఉంచుకొనగలుగుదురు. యుద్ధ పరిస్థితులు లెక్కకు తీసికొననిచో రెండు పద్ధతుల వల్ల కలుగు ఫలితములో భేద మేమియు లేదని చెప్పవచ్చును. యుద్ధం మూలంగా ఇండియా ప్రభుత్వంవారు చాలా ఖర్చుచేయవలసియున్నారు. రాష్ట్రములలో యుద్ధమునకుగాను రాష్ట్రప్రభుత్వములు చేయు అదనపు ఖర్చును వారు అచ్చుకొనవలసియున్నారు. కనుక యుద్ధపరిస్థితులవల్ల కలుగు లాభము వారు పొందుట అవసరము. రాష్ట్రములకును ఈ సవరణ-ఉత్తర్వు మూలంగా అన్యాయం జరుగుటలేదు."

రంగాగారివిమర్శ

నిడుబ్రోలు, ఫిబ్రవరి 19:—

ఈ సవరణ-ఉత్తర్వును రంగాగారిట్లు విమర్శించిరి:—

ఈ సవరణ-ఉత్తర్వు స్పష్టముగా నమ్మకద్రోహమని చెప్పవచ్చును. ప్రభుత్వ రైల్వేల ఆదాయమును ఆదాయపన్నుమూలకమగు ఆదాయమును హెచ్చినచో రాష్ట్రప్రభుత్వములకు ఆదాయపన్నులో నుండి ఎక్కువమొత్తము పంచిపెట్టగలమని చెప్పి ఊరించి నెనుకటి ఆర్థికసభ్యులను జేయ్యగ్రిస్గారు ఆదాయపుపన్ను బిల్లును, రైలు బస్సు పోటీ సమన్వయపు బిల్లును భారత శాసనసభలో నెగ్గించగలిగిరి. ప్రభుత్వరైల్వేల ఆదాయంతో రాష్ట్రప్రభుత్వములకు సంబంధ మేలేకుండ చేయుటకును ఆదాయపు పన్నువల్ల వచ్చు ఆదాయములో గొప్పభాగము ఇండియా ప్రభుత్వంవారే అనుభవించునట్లనుమతించుటకును ఈ సవరణ-ఉత్తర్వు పూనుకొనుచున్నది. ఈ అన్యాయమును ప్రతిఘటించుటకు జాతీయవాదులు పడుముక్కలవలెను" (అ. ప్రె.)

ఇటుపై హిందీపఠనము నిర్బంధము కాదు

6 వ ఫారమువరకు ఐచ్ఛికముగ నేర్పబడును

ప్రభుత్వపు టుత్తరువు

చెన్నపురి, ఫిబ్రవరి 21:—

హిందీపఠనము మూడవ ఫారము వరకు నిర్బంధము తొలగించి ఒకటవఫారముమొదలు ఆరవఫారమువరకుకూడ ఐచ్ఛికముగ చేయుచు, అందు పరీక్షలనుకూడ ఏర్పరచుచు ప్రభుత్వమువారు నేడీక్రింది ప్రకటన చేసిరి:—

ప్రభుత్వమువారి అధీనమందున్న పాఠశాలలో నిర్బంధ హిందీపఠనము ప్రవేశపెట్టబడిన వారియందు, సదరు నిర్బంధవిధానమును తొలగించి ఐచ్ఛికవిషయముగ చేయుట ను గురించి కొంతకాలముగ ప్రభుత్వమువారు యోచించుచుండిరి. నిర్బంధ హిందీ పఠనము చాలమంది ప్రజలలో ప్రాతికూల్యమును, ఆగ్రహమును పురికొల్పిన విషయము ప్రభుత్వము వారెరింగియే యున్నారు. అదీకాకుండ, ఒకటి, రెండు మూడు ఫారములలో హిందీని నిర్బంధ విషయముగచేసి తరువాత అందు పరీక్షలు కూడా లేకుండ చేయుట వలన, విద్యార్థులకు సరియగు భాషాజ్ఞాన మలవడుటకుగాని, అలవడిన జ్ఞానమనంతరము నిలిచియుండుటకుగాని అవకాశము లేదని ప్రభుత్వమువారి యుద్దేశమైయున్నది. ఐనప్పటికిని హిందీ పఠనము ఐచ్ఛికముగ మాత్రము ఉండవలెనని యే ప్రభుత్వమువారి అభిప్రాయము. అంతేకాకుండా, మూడవ ఫారము వరకే కాక ఆరవఫారము వరకు కూడ హిందీని ఐచ్ఛిక విషయముగచేయుచు స్కూల్ ఫైనల్ పరీక్షయందు ఐచ్ఛిక విషయముగ నేర్పరచుటయు కూడ అవసరమని తలంచుచున్నారు. మద్రాసు రాష్ట్రప్రజలీ భాషాజ్ఞానముకలిగియుండుటచేత హిందీ భాషమాటాడబడుతక్కినరాష్ట్రముల ప్రజలతో వ్యవహారములు జరుపుకొనుటకు చాల సౌకర్యమేర్పడగలదని ప్రభుత్వమువా రభిప్రాయపడుచున్నారు.

ప్రస్తుతము హిందీ నిర్బంధముగ నేర్పబడుచున్న పాఠశాలలలో నిటుపైన విద్యార్థులు నిర్బంధముగ హిందీతరగతులకు హాజరవనవసరము లేదనియు, ఐచ్ఛికముగ చదువుకొన వచ్చుననియు పాఠశాలలకు వెంటనే ఉత్తరువులు జారీచేయబడును. ఈసంవత్సరము మాత్రము సదరు పాఠశాలలకొసంగబడెడి గ్రాంటులు నిలుపబడవు, ఒకటి, రెండు, మూడు ఫారములలో ఐచ్ఛికముగహిందీ ప్రవేశపెట్టబడిన పాఠశాలల విషయములో సదరు తరగతులకు హాజరగుచున్న విద్యార్థులసంఖ్య తగినంత యుండెనేని, హిందీ ఉపాధ్యాయులకు వెనుకటి గ్రాంటు లిటుపైనకూడ యొసంగబడును. నాలుగు, ఐదు, ఆరుఫారములలో హిందీ నేర్పుటను గురించి, ప్రస్తుతము అమలులోనున్న పగుపు వ్యయము భరించెడి గ్రాంటు-ఇన్-ఎయిడు పద్ధతే కొనసాగుచుండా, అంతకంటె ఎక్కువ గ్రాంటును మంజూరు చేయుటకు ప్రభుత్వమువారు సిద్ధముగా నున్నారు. ఈ గ్రాంటునకుగాను ఆయవ్యయపట్టికలో ఏర్పాటు చేయబడగలదు.

ఈ రాష్ట్రమందలి విద్యార్థులలో హిందీలో వ్యవహారజ్ఞానము నభివృద్ధిచేయుటకు ప్రభుత్వమువారి పైనిర్ణయములు తోడ్పడగలవని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు.

పడమటిరంగమున బురద

(*)

వైనుప్రాంతమునమాత్రంయుద్ధం

పారిసు, ఫిబ్రవరి 20:—

నీడకి తూర్పున జర్మనులదాడి ఒకటి విఫలమయ్యెను. ఇతరచోట్ల కొద్దిగ యుద్ధం జరుగుచున్నది.

యుద్ధరంగమునందంతను వానదురవగనున్నది. అందుచే యుద్ధం జెనకపడింది. వైనుప్రాంతములంగు అపుడపుడు తుపాకులు ప్రేలుచున్నవి; గాని తక్కినచోట్ల శాంతముగనున్నది. ఇతర ప్రాంతములందు రెండుచోట్ల జర్మనులు తగిన ఫిరంగిబలములేక చేసినదాడులు విఫలమయినవి.

బ్రిటిషు స్ప్రెంచినౌకలు నిన్నను చాలజలతర్గములను ఎదుర్కొన్నవి. కాని ఫలితమేమో తెలియలేదు.

నిన్నను తెలుపబడిన మాటుగనున్న శత్రువులవలలో చిక్కుకున్న రెండుసైనికుల మోటారులు యుద్ధరంగమునకుపోవుచు, బారికిప్పి తటస్థరాజ్యములోనుండి సరాసరి జర్మను శిబిరములో ప్రవేశించినవని తెలియుచున్నది. జర్మను కావలాసైనికులు లారీలపై మరఫిరంగులుకొట్టి చేతి బాంబులుకూడవేసిరి. (రూటరు)

ఇరాకు మంత్రివర్గం రాజీనామా

బాగుడాదు, ఫిబ్రవరి 20:—

ప్రధానమంత్రి జనరలు నూరి సయ్యదుగారు రాజీనామా నిచ్చిరి.

రషీదాలి గైలానిగారు క్రొత్తమంత్రివర్గమును నేడు రాత్రి ఏర్పాటు చేయుదురు. (రూటరు)

ఆంథోనీ ఈడెనుగారు

లండనుకు తిరిగివచ్చుట

లండను, ఫిబ్రవరి 20:—

ఆంజకు సైన్యములకు స్వాగతమిచ్చుటకు గాను సన్నిహిత ప్రాచ్యదేశమునుచెల్లి డొమినియన్సు కార్యదర్శి ఆంథోనీ ఈడెనుగారు నిన్న లండనుకు తిరిగివచ్చిరి.

పదిదినముల పర్యటనములో ఆయన 6000 మైళ్లు విమానప్రయాణ మొనర్చెను.

ప్రయాణమంతా అత్యుత్తేజకమగు అనుభవమనిన్నీ, వారికి మూడు ముఖ్యభావాలు, ఆస్ట్రేలియా న్యూజిలాండు సైన్యములచాలాగొప్పగా నున్నవనిన్నీ, 2. ఈవిధంగా సామ్రాజ్య ఐక్యతకన్నులకు కట్టునట్లు ప్రదర్శించుటవల్ల మధ్య ప్రాచ్యదేశమునందును, ప్రపంచమంతటను మంచి అభిప్రాయము కలిగించినదన్నీ, 3. బ్రిటను యొక్క మిత్రదేశము ఈజిప్టుకి పూర్వకముగ సహకారపడుచున్నదనిన్నీ, తోచినవన్నీ నిన్న వచ్చిన తర్వాత ఆంథోనీ ఈడెనుగారు తెలిపిరి.

పలసరాజ్యముల సైన్యంగూర్చి కామన్సుసభల తెల్పుట

నేను ఆంథోని ఈడెనుగారు, ఈజిప్టునుండి తిరిగివచ్చినాక కామన్సుసభలో ఉపన్యసించినపుడు హర్షధ్వనులు చాలగెను. "ఈ సభవారి తరపున ఆస్ట్రేలియా, న్యూజిలాండు సైనికులకు స్వాగత మొసంగ వెడలితి ఆసైన్యములు చేరువ ప్రాచ్యదేశములకువచ్చు బ్రిటిషు సామ్రాజ్యము యొక్క ఐకమత్యమునకు నిదర్శనముగ నున్నది. వారి ధైర్యస్థయిర్యము ప్రశంసార్హములు, ఈ జిప్టు ఆ సైన్యమునకు అతిథ్యమొసంగినందు యీదేశము తరపున కృతజ్ఞత దెల్పుచున్నాను.

"నేనచట భారతీ సైన్యమునుగూడ చూచి రాజుగారి సందేశము వారి కందజేసితిని.".

(రూటరు)

ఇటలీకి ప్రత్యేకకార్యము లేల?

కామనుభలో ప్రశ్న

లండను, ఫిబ్రవరి 20:—

గత మూడువారములందు 16 ఇటలీ స్టీమరులు జర్మనీబొగ్గును లీకొరకు రాటరుడామువద్ద స్టీమరులలోనికి క్రించుచున్నవి. వాటిపై నిషేధాజ్ఞ ఏల పలు జరుపలేదని కార్మికపక్ష సభ్యుడు పి. నులి గారు అడుగ, తటస్థులకు ఎక్కువ యిబ్బందిలేకుండజేయుటే ప్రభుత్వమువారి యుద్దేశము, ఇటలీ వేరొకచో బొగ్గు సంపాదించుకొంత వ్యవధి ఒసంగబడెనని యు, అవ్యవధిలో ముగియనున్నదనియు క్రొనుగారు, కార్యదర్శి శాఖామంత్రి తెలిపెను. (రూటరు)

టర్కీ ఇంజనీరుల సహాయం

బెర్లిను, ఫిబ్రవరి 20:—

10 మంబ్రిటిషు సైనికదళపు ఇంజనీరులు పేడ్రియాను (టర్కీ-) నకు గతవారం వచ్చిరని సోఫియాండి వార్త వస్తెను. అచటి కట్టడముల నిర్మాణములకు తోడ్పడుచున్నారు. బ్రిటిషు స్త్రీయులు ట్రైయిట్సువద్దగూడ అటే పనికొరకుచ్చియున్నారు. (రూటరు)

రష్యాలేనను జర్మనీ వాపసుచేయుట

లండను, ఫిబ్రవరి 21:—

ఉక్రేను జాతీయనాయకులు టైదీలుగా నున్నవారి కొందరిని జర్మనీగవర్నరు ఒప్పంబడిన వనుచు జర్మను అధికారులు దమ్యాకు ఒప్పగించి వారిని పోలిషు పడియోవార్తా దెల్పుచున్నది. ఈ టైదీలు ఆదిని రష్యాప్రభుత్వంవారు కక్షుగా వాపసుచేయబడిన వారిలో కొందరిని ప్రభుత్వం సంధ్యప్రేల్చి చంపెను.

ఆల్టుమార్కు ఉదంతము :

నార్వే అధికారులు తమధర్మం నిర్వర్తింప లేదు

కామన్సుసభలో ఛాంబర్లేనుగారి విమర్శ

బ్రిటిషు ప్రధాని వ్యాఖ్యకు ఖేంచి, డచ్చి ఆమోదము

ఆల్టుమార్కు కెప్తానుగతి ఏమై ఉండేది?

(రూటరు)

లండను, ఫిబ్రవరి 20:—

ఆల్టు మార్కునుండి బ్రిటిషు ఖైదీలను విడిపించుటను "ఈ ప్రశంసనీయమైన చర్య" అని బ్రిటిషు ప్రధాని కామన్సు సభలో వర్ణించినప్పుడు గొప్ప హర్షధ్వనులు చెలరేగినవి. ఆజర్మను నావనుండి 299 మంది బ్రిటిషు నావికులు తప్పించుకొనుట వరకు జరిగిన సందర్భములను పరికించిరి.

ఈ ఖైదీలు జర్మను నౌకాదళ సరఫరా నౌవలో 8 మాసాలకు పైగా యిరుకు స్థలమున ఖైదుచేయబడి యుండిరని ఛేంబర్లేనుగారు చెప్పిరి. ఈ సాహస వ్యవహారమున పాల్గొన్న నౌకోద్యోగుల వద్దనుండి నిందువార్తల కొరకు బ్రిటిషు ప్రభుత్వమువారు ఎదురుజూస్తున్నారు. ఈలోగా గ్రాఫ్‌స్పీ చేముంచబడిన నావల ఉద్యోగులు మనుష్యులు చాలా కాలము బాధలు పడిన తర్వాత విడుదులైనందుకు తమ సంతోషమును ప్రభుత్వముతో బాటు ఈ సభవారును తెలుపగోరెదరని నేను భావిస్తాను. (హర్షధ్వనులు) రాజ నౌకాదళము తన చరిత్రకు చేర్చిన ఈ ప్రఖ్యాతాంశమునకు హృదయముగా ఆదరమును అభినందించుచు తెలనని సభవారు కోరెదరని నా భావము.

కోటుగారి ఉపన్యాసంపై వ్యాఖ్య

"ఫిబ్రవరి 17న హాలిఫాక్సు ప్రభువుగారికి నార్వే తొలి ఆక్షేపణను అందజేసినది. అది తప్పు. నార్వే ప్రభుత్వము నుండి వేరే అధికారయితే ఉత్తరము మాకు రాలేదు. అయినా, నిన్నరాత్రి స్ట్రార్టింగు (నార్వే పార్లమెంటు) లో కోట్‌గారు చేసిన నిందు ప్రకటనను పత్రికలలో నేను చూచాను. తక్షణమే దానిమీద నేను కొంత వ్యాఖ్య చేయగోరుచున్నాను. (హర్షధ్వనులు.) వారు చెప్పిన దానిని బట్టి నార్వే ప్రభుత్వమువారి శర్య కొరకు-- అలసత-అర్థము చేసుకొనుట మరిత కష్టమగు చున్నదని నేను చెప్పవలసియున్నది. (హర్షధ్వనులు) ఆల్టుమార్కును నార్వే అధికారులు ఏదో కొంత తనిఖీ కేసారని మేము ఊహించుచుంటిమి. ఆ నాటపై బ్రిటిషు ఖైదీలుండిన సంగతి బయలు పడనట్టుగా ఈ తనిఖీ అతి అశ్రద్ధగా జరిగినదని మా ఫిర్యాదు. అసలు ఆ జర్మను నావను ఏమాత్రంకూడ తనిఖీ కూడ చేయలేని ఇప్పుడు తెలుస్తున్నది." నిఆ పలికి, ఛాంబర్లేనుగారు కోట్‌గారి ప్రకటనను సంక్షేపంగా తెలిపి ఇట్లనిరి. ఆల్టుమార్కు యుద్ధనావగా పరిగణింపబడి, జర్మను రాజ్యపతాకమును ధరించియుండినది గాబట్టి, సోదా చేయుటకు కోరగూడదని నార్వే అభిప్రాయమైనట్లున్నది. బెర్లెనులోని ప్రధాన నౌకోద్యోగికి మాత్రం పూర్తిగా తృప్తికలగలేదు. తర్వాత ఆల్టుమార్కు ఆగినదిగని తనిఖీచేయబడుటకు ఒప్పకోలేదు. నార్వే సింధనలను ఉల్లంఘించి నార్వే దేశ సముద్రములో ఆల్టుమార్కు తన వెర్లెసు ఉపయోగించినా, సంచెంపణిగి, క్షమాపణ అంగీకరించుటకన్న నార్వే అధికారులు మరియేయికర చర్యతీసుకొంటట జరుగలేదు. బెర్లెనులో సరియైన పరిశోధన జరుగుటకుగాను నార్వే బ్రిటిషు సమష్టిగాడ్డ సూచింపబడినదని జ్ఞాపకముండును. (హర్షధ్వనులు) ఈ సూచన నిరాకరింపబడినది. ఆల్టుమార్కును సోదాచేయడానికి వెళ్లిన బ్రిటిషుజట్టుతోకూడా వెళ్లడానికి నార్వే ఉద్యోగి నిరాకరించెను. అందువల్ల, ఒకసారి గారు, మూడు నాలు మారులు నార్వే అధికారులు వ్యవహారము సరిగా పరిశీలన పనిని చేయక తప్పినారు. ఇనిరాకరణల తర్వాతనే, బ్రిటిషునావలు ఆల్టు మార్కు మీద చర్యతీసుకొనినవి. అంతవరకు మిచేయలేదు. బ్రిటిషు నావలు అలాచేయకుండినో, ఏవిధమైన ఆటంకము ఆక్షేపణలేక, సందర్భములనరించి ఏవిధమైన విచారణలేక, ఆల్టూమార్కు ను జర్మనీకి పోనిచ్చి ఉందురు.

ఖైదీలున్నసంగతి తెలియదా?

"ఆల్టుమార్కు లో బ్రిటిషు ఖైదీలున్న సంగతి నార్వే అధికారులకు తెలియదని కోటుగారు స్పష్టపరచినట్లు నేను గమనిస్తున్నాను. అనేక వారాలకు ముందు ఈసంగతి ప్రపంచ పత్రికలన్నింటిలో ప్రచురింపబడినదానినిబట్టి కోటుగారిమాట ఆశ్చర్యకరమైనదని భావింపక తప్పదు. ఆదేశ సముద్రమును జర్మను నౌకాదళము వినియోగించే విధమును నార్వే అధికారులు బొత్తు ఉపేక్ష చూపించారని యీసందర్భములలో యింపకతప్పదు. అలాంటి ఉపేక్ష జర్మనుజట్టుల కలిగినదైనా ఒకతటస్థదేశము యుద్ధ కక్షదేయినా మాపట్ల చురుకుగా నిష్పక్షపాతముగార్వర్తించవలసిన విధికి విరుద్ధముగా నున్నదని బ్రిటిషు ప్రభుత్వమువారి అభిప్రాయము. కోటుకు తెలిపిన అభిప్రాయము బట్టి విశాల సముద్రములలో పట్టువదుటకు తప్పించుకొని, బ్రిటిషు ఖైదీలను జర్మనుజైలు మకాముకు తీసుకవెళ్లుటకు గాను బందలకొలదిమైళ్లు నార్వేదేశ సముద్రమును ఒక జర్మనునావ వినియోగించుట నార్వేప్రభుత్వ దృష్టిలో ఆక్షేపణీయమైనది ఏమీలేదట్లున్నది. బ్రిటిషుప్రభుత్వమువారు అంతర్జాతీయ న్యాయమును అర్థముచేసుకొనే విధమునకును, దీనికిని తేడా ఉన్నది. అది తటస్థ సముద్రాలను జర్మను యుద్ధనావలు దుర్వినియోగము చేయుటను నక్రియ మెనర్చుననియు, బ్రిటిషుప్రభుత్వము ఏసందర్భములలోను అంగీకరింపజాలని స్థితిని ఏర్పరుస్తుందని బ్రిటిషు ప్రభుత్వమువారి అభిప్రాయము. (హర్షధ్వనులు), అని ఛాంబర్లేనుగారు పల్కిరి. ప్రతిపక్ష కార్మిక సభ్యుడును, పూర్వం కార్మిక ప్రభుత్వములో అడ్మిరాల్టీ మొదటి ప్రభువుగా నుండిన అలెగ్జాండరుగారు మాట్లాడుచూ, ఛేంబర్లేనుగారి ప్రకటన స్వరూపము, వివరములపట్ల సంతోషము తెలిపిరి. ఖయిదీలుగాక ముందు ఈదేశయుతరపున అతిసాహస ధైర్యకార్యములు చేయుచుండి, ఇప్పుడు క్రూరనీచనిర్బంధమునుండి రక్షింపబడిన మూడువందలమంది బ్రిటిషునావికులను రాజకీయదళము విడిపించుట తమకును సంతసమని వారు కార్మిక ప్రతిపక్షము తరపున తెలిపిరి.

ప్రభువులసభ

కామన్సుసభలో ఛేంబర్లేనుగారుచేసిన ప్రకటనలాంటిదే ప్రభువుల సభలో స్టాను హోపు ప్రభువుగారు చేసినప్పుడు ఆఖరున అపూర్వమైన అత్యంతహర్ష ధ్వనులు ప్రతిధ్వనించినవి.

ప్రభువుల సభలో కార్మిక పక్షము తరపున స్ట్రాబోల్గీప్రభువుగారు నౌకాదళచర్యకు సంతోషము తెలిపారు. నాజీ సముద్ర దొంగతనము వల్ల ఏమాత్రం సాటుగూడా లేకుండ హత్యజేయబడుచున్న నార్వే వర్తక నావికుల పట్లను, నార్వే ప్రజల పట్లను గొప్ప సానుభూతి తెలిపిరి. ఆల్టుమార్కులోని ఖైదీలు అన్యాయంగా ఖైదు చేయబడిరనిన్నీ, వారి నావలు అన్యాయంగా ముంచబడినవనిన్నీ స్ట్రాబోల్గీ ప్రభువుగా రనిరి.

బెర్లెనువ్యాఖ్య

బెర్లిను, ఫిబ్రవరి 20:—

"ఆల్టుమార్కుమీద పనిప్రాయమైన దెబ్బయొక్క ప్రధానోద్దేశము రాజకీయమైన దని కామన్సు సభలో ఛేంబర్లెనుగారి ప్రకటన రుజువు చేయుచున్నది." అని అధికార జర్మనువార్తా సంఘము చెప్పుచున్నది. "నార్వే తాటస్థ్యమును బుద్ధిపూర్వకంగా భంగ మొనర్చుటే గాక, ఆ తాటస్థ్య విధానమునుండి నార్వేను త్రిప్పుటకు బ్రిటను పన్నాగములు చేయుచున్నది. నార్వే నౌకాదళమును ఛేంబర్లేను అభిశంసించుటద్వారా ఇంగ్లండు ఇప్పుడు తటస్థులసహాయమును బహిరంగముగా కోరుచున్నదనిన్నీ ఆ సహాయము లేనిదే యుద్ధమునందు అపజయ మొందగలదని స్థిరించుచున్నదనిన్నీ తేలుచున్నది. అనికూడా చెప్పుచున్నది.

ఆల్టుమార్కు కెప్తాను ప్రసంగము

జర్మను అధికార వైర్లెసుమీద ఆల్టుమార్కు కెప్తానుడో గారు ప్రసంగిస్తూ, తన ముందు భాగము సేలకు అంటుకొని ఆల్టుమార్కు పడియున్నదనిన్నీ, దాని తెడ్డువిరిగి పోయినదనిన్నీ ఒక బ్రాంపెల్లరు చెడిపోయినదనిన్నీ తెలిపెను. మేము నావను విడిపించడానికి ప్రయత్నించి, అతర్వాత ఏమి చేయాలనో ఆలోచిస్తాము, అని అతడు అనెను.

ఆల్టుమార్కుపై దాడిని వర్ణించి, "ఇంగ్లీషు వారు దానిని పట్టుకొని తీసుకొని వెళ్లకుండ వీలులేకుండ దానిని గుట్టలమీదలమీదికిదడిచేటట్టు నేనుఆల్టుమార్కును నడిపించాను" అని కెప్తానుడో పలికెను. ఆల్టుమార్కులో కొన్ని పిస్తోళ్లు ఉండినవని అతడు ఒప్పకొనెను గాని, అవి ఎప్పుడును ఉపయోగింపబడ లేదనెను.

పారిసు వ్యాఖ్య

పారిసు, ఫిబ్రవరి 20:—

నార్వేదేశ సముద్రమును జర్మనులు దుర్వినియోగ మొనర్చుటగురించి ఛేంబర్లేనుగారుచేసిన ప్రస్తావనలపట్ల ఇక్కడి విజ్ఞబృందములు సంతోషము తెలుపుచున్నారు.

జర్మనులు ఆ సముద్రమును వినియోగించుట విషయంలో ఆల్టుమార్కు ఉదంతము పెద్ద సర్చిలైటువేసినట్లయినదనియు, ఈ సముద్రలను మిత్రమండలి కంట్రోలునుండి తప్పించుకొనుటకు కృత్రిమ రక్షణగా గాని, సముద్ర దొంగలోకమునకుగాని జర్మనులు వినియోగించు నంతవరకు, నార్వే అధికారుల అలసత్వమువలన భంగపడుచున్న తమ క్షేమలాభాలను రక్షించుకొనుటకు బ్రిటిషు, ఫ్రెంచి నౌకాదళములు అవసరమైన అన్నిచర్యలు తీసుకొనునియు గట్టిగా తెలుపబడుచున్నది.

డచ్చి ఆమోదము

ఆంస్టర్డాం, ఫిబ్రవరి 20:—

ఆల్టుమార్కు ఉదంతము గురించి ఛేంబర్లెను గారు కామన్సుసభలో చేసిన ప్రకటన ప్రధానాంశమును డచ్చి రాజకీయ వర్గములు ఆమోదించుచున్నవి. నార్వే తాటస్థ్య భంగమును సమర్థింపలేకపోయినా, బ్రిటిషు యుద్ధనావలు తీసుకొన్న చర్యకు కారణములు బాగా అర్థము చేసుకొనబడినవి. నికరమైన తాటస్థ్యవిధానము ననుసరింపగోరు ఏదేశంగాని నార్వేవలె అలసతగా నుండుట ప్రమాదకరమని భావింపబడుచున్నది.

ఆల్టుమార్కు కెప్తానుగతి ఏమైయుండేది?

లండను, ఫిబ్రవరి 20:—

ఆల్టుమార్కు కెప్తాను బ్రిటిషు డిస్ట్రాయరు కొసాకును తనవానా ఇనపముక్కతో ముంచడానికి ప్రయత్నించాడని జర్మను వైర్లెసులో ఒప్పుకొనిన దానిపై వ్యాఖ్యచేస్తూ, గత మహాసంగ్రామములో ఒక జర్మను జలాంతర్గామిని అలాగ చేశాడనే నేరం క్రింద కెప్తాను ప్రేయటును జర్మనులు ఉరితీయుట గురించి ఒక అధికార ప్రకటన జ్ఞాపకం చేస్తున్నది. జర్మను న్యాయానుగుణ్యం గానే, అలాంటి గతిని ఆల్టుమార్కు కెప్తాను అదృష్టకీత్యా తప్పించుకొననని అందులో చెప్పబడినది.

నార్వేబ్రతికికి లొంగలేదట

ఆస్లో, ఫిబ్రవరి 20:—

"నార్వేప్రభుత్వము ఎవరిబెదిరికిని లొంగలేదు" అని కోటుగారు ఛాంబర్లేనుగారి ప్రకటనపై వ్యాఖ్యచేస్తూ పలికిరి.

ఇతర సందర్భములలోవలెనే ఇప్పుడును అంతర్జాతీయ న్యాయమున కనుగుణ్యంగా ప్రవర్తించుటకు మాత్రమే నార్వేప్రభుత్వము ప్రయత్నించినదని కోటుగారనిరి 'ఆల్టుమార్కు' యుద్ధనావగా పరిగణింపబడవలెను. అందువలన సోదాచేయుటకు నిరాకరించు హక్కు దానికుండెననిగూడ ఆయన చెప్పెను.

నౌకా విఘాతములు

మూడు బ్రిటిషు స్టీమరులు మునిగినవనుట

బ్రిటిషువారు లేదనిరి

ఉత్తరసముద్రమున విమానాలు చాల నష్టపరచినవి

బెర్లిను, ఫిబ్రవరి 21:—

జర్మను ప్రభుత్వవార్త యిట్లు గలదు:— ఇంగ్లాండు, స్కాట్‌లండు తూర్పుతీరమునందు, షెట్లండు దీవులపైని జర్మనునిమానములు కాపలా సంచారములు చేయుచు. రెండు మూడుగంటల తొలగించు బ్రిటిషు స్టీమరులను, ఒక వర్తక నౌకను ముంచివేసినవి.

లండను, ఫిబ్రవరి 20:—

పై వార్త నిజమని యిక్కడ ఎవ్వరు రూఢిగ చెప్పలేరు. ఒక చేపలుపట్టే పడవను కొట్టెరని తెలియుచున్నది.

నార్దంబరులాండు, నార్ఫోకు, నింకోలను మైరు, సఫోకు తీరములందు మధ్యాహ్నము శత్రు విమానములు స్టీమరులపై బాంబులు వేసినవి. స్టీమరుల ఆర్తనాదము సందేశము నార్ఫోకు తీరం వాయువార్తాహరులకు వినిపించెను. ఎసెక్సు ఆగ్నేయ దిక్కున విమానదాడి హెచ్చరికలు చేయబడెను.

స్కాటులండు ఈశాన్యదిక్కున నిన్నను కొన్ని ట్రాలరు స్టీమరులపై శత్రుదాడి జరిగెను. కాని ఎంతనష్టము వచ్చెనో తేలియదు. ఆర్. ఎ. ఎఫ్ విమానాలు శత్రువిమానములను వెంట పెట్టినను దొరకలేదు.

ఈవారం 20 స్టీమరులు

18, 19 తేదీలో అనగా యీవారమునందు మొత్తం 20 స్టీమరులు మునిగిపోయినవి (86077 టన్నులు) అందు 15 బ్రిటిషువారివి 5 (39276 ట) తటస్థరాజ్యములవి 15 (46801 టన్నులు).

నార్వేస్టీమరు మునుగుట

ఓస్లో, ఫిబ్రవరి 20:—

"హాక్" అను 1300 టన్నుల నార్వేస్టీమరు 17 గురు నావికులతో గూడ తప్పిపోయినది.

కోపెనుహాగను, ఫిబ్రవరి 20:—

స్లీపిరరు అను డేనిషుస్టీమరు గురువారం సాయంకాలం మునిగిపోయిన దానిలోని నావికులు 7 గురు ఆర్గురు గ్రీకుప్రయాణీకులు నేడు బ్రిటిషు రేవులో చేరినట్లు వార్తవచ్చెను.

నిన్నను వార్తలలో టార్పెడో దెబ్బవలన ఉత్తర అట్లాంటికు సముద్రమందు రెండు ముక్కలయిన స్టీమరు "ఇంపీరియల్ ట్రాన్సుపోర్టు" అను 8022 టన్నుల స్టీమరని తెలిసెను. అందు యిరువురు మునిగిపోయిరి.

(రూటరు)

"టీనుస్టెడు" ఐర్లాండు చేరువ ముంచబడెను

లండను, ఫిబ్రవరి 21:—

"టీంస్టెడు" అను నార్వే స్టీమరు ఐర్లాండు పడమటి తీరమున ఫిబ్రవరి 15 వ తేదీన టార్పెడోతో ముంచబడెను. అందలి నావికులు 11 గురు ఒక మోటారుబోటులో ఐదురోజులు ప్రయాణంచేసి నిన్నను ఐరులాండు పడమట దీవియందు చేరిరి. మిగిలిన 13 గురు చనిపోయిరి. గత బుధవారం రాత్రంతయు ఒక జలాంతర్గామి "టీంస్టెడును" వెంటాడి మరునాడు నిలువమని ఉత్తరువు చేసెను. నావికులు దిగి స్టీమరును విడచిపొమ్మని లాయడ్సు కంపెనీ జాబితాలో "టీంస్టెడు" అను పేరులేదు.

(రూటరు)

వెస్టు ఇండీసు రాయలు కమీషను నివేదిక

బ్రిటను కాలనీలఅభివృద్ధి

సంవత్సరమునకు 50 లక్షలపౌనులు ప్రత్యేకింపబడును

కామన్సు సభలో కాలనీలమంత్రి ప్రకటన

లండను, ఫిబ్రవరి 20:—

వెస్టు ఇండీస్ రాయల్‌కమీషనువారి సూచనల ననుసరించి బ్రిటిష్‌కాలనీల అభివృద్ధికై సంవత్సరమునకు 50 లక్షల పౌనులచొప్పున 10 సంవత్సరములవరకు వ్యయపరుప బ్రిటిష్ ప్రభుత్వంవారు తీర్మానించుకొని రని నేటిదినము కాలనీల మంత్రి మాల్కాము మాక్డనాల్డుగారు కామన్సు సభలో ఒక ప్రకటన గావించిరి.

రాయనుకమీషను సూచనలు

వెస్టు ఇండీస్ రాయలు కమీషన్‌వారు తమ నివేదికలో ఈ క్రింది సూచనలు గావించిరి:—

(1) 20 సంవత్సరములకాలము సంవత్సరమునకు 10 లక్షల పౌనులను ప్రత్యేకించి ఈ మొత్తమును వెస్టుఇండీసు కాలనీలలో విద్యావ్యాప్తి ఆరోగ్యాభివృద్ధికార్మికుల క్షేమము మున్నగు కార్యములకై వ్యయపరుపవలెను. ఈ కార్యములను జరుపుటకు ప్రత్యేకముగ ఒక సంస్థను ఏర్పరుపవలెను.

(2) ప్రభుత్వ కార్మికశాఖలయందు పని చేయుచున్నవారు ఈస్టుఇండియా సమస్యల విషయమై ప్రత్యేకపరిశ్రమ యొనర్చినవారుగ నుండవలెను. ఈ శాఖలో కొన్ని ఉద్యోగములను స్థానికజాతులవారికే ఇచ్చుటకు లాభకరమను విషయమును కాలనీల ప్రభుత్వములు దృష్టియందుంచుకొనవలెను. ఈ స్టు ఇండియా జాతులకు చేరినవారికి ప్రభుత్వోద్యోగములు అధికముగ యిచ్చు విషయమై ప్రభుత్వములు తగుశ్రద్ధ చూపవలెను.

(3) ఈస్టు ఇండియా జాతుల వివాహములు సక్రమమైనవని అంగీకరింపవలెను.

(4) తమ సాంఘిక సంప్రదాయముల ననుసరించి హిందువులు దహనకార్యము లొనర్చు విషయమై ఎట్టి ఆటంకము లుండకూడదు.

(5) ఫెడరేషను యేర్పరచుట రాజకీయదర్శనముగ నుండవలెను గాని ఫెడరేషను యేర్పడుటవల్ల వెస్టు ఇండీస్ సమస్యలన్నియు పరిష్కారము కావని కమీషనువారు అభిప్రాయపడుచున్నారు.

ప్రభుత్వ ప్రకటన

వెస్టు ఇండీసు రాయలు కమీషనువారు పంపిన నివేదికపై ప్రభుత్వమువారు తమ కాలనీల విధానమును వివరించుచూ ఈ క్రింది ప్రకటన గావించిరి:—

రాయలు కమీషనువారి సూచనల ననుసరించి వెంటనే తగుచర్య తీసికొనవలయునని ప్రభుత్వమువారుద్దేశించుచున్నారు. ఆరోగ్యము గృహవసతులు మున్నగు కార్యములకై వెంటనే పనులు ప్రారంభించుటకు 35 వేల పౌనులు ప్రత్యేకింపబడును.

కాలనీల అభివృద్ధి

20 సంవత్సరముల కాలము సంవత్సరమునకు 10 లక్షల పౌనులు కాలనీల అభివృద్ధికై ప్రత్యేకింపవలయునని ప్రభుత్వమువారు సూచించుచున్నారు. ఇట్లుగాక 10 సంవత్సరములకాలము సంవత్సరమునకు 50 లక్షల పౌనులు ప్రత్యేకింప ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. కాలనీల అభివృద్ధికి అవసరమగు మూలవ్యయము, వ్యవసాయవిద్య ఆరోగ్యశాఖలకు అగు సామాన్య వ్యయము ఈ మొత్తమునుండి తీసికోబడును. అన్ని కాలనీలు, మాండేటరి రాజ్యముల అభివృద్ధికి ఈ మొత్తము వినియోగింపబడును కాలనీల రిసర్వుకొరకు సంవత్సరమునకు 5 లక్షల పౌనులు ప్రత్యేకింపబడును. ఈమొత్తము చాలదని తోచిన, దీనిని అధికముచేయు విషయమై ప్రభుత్వమువారు ఆలోచించెదరు. కాలనీల ఆర్థికాభివృద్ధి విషయమై ప్రత్యేకశ్రద్ధ వహింపబడును. ఈకార్యములను నిర్వహింప ప్రత్యేకసంస్థ ఏర్పరుపబడును. ఈ సంస్థకు బ్రిటిష్ ప్రభుత్వమువారు తగుసలహా యొసగుచుండెదరుగాని ఖర్చు విషయమై సంపూర్ణాధికారములు స్థానికశాసన సభలకే యుండును-అని ప్రభుత్వప్రకటనయందు సూచింపబడెను.

కామన్సుసభలో చర్చ

లండను, ఫిబ్రవరి 20:—

నేటిదినము కామన్సుసభలో వెస్టు ఇండీస్ రాయలు కమీషనుపై ప్రభుత్వమువారి నిర్ణయములను వివరించుచు మాల్కాం మాక్డనాల్డుగారొక ప్రకటన గావించిరి. యుద్ధమువల్ల వ్యయము అధికమైనను కమీషను సూచనల ననుసరించి వెంటనే తగు చర్య తీసికొన ప్రభుత్వమువారు నిశ్చయించుకొనుటవల్ల వెస్టు ఇండీస్ ప్రజలకు కొంత సంతృప్తికలుగగలదని,మాక్డనాల్డు గారు సూచించిరి.

కార్మిక సభ్యుడు క్రీబిజోన్సుగారు మాట్లాడుచు రాయలు కమీషనువారి నివేదికలో కొన్ని భాగములను మాత్రమే ప్రభుత్వమువారు ప్రకటించిరనియు, నివేదిక పూర్తిగ ప్రకటింపబడకుండుట ఆశ్చర్యకరమనిని, కాలనీలపరిపాలనను మిసు అసంతృప్తికరముగ నున్నదని కమీషను వారు తమ నివేదికయందు సూచించిరనియు ఈ కారణమువల్ల ప్రభుత్వమువారు నివేదికను పూర్తిగ ప్రకటించలేదను అభిప్రాయము వ్యాపించుచున్నట్లు క్రీబిజోన్సుగారు చెప్పిరి.

దీవుల వివరములు

వెస్టుఇండీస్ అనగా వెస్టు ఇండియా కాలనీలు. ఇందు బ్రిటిషు గయాన బ్రిటిష్ ఆండురూస్, జమైకా త్రినిడాడు బార్బడాస్, బలీవర్డ్వీపములు లీంబువర్డ్వీపములు చేరియున్నవి. ఈ ద్వీపములు ఉత్తర దక్షిణ అమెరికాల మధ్యనున్న అట్లాంటికుసముద్రమునం దున్నవి ఈ కాలనీలు అన్ని ఒక్కటయినచో దాదాపు 2500 మయిళ్లపొడుగున నున్నవి. వీటి అన్నిటిలోను జనసంఖ్య 25 లక్షలు మాత్రమే. అన్నిటిలోకి పెద్దది జమైకా జనసంఖ్య 10 లక్షలు త్రినిడాడు జనసంఖ్య 5 లక్షలు బార్బడాస్ జనసంఖ్య 1 లక్ష. ఈదీవులు అన్నియు చిన్నవి యైనందానికి ఒకటి దూరముగ నున్నందున రాకపోకలు సౌకర్యములు తక్కువగనున్నవి. రాజ్యాంగవిధానము కూడ ఒక్కొక్క దీనికి ఒక్కొక్క విధముగ నున్నది.

ఈ దీవు అన్నిటియందును చక్కరపంట ప్రధానమైనది.

త్రినిడాడులో నూనె, కోకో జమైకాలో అరటిపండ్లు పంట కూడ విస్తారముగ నున్నది.

కార్మికుల అశాంతి

ముఖ్యముగ జమైకా బార్బడాస్ త్రినిడాడు దీవులలో 1937 వ సంవత్సరము నుండి కార్మికులలో అశాంతి ప్రబలి యున్నది. ఈ దీవులలో కార్మికుల ఆర్థిక సాంఘిక పరిస్థితులు దుర్భరముగ నున్నవి. 1938 సంవత్సరము జూను 14 వ తేదీన కామన్సు సభలో వెస్టు ఇండీస్ కార్మికుల ఆర్థిక సాంఘిక పరిస్థితులను గురించి విచారించుటకు ఒక రాయలు కమీషనునియమించుటట్లు కాలనీల కార్యదర్శి మాల్కాము మాక్డనాల్డుగారొక ప్రకటన చేసిరి.

లాయడు జార్జిగారి వివరణము

పార్లమెంటు సభలో ఈ విషయమై జరిగిన చర్చ సందర్భమున లాయడు జార్జి గారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

నేను కడచినసంవత్సరము జమైకా ద్వీపములందు పర్యటన మొనర్చితిని. ఈ ద్వీపములన్నియు మాలపల్లెలుగ నున్నవి. అందు ముఖ్యముగ అమెరికా ఖండమునన్న మన సామ్రాజ్య భాగము ఒక పెద్ద మాలపల్లెగ నుండుట అవమానకర మనిరి.

మాక్డనాల్డుగారు మాట్లాడుచు ఈ ద్వీపములందలి కార్మికుల ఆర్థిక సాంఘిక దుస్థితిని అంతమొందింప ప్రభుత్వమువారు తగు కృషి సలిపెదరని వాగ్దాన మొసగెను.

రాయలు కమీషను నియామకము

రాయలు కమీషనుకు సూయసుప్రభువుగారు అధ్యక్షులుగ నియమింపబడిరి. సర్ వాల్టరు సిట్రీను, యం. పి. సర్ రిజినాల్డు స్టడ్సు, రాల్పు అస్టను యం. పి. సి. డెకు రాత్కిన్ క్రాడి, మార్గనుజోన్సు యం. పి. ప్రొఫెసరు ఇంగ్లా, హెడ్ హెండర్సను, సర్ పర్సుమాకినను, డాక్టరు మేరిబ్లాక్ లాకుగార్లు సభ్యులుగ నియమింపబడిరి. వీరు 1938 సంవత్సరము అక్టోబరులో వెస్టు ఇండీస్ స్థితులపై ప్రయాణమై విచారణ ప్రారంభించిరి.

రుమేనియా పెట్రోలు నిషేధము

ప్రభుత్వఉత్తరువు

బుకారెస్టు, ఫిబ్రవరి 20:—

విమానాలకు ఉపయోగపడే మంచిరకం పెట్రోలు విదేశాలకు ఎగుమతి చేయరాదని ప్రభుత్వమువారు నిషేధాజ్ఞ అమలుజరిపిరి.

లండనువ్యాఖ్య

లండనువార్త దీనిగూర్చి యిట్లుగలదు:—

కొంతకాలంనుండి యీ మంచిరకపు పెట్రోలు రుమేనియా నుండి ఎగుమతి అగుటలేదు. యుద్ధావసరములను బట్టి రుమేనియా విమానాలసంఖ్య హెచ్చుచేయుచున్నందున వాటికి అదేకపు పెట్రోలు సరిపోవును.

కాని యీ నిషేధాజ్ఞవలన రుమేనియాలోని ముతకచమురును శుద్ధపరచి పెట్రోలుగా కోటా ప్రకారం విదేశాలకు పంపుచున్న విదేశపు కంపెనీలకు గూడ ప్రతిబంధకము కల్గునని లండనులో అనుకొనుచున్నారు. (రూటరు)

అమెరికా మధ్యభాగం రక్షణ

అధ్యక్షుడు రూజువెల్టుగారు స్వయంగా చూచుట

న్యూయార్కు, ఫిబ్రవరి 20:—

అధ్యక్షుడు రూజువెల్టుగారు అమెరికా సంయుక్తరాష్ట్రములను విడిచినదినొమ్మట జరిగిన ప్రథమపితీ ఖరుల సభయందు తాను పెనామాకాల్వాప్రాంతములను, మధ్యఅమెరికా రక్షణ విధానమునుగూర్చి స్వయంగా పరిశీలించుటకు పసిఫిక్ సముద్రం ప్రయాణం చేసివచ్చితనని. అది కాల్వకు దూరపు అపాయం ఏదీలేకుండా చూచే ఉద్దేశంతో జరిగెను. (రూటరు)

ఫిన్లాండుయుద్ధం

రషియా విజయము

కోవిస్టో కోటలు రషియనుల స్వాధీన మగుట

హెలిసింకిపై బాంబులు

మాస్కో, ఫిబ్రవరి 20:—

మానరుహీం లైనయందున్న కోలిస్టాంగకోట దాని చుట్టునున్న కోటలు స్వాధీనపరచుకొనినట్లు రషియా సైనికాధికారులు ప్రకటించుచున్నారు.

ఇతర యుద్ధరంగములు

హెలిసింకి, ఫిబ్రవరి 20:—

ఫిన్లండు గల్ఫు మధ్యను డెర్వియామధ్యమున్న ప్రదేశమున రషియా ఫిన్లండు సేనలకు సంఘర్షణము జరిగినది గాని ఫిన్లండు సేనలే విజయము గాంచినవి. కెరిలియను ఇస్తుమసుకు తూర్పువైపున రషియాసేనలు ముందుకు నడవ ప్రయత్నించినవి గాని ఫిన్లండు సేనల దాడిని భరింపలేక పోయినవి. తైపాలివద్ద జరిగిన యుద్ధమున రషియాసేనలకే ఎక్కువ నష్టము కలిగినది. కపుమ్రాంతమున రషియాకారు స్వాధీనపరచుకొనిన ప్రదేశములు కొన్నిటిని ఫిన్లండు సైనికులు మరల స్వాధీనపరచుకొనిరి. ఫిన్లండు సైమానికులు రషియాసైనిక కేంద్రములపై దాడి పడతి బాంబులను వేసిరి. కపుమ్రాంతమున ఒక రషియా సైనికదళము శాలను వైపుల ఫిన్లండు సైనికులచే ముట్టడింపబడి యున్నదనియు, ఇప్పటికి ఈ దళము నందలి సైనికులు 5 వేలమంది మరణించిరనియు ఫిన్లండు అధికారులు ప్రకటించుచున్నారు.

వైమానికదాడులు

హెలిసింకి, ఫిబ్రవరి 20:—

నేటిదినముకూడ రషియా విమానములు ఫిన్లండునగరములపై దాడిచేయగ బాంబులను వేసినవి కాని 7మంది మాత్రమే మరణించిరనియు 6మందికి గాయములు తగిలినవనియు 6 రషియా విమానములు ధ్వంసము చేయబడినవనియు ఫిన్లండు అధికారులు ప్రకటించుచున్నారు.

హెలిసింకిపై బాంబులు

నేటిదినము హెలిసింకిలో 6 పర్యాయములు శత్రువిమానముల దాడి హెచ్చరికలు గావింపబడెను. టర్కునుండి హెలిసింకికివచ్చు పైలటు బండివైమానికదాడి హెచ్చరికవల్ల 6 పర్యాయములు నూర్గమధ్యమున అగవలసి వచ్చెను. ప్రతి పర్యాయము బండియందున్న ప్రయాణీకులు బండిని వదలి ప్రక్కనున్న అడవులలో తలదాచుకొనిరి. హెలిసింకిపై రషియా వైమానికులు బాంబులు వేసిరి. ఆకాశమార్గమున ఉభయపక్షముల వైమానికులకు సంఘర్షణము జరిగినది. రెండు రషియా విమానములు ధ్వంసమైనవి. వీరుగి నగరముమీదకూడ రషియా వైమానికులు అధికముగ బాంబులనువేసినని వార్త వచ్చినది.

రషియా అధికారుల ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 21:—

రషియా సైనికాధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కెరిలియను ఇస్తుమను ప్రాంతమున నిన్న జరిగిన యుద్ధమున రషియాసేనలు కోలిస్టాకోటలను స్వాధీనపరచుకొనిరి. ఇది మానర్‌హీం లైనులో గొప్పదైనది ప్రాముఖ్యముగల కోటల ఈ కోటలలో ఫిన్లండు వారి యుద్ధసామగ్రి కూడ రషియనులవశ మైనది. ఇతర రంగములందు చెప్పదగిన విశేషము లేమియు లేవు. 47 ఫిన్లండు విమానములు నిన్నటిదినమధ్వంసము చేయబడెను.

ఏజాకు, ఎక్స్టరు నావికులకు విందు

లండను ఏర్పాటు

(రూటరు)

లండను, ఫిబ్రవరి 20:—

సత్కారమునాడు ప్లాటునదీ ప్రాంతయుద్ధ వీరులను హర్షించడానికి లండను నాగులకు అవకాశముండును. ఆ నాడు, ఏజాక్స్, ఎక్స్టరుకు చెందిన 760 మంది ఉద్యోగులు, మనుష్యులు గిల్డుహాలులో లార్డు మేయరుతో విందు కనుగొనుటకు నిమిత్తం మిస్ట్రరు, నగరవ్యాపారస్థులను ద్వారా నడిచివస్తారు.

టర్కీ ప్రమాదప్రకటన

ప్రభుత్వానికి ప్రత్యేకాధికారములు

ఇస్తాంబులు, ఫిబ్రవరి 20:—

దేశరక్షణకై అత్యవసరాధికారముల నట్టరూ అమలుజరుపుటకు మంత్రివర్గమువారు నిశ్చయించిరి. ఈ చట్టము జనవరిలోనే

"ఆంధ్ర మెడికలుకాలేజి" అభివృద్ధిసూచనలు

డా॥ సి. ఆర్. రెడ్డిగారి ఉపన్యాసము

మేజరు విల్సనుగారి అధ్యక్షత

పరిశోధనాది సౌకర్యములకు అంగీకారము దెల్పుట

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 20:— మద్రాసు ప్రభుత్వం సర్జను-జనరలు మేజరు జనరలు, ఎస్. ఎం. విల్సనుగారి అధ్యక్షతక్రింద నిన్న సాయంకాలం యిక్కడ విశాఖపట్నం వైద్యకళాశాల వార్షికోత్సవం జరిగింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరు డా॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు అధ్యక్షులు సహజ హార్దోపచారంతో గంభీరోపన్యాసం చేసి సభ్యుల మనస్సులను పూర్తిగా ఆకర్షించారు.

జాను ఎడ్డెనుగారికృషి

"ఈ కళాశాలను మొదట విశాఖపట్టణంలో నేర్పరచినవారిలో జాను ఎడ్డెనుగా రొకరు. ఎడ్డెనుగారు నిండు యౌవనంలోనే చనిపోయారు. ఎడ్డెనుగారి అస్థికలు మిక్కిలి గొప్పవి. వాటిని కొనసాగించడానికి ఆయన తన ఆరోగ్యమును కూడా లెక్కచెయ్యకుండా నిరంతరమూ కృషిచేసాడు. ఆశ-నిరాశ వీటి రెంటిమధ్య ఆతని నన్ను పూర్తులాడుతూ వుండేది. ఈ కళాశాలా నిర్మాణంనిమిత్తం పని చేసిన కూలీలలోనూ దీని నిమిత్తం ప్రాణాల నర్పించిన త్యాగులలోను (మార్టియరు) కూడా ఎడ్డెనుగా రగ్రగణ్యుడే. ఎడ్డెనుగారి అస్థికలను ఢిల్లీలో సమాధి చేసినా ఆతని ఆత్మ యిపుడు తయారవుతున్న నూతన భవనాలలోనే వుంది. ఇటువైపున కట్టించబడుగల భవనాలలో కూడా వుంటుంది. ఎడ్డెనుగారి మరణంవల్ల నే నొక్క సహకారిని కోల్పోయాను. 1940 అక్టోబరు నెలలో పెనెటుసభ జరుగునప్పుడు ఎడ్డెనుగారి విగ్రహ నిర్మాణమునకున్నూ స్మారకచిహ్నమునకున్నూ యేర్పాటులు జరుగులాయని నే ననుకుంటున్నాను. ఎడ్డెనుగారికి ప్రియతమమైన యీ కళాశాలను వృద్ధిగొందించడానికి మనం గట్టి కృషిని సలపడంవల్లనే మనం ఎడ్డెనుగారిని గౌరవించినవార మవుతాము. ఈ కళాశాల మహా వైభవస్థితిలో వుండగా చూసేభాగ్యం ఎడ్డెనుగారికి లేకపోయినా ఆ భాగ్యం మనకు కలుగుగాక-అనే నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఎడ్డెనుగారు ధైర్యం, నిర్భయత్వం, పౌరుషం మొదలైన సుగుణాలను కలిగివుండడంవల్లనే వారి పట్ల నాకత్యధికమైన గౌరవంకలిగింది, అందువల్లనే ఈ క్రొత్తభవనాలకు ఎడ్డెనుభవనాలు పేరుపెట్టవలెనని నేను దొరతనంవారిని కోరుతున్నానుగాని వైస్రాయిగారుగా కోరడంలేదు. విద్యార్థులకూ దేశసేవకులకూ కూడా ఎడ్డెనుగా రాదర్శప్రాయుడే.

అన్ని కళాశాలలకు పరస్పర సంబంధ సహకారాలు

విశాఖపట్టణంలో మొట్టమొదట వైద్యకళాశాలనే యేర్పరిచారు. ఇక్కడ వైద్యకళాశాల వుండడంవల్లనే తరువాత యిక్కడ ఆంధ్రవిశ్వవిద్యాలయము నేర్పరిచారు గనక వైద్యకళాశాలకున్నూ విశ్వవిద్యాలయ కళాశాలలకున్నూ పరస్పర సంబంధసహకారాలు ముఖ్యంగా వుండాలి. కనుక విశాఖపట్టణం వైద్యకళాశాల అనే పేరును ఆంధ్రవైద్యకళాశాలగా మార్చవలసిందని నేండికేటువారు చాలాసారులు మదరాసు దొరతనంవారిని కోరారు. కళాశాలలు మిక్కిలి బాగా పనిచేయడానికి నీన్నీ అవసరవ్యయం తగ్గడానికిన్ని, సమీపంలోవున్న వసతులనన్నిటినీ వుపయోగించవలెననే సిద్ధాంతమును ప్రభుత్వసంఘసభ్యులున్నూ ప్రజానాయకులున్నూ సంస్థల ఆర్గనైజరులున్నూ కూడా చెబుతూనేవున్నారు గాని దిగ్గర దిగ్గరగా వున్న స్థానిక సంస్థల విషయంలో కూడా దీనిని అమలులో పెట్టడానికి యిప్పటివరకూ గట్టి ప్రయత్నం ఒరగనేలేదు. ఒక విశ్వవిద్యాలయంలో నేర్పబడే అంశాలన మరివకవిశ్వవిద్యాలయంలో నేర్పకూడదు అనకూడా కొందరన్నారు. గాని యిది రాష్ట్రాలకు సంబంధించిన గొప్ప సమస్య. మండలాలకూ కళాశాలలకూ సంబంధించిన సమస్యకే చారిలేకుండా వున్నప్పుడు విశ్వవిద్యాలయాలను గురించి ఆలోచించడం హాస్యాస్పదమే అవుతుంది.

పరస్పరసహకారప్రయత్నం ప్రారంభమగుట

విశాఖపట్నంలో విశ్వవిద్యాలయ కళాశాలలకున్నూ, వైద్యకళాశాలకున్న పరస్పర సహకారము కలిగించడానికి ప్రయత్నం ప్రారంభమయింది. విశ్వవిద్యాలయ కళాశాలల విద్యార్థులు వైద్యకళాశాలలో ఫార్మకులాజీని, బయోకెమిస్ట్రీని చదువుతూవున్నారుగాని యిప్పుడు ఫార్మకులాజీ నిలచిపోయింది. బయోకెమిస్ట్రీ మాత్రమే వీరు చదువుతున్నారు. ఇక్కడ జరిగే నాచురలుసయిన్సుకళాశాలయేర్పడ్డతరువాత యీ సహకారం యింకా చాలా అధికం అవుతుంది. దీనిని గురించి చలహా చెప్పడానికి ప్రతినిధులే అగ్వాలుగాని నేను అర్థం చేసికొనగాను గనక ఒక ప్రతినిధుల సంఘమును నియమించవలెనని నేను దొరతనం వారికి సూచిస్తున్నాను. విశ్వవిద్యాలయం కళాశాలలలోనూ, వైద్యకళాశాలలోను బయోకెమిస్ట్రీని ఫార్మకులాజీని కూడా నేర్పుతున్నారు. ఫార్మకులాజీని నేర్పడంలోను, దాని స్టాండర్డులలోను పద్ధతులలో భేదం హెచ్చుగానే వుంది. విశ్వవిద్యాలయం సభ్యులు కొందరు బయోకెమిస్ట్రీ మొదలైనవాటిని గురించి కొన్ని వ్యాసాలను వ్రాశారు. ఇవి కేవలం పలువలేనివి కావని కూడా కొందరు నాతో చెప్పారు. ఫ్యూగుకెమిస్ట్రీలోను అప్లయిడు కెమిస్ట్రీలోను కూడా పరిశోధనలు జరుగుతూనే వున్నాయి. ఇవి చాలా ముఖ్యమైనవనే అందరూ చెబుతున్నారు.

సర్జనులకు ఫిజిషనులకు తీరుబడి

వైద్యకళాశాలలో కూడా నిర్మాణ కార్యములు బాగుగానే జరుగుతున్నాయి గాని అక్కడి వుపాధ్యాయులకు నిత్యకృత్యాలున్ను వైద్యవృత్తికి సంబంధించిన పనులున్ను హెచ్చుగా వుండడంవల్ల వారికి తీరుబడి సౌకర్యాలు చాలతక్కువగా వున్నాయని నాకు తెలిసింది. ఇది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. వైద్యశాలకు చికిత్సనిమిత్తం వచ్చే రోగులలో ప్రబల ప్రమాదకరములైన వ్యాధులవిషయంలో ప్రవీణులైన వైద్యులు తక్కినవైద్యులకు సలహా లియ్యడము అవసరమేగాని వైద్యకళాశాలలలో ప్రవీణులైన ఫిజిషనులున్ను, సర్జనులన్ను ప్రతిరోజూ కొంతకాలం బయటిరోగుల వార్డులలో పనిచేయాలనే నిర్బంధం వుండగూడదనే నేననుకుంటున్నాను వైద్య కళాశాల ప్రభుత్వంవారివల్లనే నడుపబడుతూ వుండడంవల్ల పరికరాలు సమృద్ధిగానే వున్నాయి. ధనలోపం కూడా సాధారణంగా వుండదు. అయితే అంతా ప్రభుత్వంవారి అనుగ్రహం మీదనే ఆధారపడివుంది. అది సరిగా వున్నంతకాలం దీని కేమీ లోటుకలగదు గాని వారికారణంవల్లనైనా జాతీయ పద్ధతివల్లనో లేక ప్రపంచ పద్ధతి వల్లనో లేక యీ వైద్యవిధానం విజాతీయమనేవుద్దేశంవల్లనో వారు దీనిని నిలిపివేస్తే తప్ప దీనికి మరే చిక్కులు కలుగవు.

పరిశోధనలు చాలా ముఖ్యమైనవి

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కళాశాలలో విద్యనేర్పడం, పరిశోధనలు, పరిశోధనల ఫలితాలను వాడుకలో పెట్టడం యీ మూడు శాఖలలోను పనులు బాగా జరగడానికి వుపాధ్యాయులను నియమించడంలో యేర్పాటులు మిక్కిలి ప్రశంసనీయంగానే వున్నాయి. పురుషుడు ప్రకృతి సహాయంతోనే ప్రపంచాన్ని సృష్టి పట్టడనిహిందువులశాస్త్రాలు తెలుపుతున్నాయి. విశ్వవిద్యాలయమునే పురుషుడు వైద్యమనే ప్రకృతియొక్క సహాయంతో పని చేస్తే ఫ్యూగుకెమిస్ట్రీలోను అప్లయిడు కెమిస్ట్రీలోను అన్నిశాఖలలోను యింకా అధికమైన అభివృద్ధి కలగనుకుందని నేను భావిస్తున్నాను. పరిశోధనలు లేకపోతే విశ్వవిద్యాలయ కళాశాలకు ఉన్నతపాఠశాలలకు తేడా యేమీవుండదు. ఇతిహాసలు కనిపెట్టిన జ్ఞానమును ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడమే జరుగుతుంది గాన స్వయంగా జ్ఞానాభివృద్ధినీన్ని కళాభివృద్ధినీన్ని కృషిచేయడం జరగనే జరగదు.

కేంద్రీకరించడము

వైద్యకళాశాల ఉపాధ్యాయులు పరిశోధనల వలన అనేక క్రొత్త విషయాలను కనిపెట్టగలిగి వున్నారు. అయితే వక విషయానికి సంబంధించిన పరిశోధనలన్నీ వక్కచోటనే జరిగేయెడల నిపుణులకు పరస్పర సహకారం అధికంగా లభిస్తుంది. ఉపకరణాలను అనవసరంగా కొనవలసిన అవసరం వుండదు. ధనవ్యయం కూడా తగ్గుతుంది. పరస్పర సహకారంవల్ల ఫలితాలు యింకా చాలా అధికంగా కలుగుతాయి.

వైద్యకళాశాల వుపాధ్యాయులను నియమించుట

వైద్య కళాశాలలలో ఉపధ్యాయులను నియమించే పద్ధతిలోను సిద్ధాంతాలలోను పరిపాలనకు సంబంధించిన కొన్ని యేర్పాటులు జరగకలసి వుంటుంది. ఇప్పుడున్న ఉపాధ్యాయులు యేవిధంగా గాని అర్హులు లని నా అభిప్రాయం కాదు. ఈ కళాశాలలు విశ్వ విద్యాలయాల పద్ధతుల ప్రకారం యేర్పరచబడ్డవని కావు. దీనిని గురించి నా అభిప్రాయాలను నే నిదివరకే వివరంగా మన అధ్యక్షులకు (సర్జనుజనరలు) వ్రాసివున్నాను. న్యాయులు రాకుండా చేయడానికిన్ని వచ్చివ్యాధులను కుదుర్చడానికిన్ని యేర్పరచబడ్డ (వైద్యశాలలు) సంస్థలకున్నూ వైద్యశాస్త్రమును బోధించడానికిన్ని పరిశోధనలను జరపడానికిన్ని యేర్పరచబడిన (కళాశాలలు) సంస్థలకున్నూ చాలా తేడావుంది. యీ రెండవ తెగకు చేరిన సంస్థలు చాలా ముఖ్యమైనవిగనక వీటిలో అనగా కళాశాలలలోను కళాశాలలకు చేరిన వైద్యశాలలలోను వుపాధ్యాయులను నియమించడంలో యెక్కువ శ్రద్ధను పూనవలెను.

ద్వంద్వపరిపాలన

ఇప్పుడు శాఖా సంబంధమైన విషయాలను విశ్వవిద్యాలయ సంబంధమైన విషయాలను ముడిపెట్టడంవల్ల చాలా చిక్కులు కలుగుతున్నాయి. ద్వంద్వపరిపాలనం కూడా యేర్పడింది. విద్యల్లయొక్క పరిమితి, పరిశోధనాలయాల వసతులు, పరిపాలన యీ మూడిటికి కూడా బాధ్యత విశ్వవిద్యాలయం మీదనే పడివుంది. సర్జను-జనరలు అధికారానికి భంగం కలుగకుండా యీ ద్వంద్వపరిపాలనమును తొలగించవలెనని కొందరు ముఖ్యమైన నగరాలలోని వైద్య సంఘాలవారు కూడా సూచించారు.

విశ్వవిద్యాలయాల ఆదాయం

దొరతనంవారు ప్రజలవలన పన్నులను వసూలు చేయడంమూలంగా వారికి ఆదాయం వస్తుంది. విశ్వవిద్యాలయాలకు శాసనసభలవారిచ్చే గ్రాంటులుతప్ప మరే ఆదాయమూ లేదు. వారికి ధనం కావాలనంటే వారు ప్రజలను యాచించవలసిందే గనుక దీనిని గురించి కూడా దొరతనంవారాలోచించవలసివుంటుంది

వైద్యకళాశాలలో పరిశోధనశాఖ

ఈ వైద్యకళాశాలలో పరిశోధనలు మిక్కిలి బాగుగా జరగడానికి తగిన యేర్పాటులను చేయడం ముఖ్యావసరమని ప్రతి సంవత్సరం వార్షిక సభలలో మేమందరం చెబుతూనే వున్నాము విద్యార్థులకు, వుపాధ్యాయులకు కూడా పరిశోధనలు చాలా అవసరమే. పరిశోధనలను చేసే ఉపాధ్యాయులు విద్యను నేర్పగలిగినంత బాగుగా తక్కిన వుపాధ్యాయులు నేర్పలేరు. పరిశోధనాలయంలో పనిచేసే విద్యార్థి నేర్చుకోగలిగినంత బాగా తక్కిన విద్యార్థులు నేర్చుకోలేరు. ఏయే విషయాలలో పరిశోధనలు జరగవలసిందీన్ని సర్జను జనరలుగారే నిర్ణయించవలెను

ఇది ఆంధ్రరాష్ట్రానికంతకూ చెందిన వైద్యకళాశాల

ఇది ఆంధ్రరాష్ట్రానికంతకు చెందిన వైద్యకళాశాల అనే విషయమును దొరతనంవారి కొస్తర్తించనేలేదు. తెలుగు విద్యార్థులను సెలక్షను సంఘంవారాకళాశాలకు పంపుకూ వుండడం సంతృప్తికరమేగాని ఒకరాష్ట్రీయ వైద్యశాలకు ముఖ్యంగా వుండవలసిన యేర్పాటులు దీనిలో లేవు. ప్రొఫెసరులు లెక్చరరులు, డెమాన్స్ట్రేటరులు విరిసంఖ్య చాలా తక్కువగావుంది. ఎవిరి సామర్థ్యంకూడా పరిగా వుండలేదు. వసతులు కూడా చాలా లోపంగనేవున్నాయి. మదరాసు కలకత్తా నగరాలలో వైద్యకళాశాల లేస్థితిలో వున్నాయో యీకళాశాలకూడా ఆ స్థితిలోనే వుండాలి లేకపోతే ఆంధ్రులను తిక్కవదర్జాలో చేర్చినట్లవుతుంది. మదరాసు కలకత్తా నగరాలలో వున్నంతమంది ప్రజలు విశాఖపట్టణంలో లేనిమాట నిజమే. అస్పుఫర్డు కేంబ్రిడ్జి యిరు కూడా పెద్దనగరాలు కావుగనక పెద్దనగరం కాదనేప్రశ్న అవసరం అని యీ విషయంలో గొప్ప ప్రమాణికుడైన కార్డినలు న్యూమనుగారే చెప్పారు. చిన్ననగరాలలో యిటువంటి కళాశాలల చేర్పరచడం వల్ల విశ్వవిద్యాలయ జీవితంలో సన్నిహితత్వం చాలా అధికమవుతుంది. ఇక్కడ విద్యార్థులలో పరస్పరంగాను విద్యార్థులకున్నూ వుపాధ్యాయులకున్నూ వున్నంత హెచ్చుగా పెద్దనగరాలలో వారికి సన్నిహితసంబంధం వుండదు.

హానరరీ పద్ధతి

పెద్దనగరాలలో స్వంత ప్రాక్టీసుగల ప్రవీణులు చాలామంది వుంటారు. వారు జీతం పుచ్చుకోకుండా (హానరరీ) కళాశాలలలోను, వైద్యశాలలలోను పనిచేస్తారు. అది విశాఖపట్టణంలో సాధ్యమవుతుందో లేదో ఆలోచించవలసిన విషయమే. సమర్థులను నెల జీతాలనిచ్చి నియమించవలెను. పైగా వుచితంగా పనిచేసేనారుకూడా కొరికితే మరీమంచిది. సమర్థులైన వారు జీతాలు లేకుండా పనిచెయ్యరు. వారు లేకపోతే పని బాగా జరగదు.

విద్యార్థులకు వసతిగృహాలు

విశాఖపట్టణంలో విద్యార్థులకు, ముఖ్యంగా స్త్రీలకు వసతిగృహాలు ముఖ్యంగావుండాలి. ఇవివుంటే ఆంధ్రదేశంలో అన్ని జిల్లాలనుంచిన్నీ యింకా హెచ్చుమంది విద్యార్థులు స్త్రీలు పురుషులుకూడా యిక్కడికి వస్తారు. ఇక్కడ కెమిస్ట్రీలో గ్రాడ్యుయేటులకు పోస్టు గ్రాడ్యుయేటులకు విద్య నేర్పడానికికూడా యేర్పాటులు జరగాలి. విద్యార్థుల సంఖ్యతోపాటు ఉపాధ్యాయుల సంఖ్యకూడా హెచ్చాలి, పరికరాలు యింకా చాలా హెచ్చుగావుండాలి. స్త్రీలు హెచ్చుమంది రావలెనంటే తగిన హాస్పిటలు వుండాలి. అస్పత్రులుగల వక స్త్రీని వార్డెనుగా నియమించాలి. వీటికన్నిటికి వ్యయం చాలా అధికమవుతుంది దానికి సిద్ధపడక తప్పదు" అని డాక్టరు రెడ్డిగారు చెప్పారు.

అధ్యక్షుని ఉపన్యాసం

"మేజరు జానుఎడ్డెనుగారు యీకళాశాలకు నిరుపమానమైన సేవచేశారు. అతడు ఢిల్లీలో హిందూరావు హాస్పిటలులో చాలా జబ్బుగా వున్నప్పుడు నేను అతనిని చూశాను. తాను బతికనని అతనికి తెలిసినా అతడు చాలా ఖుషీగానే నాతోమాటాడేవాడు. ఈహాస్పిటలు కొత్త భవనాలనుగురించే అస్తమానం నాతో మాట్లాడేవాడు. మరి రెండు మూడు రోజులకే అతడు చనిపోయాడు. చనిపోయేవరకూ అతడు దీనిని గురించే ఆలోచిస్తూవున్నాడు. ఎడ్డెనుగారు వైద్యశాఖకున్నూ యీ కళాశాలకున్నూ కూడా పేరు తెచ్చారు. ఆయనను గౌరవించడంవల్ల వైద్యశాఖను యీ కళాశాలను కూడా మనం గౌరవించినవార మవుతున్నాము. ఈ కళాశాలకు చేరి కొత్తగా కట్టబడిన అవుటు పేషెంటువార్డుకు 'ఎడ్డెనువార్డు' అని పేరు పెట్టడానికి దొరతనంవారంగీకరించారని మీకు తెలుపగలిగినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. దీనికి మొదట అతనే ప్లానుచేశాడు.

వసతుల కేంద్రీకరణమును గురించి విచారణ చెయ్యడానికి ఒక సంఘమును నియమించవలసిందని దొరతనంవారిని కోరితే వారంగీకరిస్తారు గనక సిండికేటువారు నేచురలు సయిన్సుకాలేజీ భవనం పూర్తికాకముందే దీనిని గురించి దొరతనంవారిని కోరాలి.

అ. భా. కాం. కమిటీ సభ

రామఘరులో మార్చి 17 వ తారీఖున ప్రారంభమగును

అలహాబాదు, ఫిబ్రవరి 20:— అఖిల భారత కాంగ్రెస్ కమిటీసభ రామఘరులో మార్చి 17,18,19 తారీఖులలో జరుగునని కాంగ్రెసు కార్యాలయమువారు ప్రకటించియున్నారు. తమతమ రాష్ట్రీయులయందలి అ. భా. కాం. కమిటీ సభ్యుల కీవిషయము తెలుపవలసినదని వివిధరాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీల వారు కోరబడిరి. (యు ప్రె.)

కాంగ్రెసుకు వెళ్లువారికి రైల్వే సౌకర్యములు

రాకపోకలకు $1\frac{1}{2}$ ఛార్జి మాత్రమే

కలకత్తా, ఫిబ్రవరి 20:— రాంఘరు కాంగ్రెసుకు వెళ్లువారికి, అన్ని వైపులనుండియు, అన్ని తరగతులవారికిని, రాకపోకలకు $1\frac{1}{3}$ ఛార్జి వసూలు చేయుటకు బెంగాలు-నాగపూరు రైల్వేవారు తీర్మానించియున్నారు. మోర్‌భండి పర్లాకిమిడి లైటు రైల్వేలలో ప్రయాణము చేయువారికికూడ ఈ సౌకర్యముండును. రామఘరు టీహారులో హజారీబాగు జిల్లాలోనున్నది. మార్చి 17 తారీఖు నుండియు 21 తారీఖు వరకు ఫస్టు, సెకండు, ఇంటర్, మూడవ తరగతి టిక్కెట్లు యివ్వబడును. తిరుగుప్రయాణము మార్చి 30 తారీఖు అర్ధరాత్రిలోగా పూర్తి కావలెను. రాంఘరు పట్టణము బెంగాలు-నాగపూరు రైల్వేలో నున్నది. కాంగ్రెసునగరమును, స్టేషనుకు సుదూరపు ఒకమైలు దూరము. ఈ మైలుప్రక్క కంకరరోడ్డు కలదు.

పశాంగానుండి రామఘరుకు ప్రతిరోజు రాత్రి 9-9 గంటలకు త్రూ ట్రేయిను బయలుదేరి మరునాడు ఉదయము 9-5 గంటలకు రామఘరు చేరుచుండును. ((అ. ప్రె.)

పరిశోధనలు

నవీన వైద్యకళాశాలలో అనేక విషయాలను గురించి పరిశోధనలు జరగాలి. ఇందు నిమిత్తం వసతులన్నీ పూర్తిగా వుండాలి. సమర్థులైన ఉపాధ్యాయులు చాలా మంది వుండాలి. చాలాధనం వుండాలి భవనాలుండాలి. పరికరాలుండాలి. ఎడ్డెనుగారి ప్లానులో పరిశోధనలయేర్పాట్లుకూడా వున్నాయి. పరిశోధనల నిమిత్తం పాతాళాజికలు బ్లాసను పెంచికట్టడానికి మదరాసు గవర్నమెంటువారు 150 వేలు శాంక్షను చేశారు. ఈ భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత సమర్థులైన ఉపాధ్యాయుల నిమిత్తమును ఉపకరణాలు మొదలైనవాటిని మిత్తమున్నూ మీరు మళ్లీ దొరతనంవారి ధనసహాయమును కోరవలెను. అటుతరువాత రాకఫెల్లరు ఫౌండేషనువారుకూడా దీనికి ధనసహాయం చేస్తారు. యుద్ధంవల్ల కొంచం ఆలస్యం జరిగినా రెడ్డిగారి సంకల్పం యీరోజుకయినాదు.

విద్యార్థులకు ఉపాధ్యాయులకు అన్యోన్యం

1938 లో నేనీకళాశాలను చూచినప్పుడే యిక్కడి విద్యార్థులకు ఉపాధ్యాయులకు గల అన్యోన్యమును ఉత్సాహమును నేను బాగా గ్రహించుకోగలిగాను. అప్పటికింకా ఇండియను మెడికలుకొన్సిలువారి విశ్వవిద్యాలయం మెడికలు డిగ్రీలను అంగీకరించలేదు. కాని ఉపాధ్యాయులూ విద్యార్థులూ చాలా వుత్సాహంతోనే పనిచేస్తున్నారు. అన్ని శాఖలలోను పని చాలా బాగానే జరుగుతోంది. గాని అనాటమీ, పాథాలజీ శాఖలలో పని మిక్కిలి ప్రశంసనీయంగా వుంది. సరిగా డిసెక్షను చేయడం వీటిని అందంగా అమర్చడం ఈ పనులు చాలా బాగా జరుగుతున్నాయి

వసతిగృహాలు చాలా తక్కువగానే వున్నాయి. ఈ లోపములను తొలగించవలెను.

యుద్ధంలో సహాయం

ఇప్పుడు యుద్ధంలో పనిచేస్తున్న ఆంధ్ర మెడికలు గ్రాడ్యుయేట్లను ఇండియా సేనలోని టెక్నికల్ ఆఫీసరులతో అన్ని విషయాలలోను సమానంగానే చూస్తారు. అవసరమైతే ఆంధ్రా గ్రాడ్యుయేట్లు చాలా మంది యుద్ధంలో సహాయం చెయ్యాలి.

డిగ్రీలను గౌరవించడం

ఇండియను మెడికలు కౌన్సిలువారు కోరిన మార్పులన్నిటిని ఈ కాలేజీలో చేస్తామని మదరాసు గవర్నమెంటువారు ఆకౌన్సిలువారికి వాగ్దానంచేశారు. గనక మీడిగ్రీలు స్థిరంగానే గౌరవించబడతాయి.

నిరుడు యీకళాశాలలో పనులు బాగాజరిగినందుకు నేను ప్రిన్సిపాలును ఉపాధ్యాయులను విద్యార్థులను కూడా అభినందిస్తున్నాను. ఇటుపైనికూడా భగవదనుగ్రహంవల్ల మీకందరికీ చాల అభివృద్ధి కలుగుగాక అని సభకు అధ్యక్షతవహించిన సర్జనుజనరలు మేజర్ జనరల్ విల్సన్‌గారు చెప్పారు.

తరువాత జనరయిటీ ఎంటర్‌టైనుమెంటు జరిగింది. అందరూ చాలమెచ్చుకున్నారు. కళాశాల మేళంవారు బాగా సంగీతం పాడారు. తెలుగుపాటలు, ఇంగ్లీషులోను ప్రదర్శనాలను ప్రదర్శించారు. వారినిచూసి అందరూ నవ్వులో మునిగిపోయారు.

మేజరువిల్సను, డాక్టరు రెడ్డిగార్లకు వందనాలతో సభ ముగిసింది (స్వ. వి.)

చాల కాలము నుండి నిరీక్షించు చున్నట్టియు, అందరు వాంఛించుచున్నట్టియు

HUNS JEWELS

సౌఖ్యమునకు అర్ధాంగికొఱకు అన్వేషించిన చిత్రము

నటీనటులు:— వినాయక్, పండార్‌కర్, మల్వాకర్, లీలాచిట్నీస్, మీనాక్షి, లీలా మున్నగువారు

త్వరలో విడుదల కానున్నది

సౌత్ సర్క్యూట్ అసలు యజమానులు:—

DEVI FILMS LTD., P. T. MADRAS.

గవర్నమెంటు కార్యదర్శులు

ఊటీలో మూడునెల లుండుటకు అనుమతి

మదరాసు, ఫిబ్రవరి 20:— వేసవికాలమున ప్రభుత్వ కార్యదర్శులు ఊటీకి వెళ్లియుండేవిషయమై మదరాసుప్రభుత్వము యీ విధముగా ప్రకటించుచున్నారు.

మదరాసు గవర్నరు ఉదకమండలములో నుండేటప్పుడు మదరాసు ప్రభుత్వ కార్యదర్శులను, డిప్యూటీ మరి అండర్ సెక్రటరీలను అక్కడ మూడునెలలకాలము మాత్రమే నుండుటకు అనుమతి యివ్వబడుచున్నది. ప్రభుత్వ కార్యాలయములపని నిర్వహించుటకు వారితో సాధ్యమైనంతవరకు తక్కువ సిబ్బందిని వారు వెంటకొని పోవలెను. ఈ మూడు నెలలకాలము 1940 జూలై 31 వ తేదీకి మించకూడదు. ఆయాశాఖల ప్రధానోద్యోగులు ఊటీకి వెళ్లునపుడు మదరాసు ట్రావెలింగు అలవెన్సు నిబంధనలు వర్తించగలదు. వారుకూడా అక్కడ మూడు నెలలు యుండుటకు అనుమతి యివ్వబడును. వారు కనీసము రెండునెలలు కార్యదర్శులతో పాటు నుండవలెను.

జీ. శే. యస్. రామనాథరావుగారు

మదరాసు, ఫిబ్రవరి 20:— ఒక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

శ్రీశిలగోటి రామనాథరావుగారు, తిరుపతి తిరుమలై దేవస్థానం ఎస్టేటు తహసీల్దారు నిన్న 19వ తేదీ మధ్యాహ్నము తిరువళ్లిక్కేణిలో చనిపోయిరని టెలుపులకు మిక్కిలి విచారము కలుగనున్నది. వారికి 45 యేండ్లవయస్సు. ఆరునెలల నుండి వారు జలోదరముచే బాధపడి నిపుణుల వైద్యచికిత్స పొందియు తుదకు ప్రయోజనము లేకపోయెను. 1914 సం. లో వారు ఎస్టేటు కార్యాలయములందు గుమాస్తాగా చేరి 1929 సం॥ తహసీల్దారు హోదాబడసిరి. ఎస్టేటు యొక్క ప్రతి తాలూకాలో తహసీల్దారుగా పనిజేసి ప్రజలకల్ల మంచిపేరు గడించిరి. వారు యూనకురులకు రెండవ భార్యను, యిద్దరు పుత్రులను అనేకబంధుమిత్రులను దుఃఖమున ముంచి చనిపోయిరి.

చెన్నరాష్ట్ర ముస్లిములీగు టర్కీ సహాయ నిధి

చెన్నరాష్ట్ర ముస్లిములీగు టర్కీ భూకంప బాధితుల సహాయ నిధికి రూ 1500 రెండవ వాయిదా మొత్తమును వైస్రాయి ద్వారా టర్కీకి పంపబడుటకు గవర్నరు కార్యదర్శికి అందజేసినట్లు కార్యదర్శి దెలుపుచున్నాడు.

అద్భుత యోగశరీర బలప్రదర్శనము

చెన్నపురి ఆంధ్రమహాసభవారి యాజమాన్యమున శ్రీ దాసు యం. యస్. సి. గారు తేదు 22 వ తేదీ సాయంకాలము 6 గంటలకు ప్రతిరోజు వి. పి. హాలు ఆవరణయందు అద్భుత యోగశరీర బలప్రదర్శనము లొసగెదరు. మొదటి రోజున లెఫ్ కర్నల్ కే. జి. పండాలైగారు అధ్యక్షత వహింతురు.

రివెరెండు ఆండ్రూసుగారు

ఆరోగ్యాభివృద్ధి కలుగుచున్నది

కలకత్తా, ఫిబ్రవరి 20:— సి. ఎఫ్. ఆండ్రూసుగారి ఆరోగ్యము అభివృద్ధి గాంచుచున్నట్లు ప్రెసిడెన్సీ జనరలు ఆసుపత్రిలో విచారించగా తెలిసెను. కలకత్తాలో ప్రసిద్ధిగాంచిన సర్జను డా॥ ఎల్. ఎమ్. బెనర్జీ గారును, డా॥ బి. సి. రాయ్‌గారును నేడు ఉదయము ఆసుపత్రి సర్జన్-సూపరింటెండెంటను మేజర్ డ్రమ్మండుగారితో సంప్రదించిరి. రెండవ అపరేషను ప్రస్తుతము మానివేసి, ఆండ్రూసును మేజర్ డ్రమ్మండు వార్డును వుడ్ బరన్ వార్డుకు పంపవలెనని నిర్ణయింపబడెను. (అ. ప్రె.)

కడుపు బాధకు

14 సార్లు యక్సు-రే పరీక్ష

జి. ఇ. యల్. గారికి జీవితముపై నిరాశ యేర్పడినది. కడుపుబాధ విపరీతముగా నుండెను. దీనికి తోడు ఇంకేమి బాధ కలుగునో అని ఆతనికి భయము కలిగెను. అదృష్టవశమున ఆతడు మెక్లిన్ బ్రాండ్ స్టమక్ పౌడరు సేవించుట తటస్థించెను. జానతో ఆతని భీతి తొలగినది. జి. ఇ. యల్. గారి వ్రాతలో విధముగా వ్రాసిరి:-

"నేను కొన్ని సంవత్సరములు కడుపు నొప్పి వలన బాధపడితిని. క్రిందటి సెప్టెంబరునెలలో బాధ విపరీతమైనది. యక్సు-రే పరీక్ష చేయించుకొనవలెనని వైద్యులు సలహా యొసంగిరి. 10 దినములలో 14 సార్లు యక్సు-రే పరీక్ష చేసిరి. కాని లోపమును కనుగొనజాలకపోయిరి. నిరాశ చెందితిని. తుదకు మెక్లిన్ బ్రాంటు స్టమక్ పౌడరు సేవింప నొదలితిని. రెండు దినములు సేవించిన తర్వాత మళ్లీ పనిలోని వెళ్లితిని. అప్పటినుండి పనిచేయుచునేయుంటిని. ఇంటిలో మెక్లిన్ బ్రాండు స్టమక్ పౌడరు జేబులో మెక్లిన్ బ్రాండు స్టమక్ బిళ్ల లేకుండా నేను ఎప్పుడు ఉండలేదు."

ఈ మందు సేవించుటవల ఆతని నిరాశ ఆనందముగా మారినది. కడుపునొప్పితో బాధపడువారి కందరికి ఇదొక నిదర్శము. మెక్లిన్ బ్రాండు స్టమక్ పౌడరు అన అడుగుట చాల అవసరము. "అలెక్సు సి. మెక్లిన్" అను సంతకము నీసాలైన, బిరడాలైన, బిరడాపై

Alex. C. Mclean

ఎక్కెని సుత్తు గమనింపవలెను. అవి ఉన్నప్పుడే అందున్నమందు అసలు రకము. విడిగా అమ్మబడదు. బిరడా ఉన్న నీసాలో (పౌడరు లేక బిళ్లలు) అమ్మబడును. కిస్టు లందరివద్దను, స్టోరులలోను అమ్మబడును.

KS 70

టర్కీ-భూకంపనిధి-కార్పొరేషన సహాయము

ప్రభుత్వమువారి అయిష్టత

చెన్నపురి, ఫిబ్రవరి 21:— చెన్నపురి కార్పొరేషను సభ సాధారణ సమావేశం నిన్నటిదినమున జరిగినది. మేయరు సత్యమూర్తిగారు రావందున డిప్యూటి మేయరు పి. యంఆది కేశవులు నాయకరుగారు అధ్యక్షత వహించిరి.

టర్కీలోని భూకంపనిధికిగాను మేయరుగారు స్థాపించిన నిధి విషయములో ప్రభుత్వము వారు సూచనలు రికార్డు చుబడవలెనని శ్రీ. యం. యస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు ప్రతిపాదించిరి. టర్కీ సహాయనిధిగాను కార్పొరేషను వారు రు 2000 లు మంజూరుచేసిరి. ప్రభుత్వము వారా మొత్తమును ఆమోదించు, సామాన్యముగ కార్పొరేషను వ్రాయును ఇండియా వెలుపల జరుగు పనులకు ఈ తీరున ఉపయోగించుట అంతగా యుక్తి కాదనియు, అసాధారణమైన పరిస్థితులలోతప్ప సామాన్యముగ ఇట్టి వ్యయమును అ

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, ఫిబ్రవరి 20:—

స్టాక్ ఎక్స్ఛేంజి ధరలు పెరిగెను. పారిశ్రామిక వాటాలకు గిరాకియుండి వెలహెచ్చెను. గిల్టు ఎడ్జీలు నూనెలు కాఫర్సు రబ్బరు వ్యాపారము బాగానుండెను. వాల్ స్ట్రీటు వ్యాపారము అస్థిరము గానుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

	లండను, ఫిబ్రవరి 21	
	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	20 3/4	20-5/8
వాయిదా	20-11/16	20-5/8
కొన్సుబార్ బంగారు పా.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, ఫిబ్రవరి 20;	
	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పా 66/-	66/-
కాన్సోల్సు 2½%	పా 78¾	74/-
కన్వర్షనులోను 3½% 1961	99⅞	100/-
యుద్ధపత్రములు 3½ 1952	పా 98⅝	99/-
ఫండింగులోన్ 4% 1960/90	111¼	111¼
విక్టరీ బాండ్లు 4%	పా 11 ¾	109⅝
బార్డర్డుబ్యాంకి ఐ. ఎ. అండ్ సి.	9/-	9/-
తూర్పుదేశ బ్యాంకు	పా 4¾	4¾
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	పా. 85½	85½
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పా 30/-	30/-
		Ex-Dividend

లండను మారకము

	లండను, ఫిబ్రవరి 20	
తంతెనూదు	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
		టు -4.03½
లండను - ప్యారిసుకు	176-1/2	176-1/2
		టు -176¾
,, జెర్మనుకు	—	—
,, మాడ్రిడ్	39.00	39 00
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, అమ్స్టర్డమ్	7.58/7.58	7.58/7.58
,, బ్రుస్సెల్సుకు	28.80/28.95	28.80/28.95
,, మిలాన్	78.00	77.75
,, బరకాసు	17.85/17.95	17.85/17.95
,, బొంబాయి (కా)	1 5-31 32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6 1/32	1/6 1/32

వేరుసెనగ

(రూటరు) లండను, ఫిబ్రవరి 20

కోరమాండల్ తీరపు	కడపటిధర	నేటిధర
వేరుసెనగ టన్ను 1-కి		
	14-17-6 ఫిబ్రవరి	14-17 6
	Quoted	Quoted
	14-17-6 మార్చి	14-17-6
	Qoted	Quoted

న్యూయార్కుదూది

	న్యూయార్కు, ఫిబ్రవరి 20.—	
	కడపటిధర	నేటిధర
మార్చి ,,	11.08	11.04
మే	10.77	10.77
జూలై ,,	10.33	10 86
నువ్వరకము హాజరు	11.18	11.19
		నామకము

అపసెనూనె

	లండను, ఫిబ్రవరి 20.—	
	కడపటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్ హాండ్రెడ్ వైటు అవిశనూనె	46/3	46/3

లండన్ ధాన్యాదులు

	(రూటరు)లండను, ఫిబ్రవరి 20 —	
టన్ను,	టోరియా	కడపటి నేటిధర
రేవ్ నీడు	ట 16-0-0	ఫిబ్రవరి-మార్చి 16-0-0
	Quoted	Quoted
అనుదపుగింజలు బొంబాయి టన్ను		
	పా॥ 20-10-0	ఫిబ్రవరి మార్చి 20-7-6
	Quoted	Quoted
ప్రత్తిగింజలు		
ఈజిప్టు నల్లనిది	8-13-9	మార్చి-ఏప్రిల్ 8 13 9
	Quoted	Quoted
లివర్పూలుదూది		
	లివర్పూలు, ఫిబ్రవరి 20:—	
	మార్చి 7 82	మే 7 86
		(రూటరు)

కలకత్తా పేడ్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఫిబ్రవరి 2':—

నారమరలు తక్కువ ధరలతో నిలుకడగా నుండెను. బొగ్గులలో విశేషములేదు. తేయాకులు అడిగేవారు లేకుండి మిశ్రమములందు స్పెక్యులేటివు యిష్యూలుమరింత మందగించెను. గవర్నమెంటు సెక్యూరిటీలందు మార్పు లేకుండెను.

బొంబయిషేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఫిబ్రవరి 20.—

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారము మందముగా నుండి గిరాకి లేనందున ధరలు తక్కువతో ముగిసెను. 3½% జి. పి. నిలుకడతో ముగిసెను.

మారకము

తంతిద్వారా (తయారు)	పి. 1/5-31 32
డిమాండు బ్యాంకిబిల్లు	పి. 1/5-31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలుకడ	333

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ 1%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఫిబ్రవరి 21:—

వెండి 100 తులములకు తయారు	56 6 0
మొదటి వాయిదా (డ్యూటితో)	54-10-0
రెండవ వాయిదా ,,	54-14-0
టంకశాల బంగారు తయారు తు 1-కి	42-6 0
మొదటి వాయిదా (డ్యూటీతో)	42-6-9
రెండవ వాయిదా ,,	42-7-9
పసరను 1-కి	27-4-0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఫిబ్రవరి 21:—

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:— రూ. అ. పై

బ్రోచ్ ఏప్రిల్-మే	(1940)	231 8-0
,, జూలై-ఆగస్టు		270-4 0
ఉమ్రా మార్చి	,,	232-12-0
,, మే	,,	236-4-0
బెంగాల్ మార్చి	,,	196 4-0
,, మే	,,	199-4-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	అత్యధికధర	262-0-0
,,	అత్యల్ప ధర	255-12-0

కొలొంబో రబ్బరు

కొలొంబో, ఫిబ్రవరి 20:—

నేటి రబ్బరువెల యీ విధముగా నుండెను.

చాప క్రేప్ 55 సెంట్లు

నిన్నటి ముగింపుధర అదే

సింహళపు పంటలు

కొబ్బెర బాదుడు 1-కి రూ. 42/50

కొబ్బెరమూసె. (యస్. ఓ. బి. టన్ను 1 కి) రు. 267/50 (విక్రేతలు) (అ. ప్రె)

బొంబాయిపంటలు

బొంబాయి, ఫిబ్రవరి 20:—

గోదుమలు	(మే)	రూ. 4-3-3
అవిసెగింజలు	(మే)	6 11-3
వేరుసెనగలు	(మే)	88-3-0
		(అ. ప్రె)

వేరుసెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 21 —

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి ఆఫీసు లిమిట్సు గ్రోత్తది మెషిన్	30-2-0 30-8-0
గ్రామకొనుగోలు	30-0-0 30-6-0
వేరుసెనగమూసె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి) పొందుచేరి అందు కడబూరు	
కడప, పొద్దుటూరు	రెడి 61-0-0
ఎర్రపూరు	రెడి రు. 61-0-0
బెంగాయినూసె కొండి కొచ్చిరకము 500 పౌనులు గలది వెల	
కొలొంబో	79-0-0 80-0-0
నువ్వులనూసె (89½ పౌనులు తూకం గల డబ్బా పరంగల్ రకము)	7-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎర్రపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది	108-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 21.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
ప్యారిస్ "యస్" షుగర్ బస్తా	35-5-9
జావా రెడి	35 12-9
స్వదేశ కృష్టల్ పంచదార	35 6-9
యూనైటెడ్ ఇండియన్ షుగర్ రిఫైండు బ్రిటిష్ చక్కెర	

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 21:—

పసరను 1-కి (టోపధర)	27-6-0
పసరను 1-కి (చిల్లరధర)	27-6 3
మింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)	42.4 3
,, ,, (వా)	42-6 6
గోల్డుమోహరు తులము 1-కి	41-12 3
నీనువెండి తులము 100-కి (రెడి)	57-8-0
వెండి ,, (వాయి)	55-8-0
వెండితులము 1-కి	0-9-3

గోఖలే జీవించివుంటే?

(*)

గాంధిగారి పద్ధతులు అంగీకరించే వాడేనా?

మితవాద నాయకుని యూహాలు

చెన్నపురి, ఫిబ్రవరి 20:—

ఈ రోజుల్లో గోపాలకృష్ణ గోఖలేగారు బ్రతికివుంటే భారతరాజకీయ పరిస్థితినిగురించి ఏవిధమైనపలహా యిచ్చేవారు? అనే ప్రశ్నకు సమాధానం చెప్పకుంటూ మితవాద ప్రముఖులు వల్. పి. యస్. శివస్వామి అయ్యరుగారు కాంగ్రెసువాయకులు అవలంబిస్తున్న దానికి భిన్నమైనమార్గాన్ని గోఖలేగారు త్రొక్కవారని చెప్పారు. కీర్తిశేషుడైన గోపాలకృష్ణ గోఖలేగారినిర్యాణ పాంవత్సరికోత్సవం నిన్న సాయంత్రం సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటి భవనంలో జరిగింది. ఆసందర్భంలో సభకు అధ్యక్షతవహిస్తూ శివస్వామయ్యరుగారు ఈక్రింది విధంగా మాట్లాడారు. గోఖలే మహాశయుడు గతించి 25 సంవత్సరాలు గడిచినవి. భారత రాజకీయాల్లో అప్పటినుంచి నేటివరకు అనేకమైన మార్పులు కలిగినవి. గోఖలే గొప్పమేధావి అద్భుతమైన పరిశీలనాశక్తి కలవాడు. ఏవిషయంలోగాని కూలంకషమైన పాండిత్య ప్రజ్ఞలు కలవాడు. ఆ వేళపూరారుడు కాడు. ఇట్టిసుగుణరాశి అవటంచేతనే గోఖలేమాట వేదవాక్యముగ దేశంలో చెల్లింది. వారికంతటి గణ్యతకలిగింది.

గోఖలే జీవించివుంటే?

ఈనాడుగోఖలే జీవించివున్నట్టయితే శాసనోల్లంఘనం ఆమోదించేవాడేనా? సక్రమాందోళన, క్రమపరిణామాన్ని ఆశించే వ్యక్తికాబట్టి శాసనోల్లంఘనం ఆమోదించేవాడు కాడు, ముందు భారతదేశంయొక్క గమ్య స్థానాన్నిగురించి ఆలోచిద్దాం. మితవాదపక్షానికి చెందినవాడను కనుక నేనుఅధినివేశ స్వాతంత్ర్యానికి అనుకూలుణ్ణి సంపూర్ణ స్వాతంత్ర్యానికి, అధినివేశస్వాతంత్ర్యానికి వుండే అసలు భేద మేమిటో నిర్వచనం చేయటం సులభ సాధ్యంకాదు. అధినివేశములేవిగాని సామ్రాజ్యంనుండి విడిబడి పోవటానికి కోరకపోవచ్చు. అధినివేశాల ప్రజలు, బ్రిటిషు ప్రజలు ఒకేజాతికి, ఒకే మతానికి చెందినవారు. రక్తసంబంధులు కాబట్టి వారి విషయంలో ఈ భేదంసిద్ధాంతి రూపంగానే వుంటుంది. ఇండియా విషయం అల్లాంటిదికాదు. భారతీయులు తామువేరై పోతామని యెన్నడైనా అనవచ్చు. అందుచేత బ్రిటిషువారు ఈ హక్కును యివ్వటానికి యిష్టపడటం లేదు: కాని, అనుభవంలో రెండున్నూ ఇంచుమించు ఒకటే. సంపూర్ణ స్వతంత్రం వల్ల ఆంగ్లేయులకు ఏమైనా భయ మేర్పడే పక్షంలో భారతీయులు సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పట్టుబట్టటం ఉచితంకాదు.

దేశసంరక్షణ చాలా క్లిష్టసమస్య అంటూ, ఆ విషయం అంతా ప్రధానమైంది కాదన్నట్టుగా గాంధిగారు మాట్లాడుతున్నారు. ఇక బయట దేశాలవా రెవ్వరుగాని ఇండియాపైకి దాడిచేయరనీ అందరూ ఇండియాపట్ల సానుభూతి పదార్థంతో వుంటారనీ గాంధిగారి తలంపు వారి ననుసరించేవారంతా ఈ అభిప్రాయంతో యేకీభవిస్తున్నారని నేను నమ్మను. కొన్ని మినహాయింపులతో రాజకీయ స్వాతంత్ర్యం అంగీకరిస్తానని గాంధిగారంటున్నారు. ఈ మినహాయింపులు, రక్షణలు తమపైన తాము విధించుకునేవా? ఇతరులు విధించేవా? ఇది అన్యోన్య విరుద్ధంగా వున్న దీ మాట. ఇతరులచేత విధింపబడేట్టయితే అది రాజకీయ స్వాతంత్ర్యం ఎట్లా అనిపించుకుంటుంది? గోఖలేగారే జీవించివుంటే సాఫీగా, సూటిగా మాట్లాడేవారుగాని ఈబంధ కవిత్వాన్ని ఆమోదించేవాడు కాడు.

ఇక కాన్స్టిట్యుయంటు అసెంబ్లీని గురించి ఒక్కొక కాంగ్రెసువాది ఒక్కొకవిధంగా దాని నిర్మాణాన్ని గురించి మాట్లాడుతాడు. నాకైతే, ఈ కాన్స్టిట్యుయంటు అసెంబ్లీ ఆచరణ సాధ్యంకాదని తోస్తుంది. గోఖలేవంటి కార్యదక్షుడు, అనుభవశాలి ఈ కాన్స్టిట్యుయంటు అసెంబ్లీ పథకం ఆమోదించేవారు కారు.

గాంధిగారి పోరాటం?

రాజప్రతినిధి పరిష్కారాన్ని గాంధిగారు అంగీకరించకపోవటం పొరబాటు. ఘోరయుద్ధంలో కష్టతరంబంటి మునిగివున్న బ్రిటను అంతకంటె ఇప్పుడే మీ చేయలేదు. బ్రిటనుకు తోడ్పడ్డం భారతదేశంయొక్క ధర్మం భారతవర్షం బ్రిటనుకు సహాయం చేయవలెనంటే కొన్నివరతులు పూర్తి చేయవలెనని గాంధిగారు కోరారు. అయితే ఆ సహాయం ఎలాంటిదీ? నైతికసహాయం అవతల మహామారణయంత్రాలు చెలరేగుతుంటే ఈ నైతిక సహాయం ఏపాటిది? ఇట్టిసమస్య లన్నింటి పైనను గోఖలేగారు మంచిసలహా యిచ్చివుండేవారు. వారు గతించి 25 సంవత్సరాలు అయినా వారి అనుభవాలు, వారి అభిప్రాయాలు నేటికిన్నీ అమూల్యమైనవుండగలవు" అని రి.

ప్రొఫెసరు యం. రత్నస్వామి, రావ బెందు హీబర్డు, శ్రీమతి, బి. టి. లక్ష్మీగారులు గోఖలేగారి సుగుణగణములను కీర్తించారు.

ఆర్. సూర్యనారాయణరావుగారు డా॥ అరండేలు, బషీరు అహమ్మదుగారలు సందేశాలను చదివిన అనంతరము సభ ముగిసింది.

రాజప్రతినిధి ఢిల్లీ వచ్చుట

ఢిల్లీ, ఫిబ్రవరి 20:—

రాజప్రతినిధి తన సంచారములను ముగించి సపరివారముగా యీ వారం ప్రొద్దున్న ఢిల్లీ వచ్చాడు (అ. ప్రె.)

సరిహద్దు జాతుల దుండగములు

బట్టల బేళ్ళ దోపిడి

డివిఖాన్, ఫిబ్రవరి 19:—

నిన్న పనియాలాకు మూడు ఒంటెల మీద గొంపోబడు చుండిన బట్టల బేళ్లను బందిపోటు దార్ల గ్యాంగి యొకటి బూటీ చేసినట్లు దెలుపబడు చున్నది. ఈ దోపిడి డేరాఇస్మీలు ఖానునుండి 5 మైళ్ల దూరములో జరిగెను. కొందొంగలను పోలీసులు వెంబడించు చున్నారు.

సైనికుల సహాయము కోరబడుట

మియాన్వాలి ఫిబ్రవరి 19:—

ఇసాఖేల్‌లో సరిహద్దు బందిపోటు దార్ల ఉపద్రవములను ప్రతిఘటించుటను సివిలు అధికారులు 500 మంది సైనికుల సహాయమును కోరియున్నారు.

మకర్వాల్ గనుల ప్రాంతమున దొంగజాతుల గ్యాంగి యున్నదనే వార్త విని జిల్లా మేజిస్ట్రేటు అక్కడికి వెళ్లెను. రావల్పిండి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు కూడా అచ్చటికి వెళ్లెను.

అలంజెబ్ ఖాన్ కుట్ర ప్రయత్నము

పెషావరు, ఫిబ్రవరి 19:—

ధీర్‌నవాబుయొక్క ప్రవాసమునున్న సోదరుడు అలంజెబ్ ఖాన్ ధీర్‌నవాబు పక్షముగుండు మలిక్ ఎమీర్ జాన్‌తో పామోలా ఇలాకాలో నుండే యిద్దరు మతకులు పోరాడునట్లు ప్రోత్సహించినట్లు బాజేరు పరిహద్దునుండి వార్త తెలియవచ్చెను. ఉభయపక్షములు ఒకరిపైనొకరు తుపాకులను ప్రేల్చుకొన్నట్లుకూడా తెలియుచున్నది. కాని, ఎవరికిని ప్రాణాపాయము జరుగలేదు.

ధీర్‌నవాబు పరిస్థితిని జాగ్రత్తతో గమనించుచూ బందోబస్తుతో నున్నాడు.

కువ్వాట్‌లో మొహమాండుజాతి పెద్దయగు మిర్ జమాన్ ఖాన్ సోదరుడు,

ఖాన్ మహ్మద్ ఖాన్ కాబూలులో బాడ్షాగుల్‌తో చేరినట్లు తెలుపబడుచున్నది. మొహమాండ్ జాతిమతగురువగు బాడ్షాగుల్ అప్పగు ప్రధాన పట్టణమునకు జన 22 వ తేదీ వల్లియాంకా అక్కడే యున్నాడు. ఈ మొహమాండ్ జాతి పెద్దలిరువురు కొద్దిరోజులలో నూజార్ షెరీఫ్‌కు జల్లి అక్కడి గవర్నరు మొహమాండ్ గుల్ గారిని సందర్శింతురని తెలుపబడుచున్నది.

దొంగజాతితో ఫ్రాంటియర్ పోలీసు పోరాట వివరములు

పెషావరు, ఫిబ్రవరి 19:—

ఫిబ్ర 8 వ తేదీని ముసాజైలుదాడి గావించి పారిపోయిన గ్యాంగిని పట్టుకొనుటకు ఫ్రాంటియర్ పోలీసులు జేసిన యత్నము యీవిధముగా వివరింపబడుచున్నది. దొంగజాతుల గ్యాంగి పోవునని ఎంచబడిన మూడుమార్గములందు జిల్లా అధికారి పటాలమును అడ్డుగా నుంచెను. బంగి వద్ద వీరంతయు కాపలాగా నుండిరి. రాత్రి చాలా చీకటిగా నుండెను. ఆ సమయమున కొందరు జనులు నదిలో వెళ్లుశబ్దము వినెను. అపుడు సైనికుల నాయకుడు కొందరిని పంపి చూడమనెను. సైనికులా జనులను ప్రశ్నింపగా వారు బదులు చెప్పక తుపాకులను కాల్చుట ప్రారంభించిరి. అక్కడికి దీపాలుపంపి యింకా పైర్యము యెక్కువగా పంపబడెను. ఈ సంఘర్షణ ఒక గంటసేపు జరిగెను. దీపముతో అక్కడ వెదకినపుడు దొంగజాతికి చెందినవాడొకడు గాయముతో పడియుండెను. అనే స్థలమున ముసాజైలుండి లేవనెత్తుకొని పోబడ్డ యిద్దరు హిందూ స్త్రీలు, యిద్దరు హిందు పురుషులు ఒక బాలుడు కనబడిరి. ఒక స్త్రీకి బాలునికి గాయములు తగిలి యున్నవి. దోపిడి సామానులుకూడా 5 మూటలు దొరికెను. దొంగలు 4 గురు గాయపడినవారిని ఒకశవమునవదలి పారిపోయిరి.

దొంగజాతులకు దారిజూపినవ్యక్తి పారిపోవుచుండగా అరెస్టుచేయబడెను.

పంజాబు మియాన్వాలీజిల్లా తానావాల్ పై ఒక పెద్దదోపిడిసంపు పథ్లుయున్నదని పంజాబు పోలీసువారికి వార్తలెలుపబడెను. వారు తానావాల్‌పద్ద బందోబస్తు ఎక్కువ జేసియున్నారు. మరొక చిన్న గ్యాంగి లఛీమర్వాటు వైపు పోవు వార్త తెలిసినది. బన్నూ పోలీసు సూపర్నెంటు అక్కడ వచ్చి పోరీసుదళము సిద్ధముగా నుంచియున్నారు.

రైలుబండికి సైనికరక్షణము

బన్నూ, ఫిబ్రవరి 19:—

కోహాట్-బన్నూరయిల్వేరూర్గమున బండ్లకు పోకలకు ఆటంకము అవస్యము కలుగుచున్నది. మారి ఇండస్ నుండి బన్నూరువెళ్లే రైలుబండి పోవీలు లేకపోయెను. బన్నూరు మధ్యా 3 గంటలకు జావలసిన ప్యాసింజరు బండి 4 గంటలసేపు ఆలస్యముగా వచ్చెను. ఇసాఖేల్, లామిమస్త్ర ప్యాసింజరు బండ్లను పైనిక రక్షణముతో నుడుపవలసివచ్చెను.

ఉప్పును సుద్దాంగోలని గనులనుండి దొంగలించుటకు యత్నించినందుకు 5 గురు అరెస్టు చేయబడిరి.

అసాఖేల్, లక్కీమర్వాట్ ప్రేమలుమస్త్ర రైలు బండ్లను ఆటంకపరచే నిమిత్తము దాదాపు 200 మంది దొంగలు కూడి యున్నారు. వారు బండ్లకు ఆటంకపరచి ఆలస్యపరచుచున్నారు. (అ. ప్రె)

మాయదారి అద్దం

ఏ వయస్సులో వున్నా సరే మనిషి ఈ అద్దంలో చూసుకోవచ్చు. దొంగిలింపబడిన వస్తువు లేక కనబడనివాణ్ని కనుక్కోడం, రోగి బాగవుతాడా కూడా అనే సంగతి, భూత భవిష్యత్తుల సమాచారం, రాబోయే దుఃఖాలనుంచి తప్పించుకొనే వుపాయం, భూమిలో పాతివున్న నిక్షేపం కనుక్కోడం, ఏదైన కఠినసమస్య అవుతుందా కాదా అని తెలుసుకోడం, ప్రేమ, వ్యాకరణ కోర్టు కేసు, పరీక్షా వగైరాల్లో విజయం పొందడాన్ని గురించి తెలుసుకొనుటకు మొదలైన ఫలితములను పొందవచ్చును. దీనిద్వారా స్వర్గవాసులైన తల్లిదండ్రులను, మిత్రులను ఇంకను లేఖితస్థులను ఇంకను ఇతరుల కెవ్వరినో చూడని, ఇకముందు స్వప్నంలోనైనా చూడజాలని వాళ్ల నందరిని మీరు ఈ అద్దంలో చూడవచ్చు

దీని విధానం తెలియబరచే కాగితంతోపాటు అద్దం 1-కి వెల రు 2-8-0. పోస్టు ఖర్చులు వేరే. అబద్ధ మని రుజువుచేస్తే ఖరీదు వాపసు ఇస్తాం. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

AMERICAN MESMERISM HOUSE, Post Box No. 27, (A.P.D.)
Amritsar (India.)

మీ క్షేమము త్యాగము చేయకుడు

శ్రేష్ఠమైన

వాస్‌లైన్

పెట్రోలియం జెల్లీ నుంచుకొనుడు కత్తితోతలకు, కాల్చులకు నమ్మకమైన చికిత్స. అందుచే "వాస్‌లైన్" జెల్లీ అందు బాటులో నుంచుకొనవలెను. చౌకరకము వాని కలిగించును. "వాస్‌లైన్" జెల్లీ శీఘ్రముగా ఉపశమనము కలిగించును. గాయపడిన తావును పరిశుభ్రముగానుంచును. చర్మ దురద తీటలకు శ్రేష్ఠమైనది. ట్రేడుమార్కు "వాస్‌లైన్" మాత్రము గమనింపుడు.

బాదషాహి రోషనాయి సబ్బు

శరీరమునకు మెత్తదనమును నవీనకళ మరియు అందమునుకలుగ జేయును

అనవసరపు వెండ్రుకలను తొలగించును

సి. సి. మదర్జీ అండ్ కో.
బొంబాయి 2

మద్రాసు రేడియో

(23-2-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీ టి. ఆర్. పద్మనాభరావు (గాత్రం) 8-0 గం. తెలుగువార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీమతి టి. రామతిలకం 8-50 గం. ఆంగ్లవార్తలు, 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ యం. వెంకట్రావు (గాత్రం) 1-30 గం. ఆంగ్లవార్తలు. 1-35 గం. శ్రీమతి టి. రామతిలకం (గాత్రం) 2-0 గం. హైస్కూళ్ల బ్రాడ్‌కాస్టు 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. బడిపిల్లల విద్యావినోదక ప్రసారములు (తెలుగు). 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. వాద్యసంగీతం. 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీమతి కే. లక్ష్మీబాయి (గాత్రం) 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం. శ్రీ యం. వెంకట్రావు (గాత్రం) 6-30 గం. శ్రీ టి. ఆర్. పద్మనాభరావు (గాత్రం) 7-0 గం. వార్తలు సూక్ష్మ విమర్శ (తమిళము) 7-15 గం. సంగీతపుకొర్డులు. 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళ వార్తలు. 7-50 గం. శ్రీ మధుర మణిఅయ్యర్ (గాత్రం), 9-0 గం. ప్రపంచవార్తలు విమర్శ (ఇంగ్లీషు) 9-15 గం. సంగీతం. రికార్డులు 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. శ్రీమతి జయలక్ష్మి అమ్మాళ్ (సిడేలు) 10-30 గం. ఆంగ్లవార్తలు, ముగింపు.

మదరాసు 2. సాయం 4 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం (తెలుగు); 6-30 గం. నుండి 9-20 గం. వరకు యూరోపియను సంగీతం. 10-30 గం. ఆంగ్లవార్తలు, ముగింపు.

డాంగేగారికి జరిమానా

బొంబాయి, ఫిబ్రవరి 20:—

కార్మికనాయకుడు యస్. ఏ. డాంగేగారు 'ఫిన్లాండు విశేషాలు', 'యుద్ధము-కార్మికులు' అనే కరపత్రాలను ఇంగ్లీషులోను, మహారాష్ట్రంలోను ప్రచురించినందుకు చార్జి చేయబడి ఇంగ్లీషులో వేసినది తప్పని నూరురూపాయల జరీమానా చెల్లించకపోతే ఒకనెల కఠినశిక్షను చీఫు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు విధించెను. మహారాష్ట్రి పత్రిక విషయంలో తప్పులేదన్నారు. ఈపత్రిక అచ్చువేసిన ముద్రణాలయాధికారికిన్ని నూరు రూపాయలు జరిమానా, చెల్లించకపోతే 1 నెల కఠినశిక్ష విధించిరి. (అ. ప్రె.)

మైసూరు కాంగ్రెసు వాదులకు నోటీసు

సనదులు ఏల రద్దుచేయరాదు?

మైసూరు, ఫిబ్రవరి 19:—

సనదులు ఏల రద్దుచెయ్యరాదో కారణములు తెలుపుకొనవలసినదని మైసూరు హైకోర్టువారు మైసూరు కాంగ్రెసు కార్యవర్గపు సభ్యులను పట్టాభిరాం, పంపంగిరాం రామాచారిగార్లకు లీగల్ ప్రాక్టిషనర్ల చట్టములోని 12.వ సెక్షను ప్రకారం నోటీసులు పంపిరి (అ. ప్రె.)

రైలుచార్జీల హెచ్చింపు

కరాచీ మండలి అసమ్మతి

కరాచి, ఫిబ్రవరి 19:—

కరాచి బయ్యర్సు షిప్పర్సు మండలివారు ఇండియా ప్రభుత్వంవారి రైల్వే సభ్యునికి ఇట్లు తంతిపంపిరి: —

వర్తకులకు పారిశ్రామికులకు రయితులకు నూనె రైలు చార్జీల హెచ్చింపు వత్తరము. మూడవ తరగతి ప్రయాణికులకు దేశీయపరిశ్రమలకు నుడిపదార్థములకు ఈ హెచ్చింపులు వర్తించుండ మినహాయింపులయైన కనీసపక్షము. (అ. ప్రె.)

బర్మా శాసనసభలో యుద్ధతీర్మానం

కాంగ్రెసు తీర్మానమును పోలియున్నది

రంగూను, ఫిబ్రవరి 19:—

బర్మా దిగువశాసనసభలో యుద్ధ తీర్మానము తెచ్చుటకు యూబాపేగారు నోటీసిచ్చిరి. మన రాష్ట్ర శాసనసభలలో కాంగ్రెసువారు తెచ్చిన యుద్ధ తీర్మానమువలె ఈతీర్మానం సఫలగమనున్నది. బర్మాదేశపు స్వాతంత్ర్య జాతీయ పరిగణించి, ఎంతవరకు ప్రస్తుత పరిస్థితులలో పిలున్నదో అంత వరకు ఆ ప్రకటనను చెయ్యనే అమలుకు పెట్టవలెనని తీర్మానముయొక్క సారాంశము. బర్మా ప్రజల అభీష్టము కనుగొనకుండ బర్మాను యుద్ధములో దింపినందుకు తీర్మానము అసమ్మతి ప్రకటించు నున్నది. తీర్మానముమీద ఫిబ్రవరి 23 వ తేదీని చర్చ జరుగును. (అ. ప్రె.)

వర్తకుల రాయబారము

వైస్రాయిగారు మాట్లాడని కారణము)

న్యూఢిల్లీ ఫిబ్రవరి 19:—

యుద్ధవాధియుల పక్షాన విచారించుచున్న సెక్రెటరీ కమిటీలో వర్తకపారిశ్రామిక ప్రతినిధులు గలరు గనుక, ప్రత్యేక రాయబారముల కావశ్యకతలేదని వైస్రాయిగారు భారతీయ వర్తకపారిశ్రామిక మండలి ఫెడరేషనుయొక్క రాయబార వర్గమునకు సమాధానము చెప్పినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ ఫిబ్రవరి 21 వ తేది బుధవారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీప్రకటనలను ప్రచురింపుడు

గాంధి సేవాసంఘం

బహిరంగసభలో ప్రతికూలురు కార్యకర్తలని కత్తులతో పొడుచుట

పోలీసువారు కొందరిని అరెస్టు చేయుట

మహాత్ముని శాంతిబోధ

మలికండ, ఫిబ్రవరి 20:—

ఈవారాళసాయంకాలం మలికండలో ప్రదర్శనశాలకు వెలుపల బహిరంగసభ జరిగింది. కొంతమంది నల్లజండాలను పట్టుకొనివచ్చి దక్షిణపక్షం వారిని నిరసిస్తూ కేకలువేశారు. ఉత్కళ్ మాజీ కాంగ్రెసుమంత్రి నిత్యానందకనగో గారు సభలో మాటలాడుతూ వుండగా, ప్రతికూలురకు సభ్యులకు కొట్లాటజరిగింది. ఇద్దరు వలంటీరులకున్నూ డా॥ ప్రఫుల్లచంద్ర ఘోషుగారి దాయాదియైన హేమచంద్ర ఘోషుగారికిన్నీ మరి 5 గురికిన్నీ గాయాలు తగిలాయి. గాయాలు తగిలినవారినందరినీ మలికండలో సేవాసంఘం వారేర్పరచిన ఆసుపత్రికి తీసుకునివెళ్లి చికిత్సచేశారు. వెంటనే సేవాసంఘం వలంటీరులు సభలో శాంతిని నెలకొల్పారు.

దేశనిమిత్తం గాయాలకు గురియైనవారెక్కడున్నారు?

"దేశం నిమిత్తం గాయాలు గురియైనవారు (పూర్తియయిన) వారెక్కడున్నారు." అని అడుగుతూ యీవార్త తెలిసిన వెంటనే మహాత్ముడు ఆసుపత్రికివెళ్లి అక్కడ చికిత్సను పొందుతున్నవారిని మాసి పోదార్చుమాటలను చెప్పాడు.

కానుగోగారు తెలిపిన సంగతులు

"సాయంకాలం 4 గంటలకు సభ ప్రారంభమయ్యింది. అంతకుపూర్వమే 20 మంది నల్లజండాలు పట్టుకొని ఒకమూల నిలబడి గాంధిపక్షం వారిని దూషిస్తూ కేకలువేస్తూ వున్నారు. సభలో పతీనుసేన (బారిసాలు) గారి పుపన్యాసం పూర్తికాగానే ప్రతికూలుర గుంపుకు చేరిన ఒక యువకుడు వేదికమీద యెక్కి మాట్లాడడానికి ప్రయత్నించాడు. వెంటనే ప్రతికూలుర గుంపులు చేరినవారందరు కేకలు వేస్తూ ముందుకు తోసుకొనివచ్చారు. సభలో అల్లరి ప్రారంభమయింది; అని కానుగోగారు చెప్పారు. ఈ సందర్భంలో ఎర్రని పట్టును తొడుగుకొన్న వక ముసలివానిని పోలీసువారు అరెస్టుచేశారు. అతనివద్ద 18 అంగుళముల పొడుగుగల యీటె యొకటి కనబడింది దాని చెడ్డు చూడడంగుర్తాలు.

ప్రదర్శనశాలదడిని తగులబెట్టినందుకు అరెస్టులు

నిన్నరాత్రి 3½ గంటలప్పుడు ప్రదర్శనశాలకు తూర్పు వైపునున్న చెరువునాపల దడిలో 12 స్థలాలలో మంటలు కనబడ్డాయి. వలంటీరులు వెంటనే మంటలనార్పేశారు.

ఆడుగురిని అరెస్టుచేయుట

అప్పుడు ఆ దడిదగ్గర వకనిన్నీ, అరమైలు దూరంలో మరివకనిన్నీ అరెస్టుచేసి వారిని పోలీసువారికి వశపరిచారు. పోలీసువారు నదిలో వకచిన్నదోనెలోకి వెళ్లి వెతకగా దానిలో రెండు పోర్టుగులున్నూ కొన్ని కరపత్రాలు న్నూ దొరికాయి. "గాంధీ! నీవు బెంగాలుకు రావద్దు" అని కరపత్రాలలో వ్రాయబడివుంది. ఆ పడవ దగ్గర నీళ్లలో ఒక పెట్రోలుడబ్బా తేలుతూ వుంది. ఇప్పటిమట్టుకు ఒక పడవవానిని మరి 5 గురిని అరెస్టుచేశారు. పోలీసువారింకా వాకబు చేస్తున్నారు. (అ. ప్రె)

గాంధిసేవాసంఘ సభాశాలలో సూత్రయజ్ఞం

మలికండ, ఫిబ్రవరి 20:—

ఈ వారాళ మధ్యాహ్నం గాంధిసేవాసంఘ సభాశాలలో మహాత్మగాంధి, కిశోరీలాలు మసూరివాలా గార్లు మొదలైన గాంధిసేవా సంఘసభ్యులు 200 మంది రెండుగంటలసేపు చేతిరాట్టాలమీద నూలు వడికారు. (అ. ప్రె)

గాంధిసేవాసంఘసభ ప్రారంభమగుట

మలికండ, ఫిబ్రవరి 20:—

ఈ వారాళ మధ్యాహ్నం సభాశాలలో సూత్రయజ్ఞం ముగియగానే గాంధిసేవాసంఘసభ ప్రారంభమైంది. అధ్యక్షుడు కిశోరీలాలు మసురువాలాగారికి అస్వస్థతగా వున్నందున అధ్యక్షుడు ప్రాసిన ప్రారంభోపన్యాసమును సభలోగర్మాధికారిగారు చదివారు. కార్యదర్శి ఆర్. ఎస్. ధోత్రేగారు నివేదికను చదివారు.

కార్యక్రమం

రేపు ఉదయం సభలో గాంధి మహాత్ముడు మాట్లాడుతాడు. ఆటుతరువాత కిశోరీలాలుగారున్నూ, మహాత్ముడున్నూ తమ పుపన్యాసాలలో సూచించిన విషయాలను గురించి సభవారాలో చిస్తారు ప్రతిరోజునా ఉదయం వకసారి రాత్రి వకసారి సభలు జరుగుతాయి మధ్యాహ్నంపూట అందరూకలసి చేతిరాట్టాలమీద నూలువడుకుతారు.

సభ్యులలో రానివారు- వచ్చినవారు

మౌలానా అబులుకలాంఆజదు, ఖాన అబ్దులు గఫూరుఖాను, రాజేంద్రప్రసాదు, ఆచార్యకృపాలనీ గార్లు యీ సభల నిమిత్తం మలికండకురారని తెలిసింది.

మహాత్మగాంధి, శ్రీమతి కస్తూరిబాయి, మహాదేవదేశాయి, ప్యారీలాలు, వల్లభాయిపటేలు, శంకరరావుదేవు, డాక్టరు ప్రఫుల్లచంద్రఘోషు, గంగాధరరావు, దేశపాండ్యా, గోపబంధు చౌదరీ, కాకా కలేల్కరు, గోపీచందుభార్గవ, కుమారప్రేమభాయి కంటకు, ఎన్. టి. రామారావు, శ్రీ కృష్ణదాసుజాజూ, కిశోరీలాలు మసూరీవాలా, పి. ఎస్. ధోత్రేగార్లు మొదలైనవారు వచ్చారు.

గాంధి మహాత్ముని రాక

మరికొన్ని వివరాలు

మహాత్ముడు మొదలైనవారు స్పెషలు స్టీమరులో ఉదయంపూట కొంచమైన ఎండలేని సమయంలో నల్లనిగాలిని అనుభవిస్తూ దామోదరనదిలో రెండుగంటలసేపు ప్రయాణంచేసి మలికండ రేవుకువచ్చారు. అప్పుడు యేర్పడిన ప్రశాంత స్థితిలో మహాత్ముడు వుత్తరాలపు జవాబులు వ్రాయిస్తూ స్టీమరులో కూర్చున్నాడు. రేవువద్ద పెక్కువందలమంది మహాత్మునకు స్వాగతమిచ్చారు.

ప్రతికూలుర కేకలు

నిన్నరాత్రి మహాత్ముడు పైయిలులో వస్తూవున్నప్పుడు దారిలో కొన్నిస్టేషనులలోకూడా ప్రతికూలురు కేకలువేశారు.

మనకెప్పుడు బుద్ధివస్తుంది

మలికండలో రైతులు కార్మికులు అని చెప్పబడ్డ కొద్దిమంది ఎర్రజండాలను పట్టుకొని అటూయిటూ తిరిగారు. "మనకెప్పుడు బుద్ధివస్తుంది?" అని వారిలో ఒకడు అరిచాడు.

(అ. ప్రె.)

వల్లభాయిపటేలుగారు
గాంధి సేవాసంఘసభ్యతకు
రాజీనామా నియ్యలేదు

మలికండ, ఫిబ్రవరి 20:—

"గాంధి సేవాసంఘంవారి కార్యాలు" కాంగ్రెసువారికార్యాలకు విరుద్ధంగా వుండడంవల్ల నేను సేవాసంఘసభ్యతకు రాజీనామా నిచ్చానన్న వార్త అబద్ధం అని వల్లభాయిపటేలుగారు చెప్పారు. (అ. ప్రె)

ఢక్కా ప్రజాసంఘంవారు
మహాత్మునిపట్ల విశ్వాసమును తెలుపుట

మలికండ, ఫిబ్రవరి 21:—

"మాసంఘంవారు మీకు మనఃపూర్వకంగా వందనాలను తెలుపుతున్నారు. బెంగాలు ప్రజలందరూ మీ ఆజ్ఞ ప్రకారం పని చేయడానికి సిద్ధంగా వున్నాను. దొరతనంవారితో రాయబారాలను జరపడంవల్లనే దేశంలో పూర్ణస్వరాజ్యమును యేర్పరచడానికి మీరు (మహాత్ముడు) చేస్తున్న ప్రయత్నం కొనసాగుగాక అని మాసంఘం (ఢక్కా పీపిల్సు అసోసియేషను)వారు కోరుతున్నారు. అని ఢక్కాప్రజల సంఘంవారు గాంధిమహాత్మునికి యీవారాళ తంతినిచ్చారని మహాత్ముని కార్యదర్శి మహాదేవదేశాయి గారు చెప్పారు.

(అ. ప్రె.)

ఖద్దరు గృహపరిశ్రమల ప్రదర్శనంలో గాంధిమహాత్ముని ఉపన్యాసం

"నాకు ప్రతికూలంగా కేకలువేసేవారిని లెక్కచెయ్యకండి"

మలికండ, ఫిబ్రవరి 20:—

ఇప్పుడు దేశంలో కొందరు నాకు ప్రతికూలంగా ప్రచారం చేస్తున్నారు. ఈ వారాళ యిక్కడ కూడా కొందరు ఎర్రజండాలను నల్లజండాలను పట్టుకొని తిరిగారు. వారు నన్ను భారత కాంగ్రెసు కార్యసంఘంవారిని నిరసిస్తూ కేకలు వేశారు. నాయందు నిజమైన గట్టివిశ్వాసం కల వారెవ్వరూ నాకు ప్రతికూలంగా ప్రచారం చేసే వారిచర్యలను లెక్కచెయ్యకూడదు.

దేశంలో ప్రతి మనుష్యుడూ తన అభిప్రాయాన్ని తెలపడానికి అతనికి హక్కువుంది. నాసిద్ధాంతాలు అసత్యమైన వైతే వాటంతటవే అంతరించిపోతాయి. నాసిద్ధాంతాలు పూర్తిగా సత్యం మీదనే ఆధారపడివుంటే ఎవరెంత గొప్ప ప్రచారంచేసినా అవి అంతరించవు. అవి ఎల్లప్పుడూ స్థిరంగానేవుంటాయి. కాంగ్రెసు వారిలో అభిప్రాయ భేదాలుండడము సహజము. వాటివల్ల వకపార్టీవారు వక పార్టీవారి పద్ధతులను నిరసిస్తూ కేకలు వేయకూడదు. ఆలాగు కేకలువేసిన వారిపట్ల రెండవవారు ఆగ్రహం చెందకూడదు. వారిని ద్వేషించకూడదు. ముఖ్యంగా అహింసా నిరతులైన వారికి అత్యధికమైన సహనమూ సాంతేమూ వుండాలి. ఇవిలేకపోతే వారు అహింసా నిరతులు కాజాలరు. మనం యేలాగు స్వరాజ్యమును కోరుతున్నామో ఆలాగే మన పద్ధతులను నిరసిస్తున్న వామపక్షం వారుకూడా స్వరాజ్యమునే కోరుతున్నారు. మనలాగే వారు గూడ భారత దేశాన్ని పూర్తిగా ప్రేమిస్తున్నారు. గాంధి సిద్ధాంతాలని యిప్పుడు చెప్పబడుతూవున్న సిద్ధాంతములు యీవారళ నాచేత కొత్తగా కల్పించబడ్డవి కావు. అతి ప్రాచీనకాలంనుంచి మన దేశీయులు వీటి నమసరిస్తూనే వున్నారు. కాబట్టి వీటిని గాంధి సిద్ధాంతాలనడం గొప్ప పొరబాటు.

నేనింకా ప్రదర్శనశాలలోకి వెళ్లలేదు. దీనిలో గ్రామాలలో ప్రజలు తమ తమ యిళ్లలోనే కూర్చుని తయారుచేసిన అనేక రకాల సరుకులున్నాయి. వీటిని అభివృద్ధిగొందిస్తే దేశంలో దారిద్ర్యం పూర్తిగా తొలుగుతుంది. మనుష్యులు యంత్రాలను ఉపయోగించ నక్కరలేకుండా తమ మెదడును చేతులనుమాత్రమే వుపయోగించి అనేక రకాల వస్తువులను తయారుచేయగలరనే విషయం యీ ప్రదర్శన వల్ల స్పష్టంగా తెలుస్తుంది. మనుష్యులు తమ మెదడును చేతులను యిటువంటి లాభకరములైన పనులనిమిత్తం వుపయోగించడానికే భగవంతుడు వీటిని మనుష్యులకిచ్చాడు గాని ఒక రాజకీయ పార్టీవారు రెండవ పార్టీవారికిన్నీ ఒక మతంవారు మరి ఒక మతం వారికిన్నీ హాని చెయ్యడానికి భగవంతుడు వీటిని నియ్యలేదనే అంశం కూడా యీ ప్రదర్శనంవల్ల స్పష్టంగా తెలుస్తుంది. దేశంలో స్త్రీలూ పురుషులూ మనఃపూర్వకంగా నిర్మాణ కార్యక్రమమును కొనసాగించేలాగున్న దేశీయులలో పరస్పర ప్రేమా ఐకమత్యము కలిగేలాగున్న అనుగ్రహించవలెనని నేను భగవంతుని ప్రార్థిస్తున్నాను. అని ప్రదర్శనమును తెరవడానికి ముందు మహాత్ముడు ఉపన్యసించాడు. (అ. ప్రె.)



మౌలానా అబులు కలాం అజదుగారు పంజాబు కాంగ్రెసు అసెంబ్లీ సభ్యులతో చర్చించుటకు వారిప్రక్కన డా॥ గోపిచందు భార్గవగారును, ఎదురుగ డా॥ సత్యపాలుగారును గలరు.

సరిహద్దు దుండగాలు

ఒకడు ఎత్తుకోపోబడుట

బన్ను, ఫిబ్రవరి 20:—

బాజాకెల్ గ్రామవాసి ఏకాబ్దాస్ అనువతనిని దొంగజాతులవారు ఎత్తుకొని పోయినట్లు తెలుపబడుచున్నది. ఈ వ్యక్తి బన్నుకోహాటు మార్గమున పోలుములో నుండగా దొంగలు పైబడి నేత్తుకొని పోయిరి.

ఆ సామాన్య పరిస్థితు లుండుటవల్ల సైన్యము ఏలాటి ఆటంకము లేక త్వరలో వెళ్లుటకు మార్గము లంటెట్టి పహరులు, బందు గాని అడ్డుగా నుండరాదని 144 సెక్షను క్రింద ఉత్తరవు అధికారులచే జారీ చేయబడెను

కాశాబాగ్ బన్ను వైల్వేలో ఇసాఖెల్ తాన్సేడర్వాల్ స్టేషనుల మధ్య పెలిఫోను తీగెలను దొంగలు తెగకొట్టిరి. తీగెలు తిరిగి వేయబడెను. (అ. ప్రె.)

అహ్మదాబాదు నేతమిల్లుల కార్మికుల నిశ్చయము

పరిస్థితి గమనించుటకు ప్రభుత్వప్రధాన సలహాదారు వెళ్లుట

బొంబాయి, ఫిబ్రవరి 20:—

ఛీఫ్ సిల్బర్డు వైట్సుగారు ప్రభుత్వప్రధాన సలహాదారుడు ఆదివారమువాడు అహ్మదాబాదుకు వెళ్లగలరు. అచ్చట నేతమిల్లుల కార్మికులు సమ్మెచేయు నిశ్చయంయిందనే కలిగిన పరిస్థితి గమనించుటకు వీరు వెళ్లుచున్నారని నమ్మబడుచున్నది. వారు అహ్మదాబాదులో మూడు రోజులు యుండి తరువాత గుజరాతులో సంచారమొనర్తురు.

బొంబాయిలో స్థితి

బొంబాయి, ఫిబ్రవరి 20:—

బొంబాయిలో నేతమిల్లు కార్మికులసమ్మె జరుగునా యనే ఒక్కవిషయము ప్రజలమనస్సును కలవరపెట్టుచున్నది. ఈప్రశ్నకు ప్రత్యుత్తరము తగాదా పరిష్కరించుటకు ప్రభుత్వముచే నియమింపబడ్డ సమాధానకమిటీ నిర్ణయమున మిల్లుయజమానులు అంగీకరించుతురా లేక నిరాకరింతురా యనే విషయము నిర్ధారణగా తెలిసినపుడు తేలగలదు.

సమాధానకమిటీ ఒకపక్షముగోజులనుండి సమాధానమునకై యత్నము చేయుచున్నది. నిన్నదాని కపజయపరిచేము జరిగెను. బోర్డువారు కార్మికులతోను, యజమానులతోను హెచ్చుధరల అలవెన్సుగూర్చి సమగ్రముగా చర్చించిరి ఉభయపక్షములు తమ యభిప్రాయములు విశదపరచినవి. బోర్డువారి నిర్ణయములకు కార్మికులు బద్ధులగునట్లు తెలిపియున్నారు. మిల్లుయజమానులు కొంత వ్యవధి కోరియున్నారు. కార్మికులు 20% హెచ్చుధరల అలవెన్సు అడిగియున్నారు. యజమానులు 7½% వరకు యిచ్చుటకు సంసిద్ధత తెలిపియున్నారు. కార్మికోద్యోగి బోర్డు యెదుట తన సాక్ష్యములో 12% యివ్వవలెననిపట్టుదేసియున్నాడు. బోర్డు నిర్ణయము నిరీక్షింపబడుచున్నది.

మిల్లుయజమానుల సభ

బొంబాయి, ఫిబ్రవరి 20:—

మిల్లుయజమానులు నేటి సాయంకాలము సభలో కార్మికులగాదా స్థితిని బాగాసర్చ జేసి బోర్డు చేసే ఏవిధమైన నిర్ణయమైనను తాము ఒప్పుకొనట్లు వాగ్దానము చేయుటయందు కొన్ని కష్టములున్నవని బోర్డు అధ్యక్షునకు తెలియపరచిరి. కార్మికుల వేతనము మార్పుగూర్చియే సూచనగాని 15% మెజారిటీతో మిల్లుయజమానులసంఘపు జనరలు బాడీలో ఆమోదింపబడవలెనని యుండుటవల్లను, అట్టి జనరలు బాడీ సభ జరుగుటకు 7 రోజుల నోటీసు యివ్వవలసియుండుటచేతను పైవిధముగా తాము అభిప్రాయము తెలుపవలసియున్నదని లేఖలో తెలుపబడెను. కార్మికుల ప్రతినిధులు, మిల్లుయజమానుల ప్రతినిధులు తిరిగి రేపు బోర్డు కలిసికొని మాట్లాడెదరు. అప్పుడు విషయము తేలవచ్చును.

తమనిర్ణయము
యజమానులకు తెలుపుట

అహ్మదాబాదు, ఫిబ్రవరి 20:—

తమ కోరికను తృప్తిపరచనియెడల తాము సమ్మెజేయుటకు నిశ్చయించుకొన్నటుల ప్రతి మిల్లుయజమానులకు తెలుపుచూ, ఒక లేఖను నేతమిల్లు కార్మికసంఘము నేడు వ్రాసినది. ఈ ఉపద్రవము జరుగకుండునట్లు చేయవలెనని మిల్లుయజమానులు కోరబడిరి. (అ. ప్రె.)

పోటీలేని ఎన్నిక

శ్రీ వసుమర్తి వీరభద్ర
స్వామిగారు ఎం. ఎల్. సి.

విజయనగరం మునిసిపలు అధ్యక్షులు, మదరాసు కౌన్సిలు సభ్యులుగ పోటీలేకుండ తిరిగి ఎన్నుకొనబడిరి.

మహారాన్పూరు
సిగిరెట్టుకర్మాగారము సమ్మె

డెరాడూన్, ఫిబ్రవరి 20:—

మహారాన్పూరు సిగిరెట్టు కర్మాగారమున కార్మికులలోనే యుండి సమ్మెజేయుచుండుటయింకా సాగుచున్నది. సమ్మె ప్రారంభమైనేటికి 6 వరోజు. సమ్మె శాంతముగాను సంపూర్ణమైనదిగాను నున్నది. సం॥ రా॥ కార్మికోద్యోగి విచ్చ సమాధానపరుచుటకు యత్నించెను. కాని, వారి యత్నము సిద్ధించలేదు. 30% హెచ్చుధరల అలవెన్సును, రాత్రిపాటలందు 8 గంటల పని సమ్మెదారులు కోరుచున్నారు.

రైల్వేవర్కుషాపులో సమ్మె

ఝాన్సి, ఫిబ్రవరి 20:—

యుద్ధలాభమున ఇవ్వవలెనని తాము గావించిన కోరికలు వైల్వే అధికారులు పరిష్కరించిన జవాబు యివ్వనే దమకారణమున స్థానికవైల్వే వర్కుషాపులో సుమారు 2.0 మంది లోనే యుండి సమ్మెను సాగించిరి. కొన్ని గంటల తరువాత వారు తిరిగి పని ప్రారంభించిరి. వారికోర్కెను తృప్తిపరచుటకు ఆలోచన జరుగునని వర్కుషాపేజరు వాగ్దత్తి మొనర్చినట్లు దెలియుచున్నది.

రాజీబోర్డువిచారణ విఫలమగుట

అహ్మదాబాదు, ఫిబ్రవరి 21:—

రాజీబోర్డుమాటకు తాము కట్టుబడియుండుటకు వీలులేదని మిల్లుయజమానుల సంఘము చెప్పివేసెను. సమ్మెదారులు శాంతముగా ప్రవర్తింపవలెననియు సమ్మె ప్రారంభంకాగానే గ్రామములకుపోవలెననియు కార్మికసంఘము సలహా యిచ్చును ప్రచారం గావించుచున్నది.

(అ. ప్రె.)

జి. కే. గోఖ్లేగారి వార్షికము

పండిత శుక్లాగారి ప్రశంస

నాగపూరు, ఫిబ్రవరి 20:—

శ్రీ॥ శ్రీ॥ గోపాలకృష్ణ గోఖ్లేగారి జ్ఞాపకార్థమై నేడు భారతసేవా సంఘములో మహాసభ జరిగెను. గోపాలకృష్ణుడు దేశమునకు చేసిన మహత్తర సేవను కొనియాడుచు మాజీ ప్రధాని పండిత ఆర్. ఎస్. శుక్లా, న్యాయమూర్తి పురాణిక్ గారు ఉపన్యసించిరి. (అ. ప్రె.)

బెంగాలు కాంగ్రెసు తిరుగుబాటు

క్రిది సంఘములకు బెంగాలుకాంగ్రెసు కమిటీవారి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 20:—

బెంగాల్, సుర్మవాలీలలో కాంగ్రెస్‌సంఘములేవియు వర్కింగ్ కమిటీవారు నియమించిన అడ్‌హాక్ కమిటీకిని ఎలక్షన్ ట్రిబ్యూనలుకును తోడ్పడరాదనియు, రాంఘుర కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలలో కాంగ్రెస్‌వారు లెవ్వరును పాల్గొనరాదనియు కోరుచు బెంగాల్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ అహమ్మదుగారు దాదాపు 8 వేల కాంగ్రెస్‌సంఘములకు ప్రకటన లేఖ లంపినారు.

బ్రిటిషుప్రభుత్వముతో రాజీపడుపద్ధతికి బెంగాలు కాంగ్రెసువారెన్నటికిని అంగీకరింపజాలరు. సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెనను కోర్కెను వదలుకొనజాలరు. సుభాష్‌బోసుగారి నాయకత్వమును వదలుకొనజాలరు. అని ఆయన చెప్పుచున్నారు. వర్కింగ్ కమిటీకిని, బెంగాల్ కాంగ్రెస్ కమిటీకిని విభేదములు కలగినది. ఈ ముఖ్యవిషయములలోనే అని ఆయన చెప్పుచున్నారు. (అ. ప్రె)

తిరిగి అల్లాబక్షుమంత్రివర్గం

హిందూపార్టీతో ఒడంబడిక కుదురుట

ప్రతిమంత్రికి ఇతరమంత్రులవ్యవహారమును పరిశీలించుటధికారము

కరాచి, ఫిబ్రవరి 20:—

ఇతరమంత్రులు చేయుచున్నవ్యవహారములను పరిశీలించుటకు ప్రతిమంత్రికి అధికారముండవలెననియు, మంత్రిగా తగాదావిచారణకు మధ్యవర్తుల సంఘమును నియమింపవలెననియు హిందూపార్టీ తెలిపిన మరమతులకు అల్లాబక్షుగారంగీకరించుటవలన వారికి హిందూ పార్టీతోడ్పాటు తిరిగి లభించినది. వారి మంత్రివర్గమే తిరిగి ఏర్పడగలదు. ముస్లిం లీగువారి అభిప్రాయములు మైనారిటి మధ్యవర్తి నిర్ణయమువరకు మంత్రిమండలము ప్రభుత్వ వశమునందుండుటకుగూడ అల్లాబక్షుగారంగీకరించి నట్లనుచున్నారు.

మంత్రివర్గములో పూర్వమున్నవారే ఉందురుగాని శాఖాధికార విభజన పూర్వము వలె నుండదు. హిందూ మంత్రులకు ముఖ్యమగు శాఖలపై అధికారము లభించవచ్చును. (అ. ప్రె.)

పండ్రంగి కేశవరావుగారు

24 వ తేదీ వదిలిపెట్టెదరు

చెన్నపట్టణం, ఫిబ్రవరి 21:—

మద్రాసు పెనిసెంసరీలో "ఆంధ్ర" సంపాదకులైన శ్రీ పండ్రంగి కేశవరావుగారి క్షేమమునుగూర్చి బెజవాడలోను, యీ పట్టణములోను, ఇతర ప్రదేశములనుండి చాలా ఉత్తరములు వచ్చుచున్నవి. వారిని జైలులో వారి భార్యయు, ఇతరమిత్రులును, నేనును చూచివచ్చితిమి. సంపూర్ణారోగ్యముతోనే ఉన్నారు. ఈ నెల 24 వ తేదీని ఘమారు 10.30 గంటలకు వారిని వదిలిపెట్టెదరు. ఇచ్చట 3 రోజులుండి 27 వ తేదీ ఉదయమునకు పూరీ పేసెంజరులో బెజవాడకు చేరెదరు.

విడిదిగా అందరికి జవాబులువ్రాయుట కష్టముగనుక యీ పత్రికాముఖమున వ్రాసినందుకు క్షమించవలెను.

వేమవరపు నరసింహారావు.

త్వరలో సత్యాగ్రహము ప్రారంభింపక తప్పదు

మౌలానాఅజదుప్రకటనము

ఇంకనువేచియుండుట పొసగదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి19:—

స్థితిగతులు శీఘ్రగమనమున మారుయుండుటచే ముందడుగువేయక తప్పనిస్థితి యేర్పడింది. ఎంతకాలమని మనము వేచియుండగలము? త్వరలో ప్రస్తుత సందిగ్ధస్థితి అంతము చేయబడవలెను అని రామఘర్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నెన్నుకొనబడిన మౌలానా అబుల్‌కలామ్ అజదుగారు చెప్పిరి. మహాత్ముడు కోరినమరతులు ఫ్రీఫెస్ బిలేఖరి మౌలానాగారి గమనమునకు తీసికొనిరాగా ఆయన యిట్లు చెప్పెను. 'గాంధిజీ ఈ మరతులను కోరెననుట వాస్తవమేగాని మత విషయకమైన ఒడంబడికలేనంత మాత్రము చేత స్వాతంత్ర్య గమ్యస్థానము చేరుటకు మనము గైకొనవలసిన చర్య ఆగజాలదు. ముందు అడుగుపేయక తప్పదు. గత సెప్టెంబరులో వర్కింగ్ కమిటీవారు ప్రకటన గావించినతరువాత గాంధిగారు చెప్పినదియు, వ్రాసినదియు మనకు బోధపడ మోసంగినది. మహాత్ముడుగైకొన్న సర్యలన్నియు అవసరమే. సత్యాగ్రహ ప్రారంభమునకు ఒక్క నిమిషము పూర్వము రాజప్రతినిధి మహాత్ముని ఆహ్వానించినను మహాత్ముడు వెళ్లి గౌరవపడమను ఒడంబడికకై ప్రయత్నములు చేయును. కాని పరిస్థితులు శీఘ్రగమనమున మారుచుండుటచేత ముందు అడుగుపెట్టుట తప్పని సరియయ్యెనని ఆయన చెప్పెను.

సర్దార్ పటేలు సూచన

శాసనసభ్యుల ప్రతినిధుల సభ జరుగవలెనని సర్దార్ వల్లభాయి పటేలుగారు గావించిన సూచన విషయము ప్రస్తావించుచు దేశముయొక్క రాజ్యాంగవిధానమును యిట్టిసభ నిర్ణయించుటకు మహాత్ము నంగీకరింపమన్నానని మౌలానాగారు చెప్పిరి. యదార్థభారత ప్రజలచేగాక కొంతేమందిచేత మాత్రమే సభ ఎన్నుకొనబడెననునది ప్రజాప్రతినిధి పరిమాణముయొక్క రూపాంతరమే గాని అనర్థము కాదని ఆయన చెప్పెను. భారతదేశమునకు స్వయంనిర్ణయాధికారము నంగీకరించుట ప్రధానము. తక్కిన విషయములకు సంబంధించిన విషయము లని ఆయన చెప్పెను.

మౌలానాగారు రేపు కలకత్తా బయలుదేరి వెళ్లుదు. ఈనెల 28 వ తేదీన పాట్నాలో వర్కింగుకమిటీ సమావేశ మైనపుడు అజదుగారు మహాత్ముని చూతురు. (యు. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras